సూర్య 18వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 278
మంగళవారం | 29 జూలై 2025 | విజయవాడ | పేజీలు10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ పంచమి రా.12.48 వరకు, ఉత్తర రా.8.35 వరకు వర్జ్యం లేదు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.11 నుంచి 9.03 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.42 వరకు

## ఆపరేషన్ సిందూర్ ఇంకా
# ముగియలేదు

● మాతృభూమి రక్షణలో మన సైనికులు వీరత్వం కనిపిస్తోంది ● పాక్ పీచమణిచి కాళ్లబేరానికి వచ్చేట్లు చేశాం ● మన సైనికుల సత్తాను ప్రశ్నించడం విపక్షాలకు సరికాదు ● భారత వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసింది : లోక్‌సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్


6 లో

పహల్గాం దాడిలో ప్రియమైన వారిని కోల్పోయిన బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించినట్లు రక్షణమమంత్ర రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. పాక్ పీచమణిచి కాళ్లబేరానికి వచ్చేట్లు చేశామని లోక్‌సభలో జరిగిన చర్చలో తేల్చిచెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా రాజకీయ, సైనిక లక్ష్యాలు నెరవేరాయని వివరించారు. యుద్ధం ప్రారంభించడం తమ లక్ష్యంకాదని తేల్చిచెప్పారు. మన దేశానికి చెందిన ఎన్ని విమానాలు కూలాయనే ప్రశ్నల నేపథ్యంలో దేశ భద్రత విషయంలో చిన్న చిన్న విషయాలకు అంత ప్రాధాన్యత ఉండదని స్పష్టంచేశారు.

## జమ్మూకశ్మీర్‌లో
# ఆపరేషన్ మహదేవ్
### ముగ్గురు పహల్గాం ఉగ్రవాదుల హతం

● దాచిగామ్ అడవుల్లో అనుమానాస్పద కమ్యునికేషన్ల జాడ ● పసిగట్టిన సంచార జాతులు, ఉగ్రవాదుల కదలికపై భద్రతా దళాలకు సమాచారం ● లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందిన ఉగ్రవాదులు ● దాడి చేసిన భద్రతా బలగాలపై ఉగ్రవాదులు కాల్పులు

జమ్మూకశ్మీర్‌లో సోమవారం జరిగిన ఆపరేషన్ మహాదేవ్‌లో పహల్గాం దాడితో సంబంధం ఉన్న ముగ్గురు ఉగ్రవాదులను సైనిక దళాలు మట్టుబెట్టాయి. ఈ విషయాన్ని సైన్యం ధ్రువీకరించినట్లు ఆల్-ఇండియా రేడియో వెబ్‌సైట్‌లో వెల్లడించింది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు.


6 లో

## ఉగ్రదాడి వెనక దేశీయ ఉగ్రవాదులు ఉండొచ్చు

● ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి వచ్చారనడానికి ఆధారాలున్నాయా? ● భారత్ వైపు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఎందుకు వెల్లడించడం లేదు ● కాంగ్రెస్ నేత చిదంబరం వివాదాస్పద వ్యాఖ్యలు ● చిందంబరం వ్యాఖ్యలపై బీజేపీ నేతల విమర్శలు! ● శత్రువును రక్షించడానికి కాంగ్రెస్ ఎప్పుడూ ప్రయత్నం చేస్తూనే ఉందని ఆగ్రహం


6 లో

## నష్టాలతో స్టాక్ మార్కెట్‌లు


5 లో

● భారత్-అమెరికా ఒప్పందంలో జాప్యం ● ఎఫ్ఐఐ నిధుల ఉపసంహరణ ● 572 పాయింట్లు తగ్గిన సెన్సెక్స్ ● 156 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

## పాక్ పన్నాగాలను సాగనివ్వకూడదు


6 లో

● ఆపరేషన్ సిందూర్‌పై అనేక సందేహాలు ఉన్నాయి ● దేశ ప్రయోజనాలు కాపాడేందుకే ప్రశ్నిస్తున్నాం ● కేంద్రం తప్పని సరిగా సమాధానం ఇవ్వాల్సిందే ● లోక్ సభలో కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్

## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు చేపట్టలేదు

రాజ్యసభలో జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి సమాధానం
2 లో

## క్రీడలతో పర్యాటక-వాణిజ్య రంగాల వృద్ధి సాధ్యం

● అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేసేలా ఏపీలో స్పోర్ట్స్ పాలసీ ● సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించిన సీఎం

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## ఉత్తమ విధానాలతో ఏపీ
# భవిష్యత్ నగరం

● కొత్త ఆలోచనలు, ఆధునికత కలయికే అమరావతి ● సింగపూర్ - ఆంధ్రప్రదేశ్ మధ్య సహకారం కొనసాగాలి ● ప్రభుత్వాల మధ్య అంతరం తగ్గించడమే పర్యటన ఉద్దేశం ● రెండో రోజు సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● పర్యావరణ హితంగా నివాస సముదాయ నిర్మాణంపై ప్రశంసలు

రెండో రోజు సింగపూర్ పర్యటనలో భాగంగా క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.


2 లో

## పేదవానికి పక్కా ఇల్లే
# ప్రభుత్వ లక్ష్యం

● రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, అనిత ● ఇళ్ళ నిర్మాణాలు,ఇళ్ల పట్టాలు, ఇతర సమస్యలపై మంత్రుల సమీక్ష ● ఎస్సీ, ఎస్టీలకు అదనంగా నిధులు మంజూరుకు ప్రభుత్వ నిర్ణయం


2 లో

## ప్రజల అంగీకారం మేరకే
# స్మార్ట్ మీటర్లు

● వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఉండవు ● పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు మాత్రమే స్మార్ట్ మీటర్లు ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్


2 లో

ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విశాఖపట్నంలో సోమవారం నాడు విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి., ఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ శాఖ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## అంతా ఇంతే!




దేవాన్ష్ సార్, ఫుట్‌బాల్ ప్లేయర్ అవుతానంటున్నాడు

## థాయ్-కంబోడియా మధ్య
# కాల్పుల విరమణ



● షరతులు లేని విరమణకు ఇరుదేశాల అంగీకారం

ఆగ్నేయాసియాలో యుద్ధమేఘాలు తొలగిపోయాయి. కొన్ని రోజులుగా సరిహద్దు ఘర్షణలో మునిగిన థాయ్‌లాండ్-కంబోడియా తక్షణమే, షరతుల్లేని కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ విషయాన్ని సోమవారం మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ప్రకటించారు.

వివరాలు-6లో

## గిన్నిస్ రికార్డుల్లో
# మెగా పీటీఎం

● ఈ రికార్డు ఉపాధ్యాయులకే అంకితం ● 53.4 లక్షల పేరెంట్స్, టీచర్స్ పాల్గొన్న అతిపెద్ద పీటీఎంగా రికార్డ్ ● ప్రత్యక్షంగా పరోక్షంగా 1.5 కోట్ల మంది హాజరు ● గిన్నిస్ రికార్డ్ సాధనలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు ● విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్


2 లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలోనే అతిపెద్ద పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పిందని, ఈ గిన్నిస్ రికార్డు ఉపాధ్యాయులకు అంకితం అని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం మెగా పీటీఎంలో 5.34 మిలియన్ల (53.4 లక్షలు) తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి
# 'ప్రభుత్వ డ్రోన్' సాయం

● 80 శాతం సబ్సిడీతో రైతు బృందాలకు డ్రోన్స్‌ను అందిస్తున్న కూటమి ప్రభుత్వం ● సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలని ● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న


2 లో

## ఓటర్ల సవరణపై స్టేకు
# సుప్రీంకోర్టు నో



● పార్లమెంట్ వద్ద ఎంపీల నిరసన

బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశంపై దాఖలైన పిటిషన్లపై ఒకేసారి నిర్ణయం తీసుకుంటామని స్పష్టంచేసింది. జులై 29న తుది విచారణ చేపడతామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం స్పష్టంచేసింది.

వివరాలు-6లో




# సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటు చేయండి : మంత్రి లోకేష్

సింగపూర్: ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ సైమన్ టాన్‌తో ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ లో 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం కలిగి ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2024ను ప్రకటించామన్నారు. రెన్యూ, సుజలాన్ వంటి బడా సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున సోలార్ సెల్, మాడ్యూల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు చేయండి. ఏపీలో అధునాతన సౌరశక్తి నిల్వ ఆవిష్కరణల కోసం ఎవర్ వోల్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయండని కోరారు. ఏపీలోని ఐటిఐలలో రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కు సహకారం అందించాలని మంత్రి లోకేష్ కోరారు. దీనిపై ఎవర్ వోల్ట్ చైర్మన్ సైమన్ టాన్ స్పందిస్తూ.. ఏపీ ఎంపిక చేసిన ఒక ఐటిఐలో రెన్యువబుల్ ఎనర్జీ పై ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ ఇస్తామని తెలిపారు. బెంగళూరు ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఎవర్ వోల్ట్ గ్రీన్ ఎనర్జీ సంస్థ.. సోలార్ సెల్స్, మాడ్యూల్స్, రూఫ్ టాప్ సొల్యూషన్స్, ఎనర్జీ స్టోరేజ్ ఉత్పత్తుల్లో ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. ఈ ఏడాది మార్చి నాటికి 1 గిగావాట్లు ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించిన తమ సంస్థ.. 2026 నాటికి 3 గిగావాట్ల చేరుకునే లక్ష్యంతో పనిచేస్తుందని చెప్పారు. తమ సంస్థ ఉన్నత స్థాయి బృందం తో మాట్లాడి ఏపీలో యూనిట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తామని సైమన్ టాన్ చెప్పారు.

# ఉత్తమ విధానాలతో ఏపీ భవిష్యత్ నగరం

**● కొత్త ఆలోచనలు, ఆధునికత కలయికే అమరావతి ● సింగపూర్ - ఆంధ్రప్రదేశ్ మధ్య సహకారం కొనసాగాలి ● ప్రభుత్వాల మధ్య అంతరం తగ్గించడమే పర్యటన ఉద్దేశం ● రెండో రోజు సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● 2 గంటల పాటు కాలినడకన బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు పరిశీలన ● పర్యావరణహితంగా నివాస సముదాయ నిర్మాణంపై ప్రశంసలు**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రెండో రోజు సింగపూర్ పర్యటనలో భాగంగా క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ఉత్తమ విధానాలు అనుసరిస్తూ భవిష్యత్ నగరాన్ని తీర్చిదిద్దు తున్నట్టు చెప్పారు. అమరావతి కోసం సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు కూడా భాగస్వామి అవుతోందని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా సింగపూర్ - ఏపీ ప్రభుత్వాల మధ్య కొంత అంతరం వచ్చిందన్న అంశాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దడంతో పాటు.. ఉన్న గ్యాప్ ను తగ్గించేందుకు ప్రస్తుతం తాను సింగ పూర్ వచ్చానని తెలిపారు. భవిష్యత్‌లోనూ సింగపూర్– ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.

**ప్రకృతితో మమేకమవుతూ...**

బిడదారి ఎస్టేటులో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టిన విధానాన్ని సింగపూర్ అధికారులు చంద్రబాబుకు వివరించారు. చెట్లు తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా... ఇళ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ప్రకృతితో మమేకమయ్యేలా చేపట్టిన ఈ నిర్మాణాల వల్ల పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడంతో పాటు.. ఆహ్లాదాన్ని పంచే విధంగా నిర్మాణాలు చేపట్టామని ఆ దేశ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గృహ సముదా యాల నిర్మాణం ఖర్చు ఏ మేరకు ఉందనే అంశం పైనా చంద్ర బాబు వారితో చర్చించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో అందు బాటు ధరల్లో ఉండేలా చూడడంతో పాటు.. నాణ్యమైన నివాస గృహాల నిర్మాణాల చేపట్టామని చంద్రబాబుకు సింగపూర్ అధికారులు చెప్పారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు తీర్చిదిద్దిన తీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. సింగపూర్ ప్రభుత్వం చేపట్టిన ఈ హౌసింగ్ ప్రాజెక్టు అన్ని వసతులతో పర్యావరణ హితంగా అద్భుతంగా నిర్మించారని చంద్రబాబు కితాబిచ్చారు. స్మశాన ప్రాంతాన్ని సుందరమైన పార్కుగా సింగపూర్ అర్బన్ రీడెవలప్మెంట్ అథారిటీ మార్చడం ఆకట్టుకుందని చంద్రబాబు అన్నారు.

**అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులకు సహకరించండి...**

బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు సందర్శన అనంతరం సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు, సింగపూర్ అర్బన్ రీడెవలప్మెంట్ అథారిటీ, సింగపూర్ కార్పొరేషన్ ఎంటర్ ప్రైజ్ సహా ప్రపంచ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఏపీలో చేపట్టనున్న అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై ఈ భేటీలో చర్చించారు. ఏపీలో, అమరావతిలో చేపట్టబోయే హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు అధికారులను ముఖ్యమంత్రి కోరారు. రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలు, ఆలోచనలు, ప్రణాళికలను వారితో పంచుకున్నారు. బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం చాలా గొప్పగా ఉందన్నారు.

# దసరా ఉత్సవాలు 11 రోజులు



విజయవాడః దేశవ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. అమ్మవారిని ఆయా రోజుల్లో లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు. అందుకు తగ్గట్టుగా ఆలయ సిబ్బంది రెండునెలలు ముందుగానే ఏర్పాట్లు నిమగ్నం అవుతుంది. తాజాగా బెజవాడ కనకదుర్గ ఆలయంలో ఈ ఏడాది సెప్టెంబర్ 22 దసరా మహోత్సవాలు మొదలుకానున్నాయి. అక్టోబర్ రెండు వరకు కంటిన్యూ జరుగుతున్నాయి. ఈ ఏడాది 11 రోజుల పాటు ఈ మహోత్సవాలు జరగనున్నాయి. అయితే అమ్మవారికి పట్టు వస్త్రాలను సెప్టెంబర్ 29న సీఎం చంద్రబాబు సమర్పించనున్నారు. ఈ విషయాన్ని ఆలయ ప్రధాన పూజారి వెల్లడించారు. సామాన్యులకు పెద్ద పీట వేస్తూ దుర్గమ్మ దర్శనం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఆలయ ఈవో శీనా నాయక్. అక్టోబర్ 2న అనగా గురువారం విజయదశమి రోజు ఉదయం మహా పూర్ణాహుతి, సాయంత్రం పవిత్ర కృష్ణ నదిలో తెప్పోత్సవం కార్యక్రమం జరగనుంది. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటామన్నారు. 11 రోజులు ప్రతి రోజు సాయంత్రం నగరోత్సవాలు నిర్వహించనున్నారు. 22న శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో దుర్గామాత భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 23న శ్రీ గాయత్రిదేవిగా, 24న శ్రీ అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు కనువిందు చేయనున్నారు. 25న శ్రీ కాత్యాయినిదేవి , 26న శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారం దర్శనం ఇవ్వనున్నారు. 27న శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి, 28న శ్రీమహా చండీదేవి 29న మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవిగా భక్తులను కనువిందు చేయనున్నారు. 30న శ్రీ దుర్గా దేవి అలంకారం, అక్టోబర్ ఒకటిన శ్రీ మహిషాసుర మర్దిగా, రెండున అనగా విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో కనువిందు చేయనున్నారు.

# క్రీడలతో పర్యాటక-వాణిజ్య రంగాల వృద్ధి సాధ్యం

**● అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేసేలా ఏపీలో స్పోర్ట్స్ పాలసీ ● సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించిన సీఎం చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : క్రీడలతోనూ పర్యాటక–వాణిజ్య రంగాల్లో వృద్ధి సాధ్యమని...అందుకే ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేయటంతో పాటు క్రీడా సదుపాయాలు, పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీ స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చామని ముఖ్యమం అన్నారు. సోమవారం సింగపూర్ పర్యటనలో రెండో రోజు ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, మంత్రులు, అధికారులతో కలిసి సింగపూర్ స్పోర్ట్స్ స్కూలును ముఖ్యమంత్రి సందర్శించారు. అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేయటంతో పాటు వినోదం, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రాలుగా స్పోర్ట్స్ స్కూళ్లు ఉండాలని సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓంగ్ కిమ్ సూన్‌తో ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలన్న సంకల్పంతో పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న క్రీడా రిజర్వేషన్లను 2 నుంచి 3 శాతానికి పెంచామని, అలాగే ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్, నేషనల్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచామన్నారు. ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు, రజతం సాధిస్తే రూ.5 కోట్లు, కాంస్య పతకం పొందిన వారికి రూ.3 కోట్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్, ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వారికి గ్రూప్–1 ఉద్యోగాలు ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించేలా అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తామని వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ తరహాలోనే కడప, విజయవాడ, విజయనగరంలో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు.

**12వ ఏట నుంచే క్రీడల్లో శిక్షణ**

ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా సింగపూర్‌ని తీర్చిదిద్దేందుకు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రయత్నిస్తున్నట్టు ఆ సంస్థ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ లో హైపెర్ఫార్మన్స్ స్పోర్ట్స్ సిస్టంను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇందుకు ఉన్నత ప్రమాణాలు, అత్యున్నత పనితీరు కలిగిన వ్యవస్థలను రూపొందించుకున్నామని అన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ ఇచ్చేలా నిబంధనలు రూపొందించామని చెప్పారు. విద్యార్థులకు 12 ఏళ్లు వచ్చిన తర్వాతే అడ్మిషన్లు ఇచ్చి క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నట్టు.. అలాగే జాతీయ క్రీడా అసోసియేషన్లు, అకాడమీలతో స్పోర్ట్స్ స్కూల్‌ని అనుసంధానించామని ఓంగ్ కిమ్ సూన్ సీఎం చంద్రబాబుకు తెలిపారు.

# హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ ప్రమాణ స్వీకారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. మద్రాసు హైకోర్టు నుండి బదిలీపై రాష్ట్ర హైకోర్టుకు వచ్చిన ఆయనచే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు, ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 'ప్రభుత్వ డ్రోన్' సాయం

**● 80 శాతం సబ్సిడీతో రైతు బృందాలకు డ్రోన్స్‌ను అందిస్తున్న కూటమి ప్రభుత్వం ● సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలని ● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వ్యావసాయానికి ఉప్యోగించే డ్రోన్ ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించారు. నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఒక ఎకరంలో పురుగు మందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటుందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల, తెగుళ్ల నియంత్రణను పర్యవేక్షించడంతోపాటు దిగుబడి పెంచడానికి డ్రోన్‌లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అంగీకారం మేరకే స్మార్ట్ మీటర్లు



విశాఖపట్నం ః ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విశాఖపట్నంలో సోమవారం నాడు విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి., ఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ శాఖ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలకు సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను ముందుగా విద్యుత్ శాఖ అధికారులు, రాజకీయ నాయకుల ఇళ్లకు బిగించి వాళ్లను రోల్ మోడల్ గా చూపించిన తరువాత ప్రజలను స్మార్ట్ మీటర్ల వినియోగానికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు ఆమోదం లేని ఏ విషయం మీద అయినా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్లదని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ల వినియోగానికి సంబంధించి కొందరు సోషల్ మీడియాలో లేనిపోని అపోహలు సృష్టించి ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. అధికారులు, రాజకీయ నేతల ఇళ్లకు బిగించిన తరువాత ప్రజలకు అవగాహన కలిగించి వారు కూడా స్మార్ట్ మీటర్లు వినియోగించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. పారిశ్రామిక, వ్యాపార వర్గాలు, సంబంధిత అవసరాలకు మాత్రమే ప్రస్తుతం స్మార్ట్ మీటర్లను వినియోగించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. వ్యవసాయ మోటార్లకు ఎటువంటి స్మార్ట్ మీటర్లు బిగించేది లేదని మరోసారి స్పష్టం చేశారు. ప్రజలపై ఎటువంటి భారం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను నిరంతరాయం సరఫరా చేయాలనే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలోనూ సూర్యఘర్ ద్వారా 10,000 సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించాలన్న లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.



# గిన్నిస్ రికార్డుల్లో మెగా పీటీఎం

**● ఈ రికార్డు ఉపాధ్యాయులకే అంకితం ● 53.4 లక్షల పేరెంట్స్, టీచర్స్ పాల్గొన్న అతిపెద్ద పీటీఎంగా రికార్డ్ ● ప్రత్యక్షంగా పరోక్షంగా 1.5 కోట్ల మంది హాజరు ● గిన్నిస్ రికార్డ్ సాధనలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు ● విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలోనే అతిపెద్ద పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పిందని, ఈ గిన్నిస్ రికార్డు ఉపాధ్యాయులకు అంకితం అని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం మెగా పీటీఎంలో 5.34 మిలియన్ల (53.4 లక్షలు) తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న వారితో సహ మొత్తం 15.2 మిలియన్ల (1.5 కోట్లు) మంది అతిపెద్ద పేరెంట్–టీచర్ మీటింగులో భాగమయ్యారు. జాతీయ విద్యా విధానం ఐదవ వార్షికోత్సవం జూలై 29కి ఒక రోజు ముందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ గిన్నిస్ రికార్డు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయిప్రమాణాలను తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ రికార్డు గొప్ప ప్రోత్సాహంగా నిలిచిందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు నిర్విజయవంతం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. ఈ అరుదైన రికార్డు సాధనలో భాగమైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్ష, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విద్యా వికాసానికి, సమ్మి ళిత విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం, విద్యాశాఖ చేస్తున్న కృషిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించడం హర్షనీయమన్నారు. రికార్డు నమోదు ఇలా... నుండి సేకరించిన డేటాను నిశితంగా ఆడిట్ చేసిన తర్వాత ఈ రికార్డు అధికారికంగా గిన్నిస్ రికార్డు బృందం ధ్రువీకరించింది. ఇందులో మూడు ఫోటోగ్రాఫ్లు, ఒక వీడియో, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సంఖ్య మరియు ప్రతి పాల్గొన్న పాఠశాల నుండి ఇండిపెండెంట్ విట్నెస్ ద్వారా డేటాను యాప్ ద్వారా సేకరించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ నియమించిన 40 మందికి పైగా ఆడిటర్లు ఈ అవార్డును నిర్ధారించడానికి 61000 పాఠశాలల నుండి సేకరించిన డేటాను విశ్లేషించారు. ఈ అవార్డు ఎనలేని ప్రోత్సాహం- సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గారి ఆలోచనల మేరకు తీసుకొస్తున్న ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లో భాగంగా అందరికీ నాణ్యమైన, సమానమైన విద్యను అందించేందుకు ఒక యజ్ఞంలా పనిచేస్తున్న ప్రభుత్వం, రాష్ట్ర విద్యా శాఖ, సమగ్రశిక్ష, ఉపాధ్యాయులకు మెగా పీటీఎం నిర్వహణ ద్వారా అందిన గిన్నిస్ అవార్డు ఎనలేని ప్రోత్సాహంగా నిలుస్తుందని సమగ్రశిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

# పేదవానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**● రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి,వంగల పూడి అనిత ● ఇళ్ళ నిర్మాణాలు,ఇళ్ల పట్టాలు,ఇతర సమస్యలపై మంత్రుల సమీక్ష ● ఎస్సీ, ఎస్టీలకు అదనంగా నిధులు మంజూరు కు ప్రభుత్వ నిర్ణయం**



ఏలూరు, సూర్య బ్యూరో : ఏలూరు జిల్లాలోని కైకలూరు సియన్ ఆర్ గార్డెన్స్ లో సోమవారం నియోజక వర్గంలో ఇళ్ళ నిర్మాణాలు,ఇళ్ల పట్టాలు,ఇతర సమస్యలపై రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత,శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా అధికారులతో సమీక్ష సమావేశం పాల్గొన్నారు.నియోజక వర్గంలో మండలాలు వారీగా ఇళ్ల నిర్మాణాలు,ఇళ్ల స్థలపట్టాలు,ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే నాలుగేళ్లలో అర్హతగల ప్రతి పేదవానికి పక్కాఇల్లు నిర్మించాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.కైకలూరు నియోజకవర్గంలో గృహ నిర్మాణ సమస్యలపై స్థానిక సిఎన్ఆర్ గార్డెన్స్ సమీక్ష నిర్వహించారు. కైకలూరు గ్రీన్ విలేజ్,కలిదిండి, మండవల్లి మండలాల్లోని లే అవుట్లలో సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లలో అర్హత కలిగిన మిగిలిన ప్రతి పేదవానికి అర్బన్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు చొప్పున నివేశనా స్థలాలు మంజూరు చేసి రూ.2.50 లక్షలు చొప్పున మంజూరు చేస్తుందని తెలిపారు. అదనంగా బీసీలకు,ఎస్సీలకు రూ 50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ 75 వేలు నుంచి రూ 1 లక్ష చొప్పున అదనంగా నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారన్నారని తెలిపారు.స్వంతంగా ఇళ్లు నిర్మించుకునే లబ్దిదారులకు రూ.1 లక్ష వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం,అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే దమ్ము ఒక కూటమి నాయకులకే ఉందని స్పష్టం చేశారు.ఎందుకంటే సంక్షేమం,అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నని పేర్కొన్నారు. ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. అలాగే ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అభివృద్ధి జరుగుతోందా లేదా అన్న విషయాలపై బాధ్యతాయుతంగా కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకోవటం గర్వకారణం అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రక్షిత తాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని,రూ.2.40 కోట్లతో డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. సమావేశంలో ఏపి గృహ నిర్మాణ ఎండి యం.శివ ప్రసాదు,మాజీ శాసన మండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, మాజీ శాసన సభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ గృహ నిర్మాణ శాఖ పిడి జి.వి.వి. సత్యనారాయణ, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు,డ్వామా పిడి కె.వి. సుబ్బారావు,జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, జిల్లా పరిషత్తు సిఇవో యం. శ్రీహరి ఇతర ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు చేపట్టలేదు



ఢిల్లీ: పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



# ఆగస్టు 6 నుంచి బీసీ హాస్టళ్లలో 'ఫ్రెషర్స్ డే' వేడుకలు

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బీసీ హాస్టళ్లలో విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేయడంతో పాటు వారి మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో మూడ్రోజుల పాటు బీసీ హాస్టళ్లలో ఫ్రెషర్స్ డే నిర్వహించనున్నట్లు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇప్పటికే బీసీ హాస్టళ్లలో అడ్మిషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు ముగించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను ఆదేశించామన్నారు. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే 6,7,8 తేదీల్లో ఫ్రెషర్స్ డే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఈ వేడుకలు నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని తరగతుల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, విద్యా కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు ఈ ఫ్రెషర్స్ డే వేడుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారితో పాటు జిల్లా కలెక్టర్లు, జేసీలు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎమ్డీవోలు...ఇలా అన్ని స్థాయి అధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొనబోతున్నారన్నారు. కొత్త ప్రాంతం, కొత్త మనుషుల కావడం వల్ల సహజంగానే విద్యార్థులు బిడియం, భయానికి లోనవుతారన్నారు. ఫ్రెషర్స్ డే నిర్వహణ వల్ల విద్యార్థుల మధ్య సుహృద్భావ, స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. కొత్త స్నేహితులతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దూరం చేసి, నూతనోత్సాహం కలిగించడమే ఫ్రెషర్స్ డే లక్ష్యమని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# ఏపీ పోర్టుల అభివృద్ధికి సింగపూర్ మోడల్

● పోర్టులతో పాటు పోర్టు ఆధారిత పరిశ్రమలూ కీలకమే ● పోర్టుల నిర్వహణ కోసం ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్న సింగపూర్
● టువాస్ పోర్టును సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● దాదాపు రెండు గంటల పాటు టువాస్ పోర్టును సందర్శించిన సీఎం, మంత్రులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రెండో రోజు సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశం నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక టువాస్ పోర్టును సందర్శించారు. ఆసియాలోనే రెండో అతి పెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టుగా టువాస్ పోర్టును సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తోంది. రాష్ట్రంలో పెద్ద ఎత్తున తీర ప్రాంతం ఉందని.. తీర ప్రాంతం ఆధారంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీంట్లో భాగంగా రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తున్న అతిపెద్ద టువాస్ పోర్టును సీఎం బృందం సందర్శించి అధ్యయనం చేసింది. టువాస్ పోర్టు సందర్శనలో భాగంగా పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథార్టీ రీజనల్ సీఈఓ విన్సెంట్ తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు.

పోర్టు నిర్మాణం మొదలుకుని పోర్టు నిర్వహణ, కార్యాకలాపాలు వంటి అంశాలపై టువాస్ పోర్టు అధికారులతో చంద్రబాబు బృందం చర్చించింది. పోర్టు కార్యకలాపాల నిర్వహణలో ఏఐ లాంటి సాంకేతిక అంశాలను ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. టువాస్ పోర్టులోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సుతో కూడిన ఆటోమేషన్ వ్యవస్థను పరిశీలించారు. అతిపెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది.. ఎన్ని విడతల్లో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నారనే అంశాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా రూ. 1.70 లక్షల కోట్ల వ్యయంతో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నట్టు పోర్టు అథార్టీ సీఈఓ విన్సెంట్ చెప్పారు. నాలుగు విడతలుగా పోర్టును నిర్మించాలని తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని విన్సెంట్ చెప్పారు.

**ఏపీ పోర్టులకు సింగపూర్ సాంకేతికత**

ఏపీలో ప్రతి 50 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఓ పోర్టు నిర్మించాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుంటోంది. పోర్టుల నిర్మాణం మొదలుకుని ఆయా పోర్టుల్లో ఆపరేషన్స్, కార్గో హ్యాండ్లింగ్ తదితర అంశాల్లో ఆటోమేషన్, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లతో ఏపీని లాజిస్టిక్ హబ్ గా తీర్చిదిద్దేందుకు టువాస్ పోర్టు అనుసరిస్తున్న విధానాలు ఎంత వరకు



ఉపకరిస్తాయన్న అంశంపై సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం అధ్యయనం నిర్వహించింది. పోర్టు ఆధారిత పరిశ్రమలు, కార్యకలాపాలు నిర్వహణ వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పోర్టు అథార్టీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఏపీ పోర్టులను సింగపూర్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే అవకాశాలపై సింగపూర్ అధికారులతో ముఖ్యమంత్రి బృందం సమాలోచనలు జరిపింది. రియల్ టైమ్ కార్గో ట్రాకింగ్, గ్రీన్ పోర్టు డెవలప్మెంట్, పోర్టుల్లో అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు సమగ్రమైన ప్రణాళికలు వంటి విషయాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఏపీలోని పోర్టుల ఆధునీకరణలో సింగపూర్ మోడల్ ను అనుసరించే అంశాన్ని కూడా సీఎం, మంత్రుల బృందం అధ్యయనం చేసింది. దీంట్లో భాగంగా సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యం, టెక్నాలజీ ట్రాన్స్ఫర్, జాయింట్ వెంచర్ల ఏర్పాటు వంటి విషయాలపై పోర్టు ఆఫ్ సింగపూర్ అథారిటీ అధికారులతో సీఎం బృందం చర్చించింది. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు టువాస్ పోర్టును సందర్శించారు.

# ఏపీ అభివృద్ధిలో భాగస్వాములవ్వండి

● రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేయాలి
● సింగపూర్ అభివృద్ధి తీరును స్ఫూర్తిగా తీసుకోవాలి
● తెలుగు డయాస్పోరా వాలంటీర్ల సమావేశంలో మంత్రి లోకేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ఐదేళ్ల విధ్వంస పాలన చూశాక రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు విదేశాల్లో ఉన్న తెలుగువారంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అందుకే ఏ దేశం వెళ్లినా ముఖ్యమంత్రి, నేను తొలుత తెలుగువాళ్లను కలవాలని నిర్ణయించుకున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగు డయాస్పోరా సమావేశాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లతో లోకేష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సింగపూర్ అభివృద్ధి చెందిన తీరును మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలి. ఇక్కడ ఉన్న తెలుగు వారంతా రాష్ట్రాభివృద్ధి లో భాగస్వాములు కావాలి. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేయాలి. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు కావడం వల్ల రాష్ట్రం ఊపిరి తీసుకుంటోంది. ప్రధాని మోడీజీ త్వరలోనే సింగపూర్ లో పర్యటిస్తారు. ఆ పర్యటనలో పెద్ద ఎత్తున తెలుగువారు పాల్గొని విజయవంతం చేయండి. రాష్ట్రానికి సహకరిస్తున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలపాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. తెలుగు డయాస్పోరా సమావేశాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లను అభినందించిన లోకేష్ వారితో ఫోటోలు దిగారు.

# పెట్టుబడులు అడ్డుకుంటున్న వైసిపి

## సిఎం చంద్రబాబు పై నమ్మకంతోనే పెట్టుబడులు వస్తున్నాయి : మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు, సూర్య బ్యూరో : ఏలూరు జిల్లాలోని కైకలూరు సియన్ ఆర్ గార్డెన్స్ లో సోమవారం రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ 2019 నుంచి 2024 రాష్ట్రంలోని అన్ని వనరులను దోచుకుని, దాచుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసిపికి ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా సిగ్గులేకుండా ప్రస్తుతం ప్రణాళికాబద్దం చేస్తున్న రాష్ట్రాభివృద్ధిని కుట్రలు, కుతంత్రాలతో అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని జమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పేదల సంక్షేమానికి కృషి చేస్తుంటే ప్రతిపక్ష హొదా కూడా లేని వైసిపి నాయకులు సంక్షేమాన్ని,అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాని దుయ్యబట్టారు. విదేశాలు నుంచి పరిశ్రమల రూపంలో వచ్చే పెట్టుబడులు రాకుండా విధ్వంసం సృష్టిస్తున్నారని,అయినా చంద్రబాబుపై నమ్మకంతో అనేక సంస్థలు ముందుకు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చిన సింగపూర్ కంపెనీలను విధ్వంసాలతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,పెట్టుబడులకు అడ్డుపడితే వైసిపికి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని గుర్తించాలని అన్నారు ని,వైసిపి కుతంత్రాలను ప్రజలు అర్ధం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. వైసిపి భాష, భావజాలం విధ్వంసం సృష్టించేలా ఉన్నాయని,వారి ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ఎండి యం.శివప్రసాదు,మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు,మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కేసులో చెవిరెడ్డికి చుక్కెదురు..

## బెయిల్ పిటిషన్ డిస్మిస్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ లిక్కర్ కేసు లో వైసీపీ నేత చెవిరెడ్డి కి చుక్కెదురయింది. ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ను విజయవాడ ఏసీబీ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఏ38గా ఉన్న చెవిరెడ్డిని అరెస్ట్ చేసి జైలు కు తరలించారు. ప్రస్తుతం ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. దీంతో బెయిల్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఆయన ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఇందులో భాగంగా ధర్మాసనం ఎదుట విచారణ జరిగింది. లిక్కర్ కేసు నిందితులకు బెయిల్ ఇవ్వొద్దని సిట్ వాదనలు వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ను కోర్టు డిస్మిస్ చేసింది.



# ఆపరేషన్ సింధూర్ కేవలం ప్రతీకారం కాదు

## ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ సింధూర్ పై లోక్ సభలో చర్చ చేపట్టారు. చర్చలో భాగంగా టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ కేవలం ప్రతీకారం కాదన్నారు. ఉగ్రవాదంపై పోరు ప్రచారంలో భారత్ నాయకత్వం వహించాలని విజ్ఞప్తి చేశారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదులు లేకుండా చేయాలని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు వ్యాఖ్యానించారు.


**THE COSMOS CO-OP. BANK LTD.**
(Multistate Scheduled Bank)

**Registered Office :** 'Cosmos Tower', Plot No. 6, S.No. 132/B, ICS Colony, University Road, Ganeshkhind, Pune - 411 007.

**NOTICE OF ANNUAL GENERAL MEETING (FOR MEMBERS ONLY)**

The 119th Annual General Meeting of the members of The Cosmos Co-operative Bank Ltd. will be held on **Tuesday, 19th August, 2025 at 10.30 a.m. at 'Sahakar Sabhagruha', 2nd Floor, Cosmos Tower, Plot No. 6, S. No. 132/B, ICS Colony, University Road, Ganeshkhind, Pune - 411007** for transacting following business. Your presence therefore is highly solicited.

**Agenda of the Meeting:**

1. To confirm the minutes of the 118th Annual General Meeting held on 28th June 2024, Special General Meeting held on 07th September 2024 and take a note of minutes of Special General Meeting held on 15th December 2024.
2. A) To Consider and adopt,
   i) Annual Report for the financial year 2024-2025.
   ii) Profit & Loss Account for the year ended 31st March 2025.
   iii) Balance Sheet as on 31st March 2025.
   B) To review the actual utilisation of reserves and other funds during the financial year 2024-2025.
3. To consider and approve the appropriation of profit for the financial year 2024-2025 as proposed by the Board of Directors.
4. To consider the Report of Statutory Auditors and compliance thereof for the financial year 2024-2025.
5. Review of Annual Report and Accounts of Cosmos E-Solutions and Services Pvt. Ltd., a wholly owned subsidiary of the Bank, for the financial year 2024-2025.
6. As per approval from Reserve Bank of India, to appoint Statutory Auditors for the financial year 2025-2026 and to authorize Board of Directors to decide their remuneration.
7. To consider and approve removal of the word 'The' from the name of the Bank.
8. To consider and approve the Scheme of Amalgamation of Noida-based Citizen Co-operative Bank Ltd. with The Cosmos Co-operative Bank Ltd. and to submit Scheme to Reserve Bank of India for approval.
9. To consider and adopt amendments proposed by Hon. Board of Directors to the existing Bye-laws (as per draft enclosed) of the Bank (Subject to approval from Reserve Bank of India and Central Registrar of Co-operative Societies, New Delhi).
10. To take note of the loans and advances outstanding from the Directors and their relatives during the financial year 2024-2025 (pursuant to the provisions of Section 39(3) of the Multistate Co-operative Societies Act, 2002).
11. To sanction leave of absence to members who are not able to attend the 119th Annual General Meeting.
12. Any other matter, with the permission of the Chair.

By the order of Board of Directors,

**Date:** 28th July 2025 **Mrs. Apekshita Thipsay**
Pune **Managing Director**

**Notes**

1. The meeting shall commence at 10.30 a.m. sharp. If the required quorum of the members is not present at the commencement of the meeting, it shall be adjourned. The adjourned meeting will resume business on the same day, at the same place at 11.00 a.m. irrespective of the quorum, in which, only the business mentioned in the Notice of the Meeting shall be transacted.
2. Members are requested to note that considering point 8 in the agenda requiring voting of members by ballot, only the eligible members as per the Bye-Laws of the Bank will be permitted to vote.
3. All documents and information relating to the business to be transacted at this Annual General Meeting to be held on 19th August 2025 will be available at Bank's Head Office up to Thursday, 14th August 2025 on working days, between 11.00 a.m. to 4.00 p.m..
4. Members are requested to submit their queries, if any, regarding the business to be transacted at this Annual General Meeting, in writing at the Bank's Head Office up to Thursday, 14th August 2025 on working days, between 11.00 a.m. to 4.00 p.m.
5. Members are requested to carry their Membership Photo Identity Card for the meeting. Those members who have not collected their Photo Identity Cards may contact their home branch for the same.
6. Bank's Annual Report for financial year 2024-2025 will be made available on Bank's website (www.cosmosbank.com). Members will be provided with hard copy of the Annual Report through the concerned branch, upon written request.



**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.**
**CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

దిగువ శాఖలనుండి Up to 30.09.2024 & MSGL, SPL 16, One Plus, Guide prepaid, Super value, ADGL and all other 6 months tenure gold loans upto 31.12.2024 and MSGB, SME Suvarna & EMI due upto 30.06.2025. Also those gold loans where interest is due and not paid up to 30.06.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 25-08-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**PRAKASAM DISTRICT - ADDANKI:** 2418000008, 2418000010, 2418000013, 2418000014, 2418000017, 2418000019, 2418000021, 2418000034, 2418000037, 2418000038, 2418000039, 2418000042, 2418000045, 2418000047, 2418000048, 2418000053, 2418000056, 2418000061, 2418000063, 2418000064, 2418000065, 2418000069, 2418000082, 2418000085, 2418000086, 2418000090, 2418000091, 2418000092, 2418000093, 2418000100, 2418000101, 2418000106, 2418000110, 2418000111, 2418000115, 2418000116, 2418000134, 2418000135, 2418000136, 2418000138, 2418000142, 2418000145, 2418000149, 2418000151, 2418000159, 2418000161, 2418000162, 2418000165, 2418000168, 2418000171, 2418000182, 2418000185, 2418000188, 2418000192, 2418000195, 2418000200, 2418000201, 2418000202, 2418000205, 2418000213, 2418000214, 2418000215, 2418000227, 2418000233, 2418000236, 2418000240, 2418000244, 2418000245, 2418000247, 2418000251, 2418000253, 2418000257, 2418000259, 2418000260, 2418000266, 2418000268, 2418000271, 2418000275, 2418000277, 2418000280, 2418000294, 2418000309, 2418000313, 2418000316, 2418000318, 2418000320, 2418000321, 2418000325, 2418000337, 2418000355, 2418000357, 2418000358, 2418000361, 2418000373, 2418000380, 2418000385, 2418000390, 2418000393, 2418000395, 2418000403, 2418000404, 2418000407, 2418000417, 2418000425, 2418000429, 2418000432, 2418000437, 2418000443, 2418000450, 2418000463, 2418000467, 2418000474, 2418000475, 2418000477, 2418000478, 2418000479, 2418000480, 2418000508, 2418000509, 2418000522, 2418000524, 2418000528, 2418000533, 2418000540, 2418000542, 2418000545, 2418000547, 2418000553, 2418000557, 2418000560, 2418000566, 2418000569, 2418000570, 2418000571, 2418000574, 2418000576, 2418000580, 2418000582, 2418000583, 2418000588, 2418000591, 2418000599, 2418000601, 2418000604, 2418000607, 241803987, 241804167, 241804221, 241804256, 241804738, 241804745, 241804841, 241804863, 241804888, 241804892, 241804918, 241804963, 241804984, 241804995, 241804997, 241805022, 241805029, 241805033, 241805065, 241805103, 241805104, 241805107, 241805119, 241805144, 241805170, 241805234, 241805237, 241805243, 241805244, 241805249, 241805271, 241805273, 241805284, 241805291, 241805292, 241805294, 241805295, 241805297, 241805298, 241805299, 241805303, 241805309, 241805310, 241805320, 241805323, 241805332, 241805333, 241805335, 241805336, 241805337, 241805341, 241805346, 241805349, 241805352, 241805354, 241805357, 241805358, 241805359, 241805363, 241805364, 241805367, 241805368, 241805372, 241805373, 241805376, 241805379, 241805382, 241805386, 241805389, 241805390, 241805393, 241805395, 241805401, 241805416, 241805418, 241805419, 241805421, 241805422, 241805425, 241805427, 241805437, 241805444, 241805445, 241805447, 241805449, 241805453, 241805454, 241805460, 241805470, 241805475, 241805477, 241805479, 241805482, 241805488, 241805490, 241805492, 241805501, 241805506, 241805521, 241805527, 241805533, 241805535, 241805537, 241805549, 241805552, 241805558, 241805559, 241805562, 241805568, 241805577, 241805587, 241805588, 241805595, 241805601, 241805604, 241805605, 241805609, 241805619, 241805626, 241805631, 241805636, 241805637. **CHIMAKURTHI:** 4092000005, 4092000007, 4092000008, 4092000009, 4092000010, 4092000011, 4092000019, 4092000021, 4092000024, 4092000025, 4092000026, 4092000040, 4092000043, 4092000045, 4092000049, 4092000053, 4092000054, 4092000059, 4092000068, 4092000069, 4092000071, 4092000073, 4092000076, 4092000082, 4092000093, 4092000095, 4092000097, 4092000144, 4092000146, 4092000150, 4092000155, 4092000156, 4092000157, 4092000161, 4092000177, 4092000181, 4092000182, 4092000185, 4092000191, 4092000198, 4092000200, 4092000214, 4092000215, 409201519, 409201697, 409202036, 409202042, 409202043, 409202049, 409202055, 409202067, 409202068, 409202094, 409202103, 409202107, 409202123, 409202130, 409202136, 409202140, 409202144, 409202150, 409202155, 409202157, 409202161, 409202167, 409202174, 409202185, 409202190, 409202191, 409202193, 409202194, 409202196, 409202200, 409202206, 409202216, 409202222, 409202230, 409202236, 409202238, 409202239, 409202241, 409202242, 409202248, 409202251, 409202255, 409202267, 409202276, 409202281. **CHIRALA-ANDHRA RATNA ROAD:** 3746000019, 3746000053, 3746000075, 3746000116, 3746000126, 3746000148, 3746000149, 3746000153, 3746000168, 3746000202, 3746000207, 3746000208, 3746000222, 3746000227, 3746000245, 3746000275, 3746000305, 3746000311, 3746000334, 3746000335, 3746000372, 3746000400, 3746000408, 3746000416, 374602016, 374602150, 374602159, 374602284, 374602286, 374602306, 374602334, 374602340, 374602347, 374602370, 374602374, 374602398, 374602420, 374602423. **CHIRALA-HIGH SCHOOL ROAD:** 3747000018, 3747000039, 3747000049, 3747000063, 3747000071, 3747000073, 3747000075, 3747000097, 3747000108, 3747000122, 3747000130, 3747000137, 3747000143, 3747000158, 3747000162, 3747000177, 3747000178, 3747000179, 3747000183, 3747000185, 3747000186, 3747000200, 3747000206, 3747000208, 3747000218, 3747000222, 3747000242, 3747000249, 3747000277, 3747000296, 3747000331, 3747000341, 3747000345, 3747000354, 3747000360, 3747000408, 3747000418, 374702196, 374702752, 374702779, 374702855, 374702872, 374702873, 374702874, 374702909, 374702912, 374702913, 374702928, 374702997, 374702998, 374703000, 374703007, 374703009, 374703011. **CHIRALA:** 0441000013, 0441000017, 0441000039, 0441000045, 0441000048, 0441000074, 0441000077, 0441000093, 0441000094, 0441000095, 0441000113, 0441000164, 0441000195, 0441000197, 0441000202, 0441000210, 0441000216, 0441000219, 0441000245, 0441000250, 0441000266, 0441000274, 0441000291, 0441000294, 0441000301, 0441000319, 0441000367, 0441000369, 0441000390, 0441000392, 0441000422, 0441000467, 0441000475, 0441000496, 0441000525, 0441000527, 0441000530, 0441000544, 0441000557, 0441000563, 0441000564, 0441000576, 0441000581, 0441000588, 0441000595, 044103208, 044103768, 044103954, 044104866, 044104882, 044105041, 044105133, 044105140, 044105154, 044105245, 044105298, 044105301, 044105308, 044105312, 044105321, 044105325, 044105331, 044105338, 044105356, 044105375, 044105377, 044105386, 044105400, 044105405, 044105412, 044105428, 044105438, 044105444, 044105467, 044105471, 044105474, 044105478, 044105493, 044105516, 044105540, 044105554. **CUMBUM-GIDDALUR ROAD:** 3761000005, 3761000016, 3761000018, 3761000020, 3761000029, 3761000041, 3761000051, 3761000053, 3761000054, 3761000057, 3761000064, 3761000067, 3761000073, 3761000083, 3761000084, 3761000085, 3761000091, 3761000101, 3761000102, 3761000108, 3761000146, 3761000147, 3761000150, 3761000154, 3761000167, 3761000169, 3761000189, 3761000193, 3761000201, 3761000213, 3761000226, 3761000257, 3761000263, 3761000269, 3761000273, 3761000287, 3761000288, 3761000289, 3761000299, 3761000306, 3761000318, 3761000342, 3761000345, 3761000349, 3761000381, 3761000385, 3761000386, 3761000389, 3761000403, 3761000412, 3761000422, 376100295, 376100594, 376100611, 376102455, 376102552, 376102597, 376102763, 376102941, 376103056, 376103059, 376103089, 376103100, 376103118, 376103133, 376103155, 376103169, 376103181, 376103195, 376103205, 376103206, 376103207, 376103219, 376103235, 376103236, 376103239, 376103244, 376103249, 376103252, 376103253, 376103257, 376103258, 376103265, 376103267, 376103283, 376103293, 376103297, 376103299, 376103305, 376103306, 376103310, 376103318, 376103324, 376103325, 376103326, 376103327, 376103330, 376103336, 376103337, 376103342, 376103348, 376103352. **DARSI-ANDHRAPRADESH:** 1982000007, 1982000010, 1982000016, 1982000037, 1982000040, 1982000044, 1982000053, 1982000056, 1982000086, 1982000094, 1982000111, 1982000118, 1982000126, 1982000127, 1982000135, 1982000163, 1982000171, 1982000175, 1982000178, 1982000179, 1982000183, 1982000204, 1982000211, 1982000212, 1982000225, 1982000241, 1982000243, 1982000262, 1982000271, 1982000284, 1982000288, 1982000291, 1982000293, 1982000295, 1982000299, 1982000316, 1982000320, 1982000329, 1982000334, 1982000336, 1982000337, 1982000339, 1982000349, 1982000374, 198202850, 198202936, 198202938, 198202940, 198202947, 198202948, 198202959, 198202960, 198202961, 198202966, 198202983, 198202993, 198203000, 198203010, 198203013, 198203031, 198203034, 198203038. **GIDDALUR:** 2136000013, 2136000030, 2136000049, 2136000056, 2136000067, 2136000070, 2136000078, 2136000095, 2136000102, 2136000120, 2136000127, 2136000136, 2136000137, 2136000140, 2136000141, 2136000145, 2136000163, 2136000166, 2136000167, 2136000169, 2136000172, 2136000174, 2136000178, 2136000185, 2136000195, 2136000212, 2136000231, 2136000235, 2136000252, 2136000253, 2136000258, 2136000261, 2136000275, 2136000286, 2136000306, 2136000316, 2136000338, 2136000350, 2136000365, 2136000367, 2136000375, 2136000388, 2136000396, 2136000406, 2136000442, 2136000450, 2136000453, 2136000461, 2136000480, 2136000503, 213600328, 213600640, 213602841, 213602987, 213603181, 213603546, 213603631, 213603719, 213603759, 213603800, 213603807, 213603810, 213603813, 213603816, 213603817, 213603820, 213603824, 213603826, 213603828, 213603837, 213603853, 213603855, 213603868, 213603875, 213603879, 213603880, 213603885, 213603887, 213603897, 213603910, 213603914, 213603920, 213603921, 213603934, 213603939, 213603944, 213603947, 213603954, 213603955, 213603956, 213603964, 213603976, 213603983, 213603984, 213603989, 213603992, 213603997, 213603999, 213604000, 213604007. **KANDUKUR:** 2001000003, 2001000013, 2001000018, 2001000051, 2001000055, 2001000057, 2001000058, 2001000067, 2001000069, 2001000073, 2001000076, 2001000094, 2001000112, 2001000115, 2001000124, 2001000127, 2001000131, 2001000133, 2001000139, 2001000140, 2001000168, 2001000182, 2001000212, 2001000221, 2001000223, 200101439, 200101734, 200101767, 200101792, 200101885, 200101891, 200101923, 200101927, 200101938, 200101985, 200102007, 200102011, 200102039, 200102046, 200102052, 200102056, 200102061, 200102062, 200102064, 200102080, 200102099, 200102100, 200102104, 200102110, 200102112, 200102123, 200102124, 200102140, 200102152, 200102159, 200102168, 200102171, 200102178, 200102180, 200102181. **KANIGIRI:** 2222000027, 2222000029, 2222000038, 2222000039, 2222000042, 2222000047, 2222000052, 2222000059, 2222000065, 2222000070, 2222000082, 2222000093, 2222000100, 2222000102, 2222000112, 2222000113, 2222000120, 2222000121, 2222000123, 2222000125, 2222000135, 2222000137, 2222000138, 2222000142, 2222000143, 2222000145, 2222000152, 2222000162, 2222000165, 2222000173, 2222000187, 2222000189, 2222000199, 2222000203, 2222000204, 2222000206, 2222000211, 2222000234, 2222000241, 2222000245, 2222000248, 2222000253, 2222000283, 2222000284, 2222000285, 2222000290, 2222000320, 2222000323, 2222000332, 2222000347, 2222000349, 2222000351, 2222000352, 222202122, 222202197, 222202266, 222202285, 222202354, 222202357, 222202414, 222202433, 222202466, 222202479, 222202486, 222202504, 222202515, 222202516, 222202522, 222202523, 222202524, 222202528, 222202537, 222202539, 222202540, 222202543, 222202547, 222202549, 222202556, 222202559, 222202563, 222202564, 222202565, 222202568, 222202572, 222202576, 222202578, 222202579, 222202580, 222202588, 222202596, 222202598, 222202601, 222202602, 222202606, 222202612, 222202613, 222202623, 222202624, 222202625, 222202640, 222202647, 222202649. **MARKAPUR-PRAKASAM:** 3844000009, 3844000016, 3844000021, 3844000027, 3844000028, 3844000029, 3844000031, 3844000032, 3844000037, 3844000040, 3844000044, 3844000047, 3844000049, 3844000053, 3844000056, 3844000068, 3844000092, 3844000096, 3844000116, 3844000121, 3844000124, 3844000135, 3844000139, 3844000147, 3844000153, 3844000159, 3844000165, 3844000169, 3844000172, 3844000176, 3844000181, 3844000189, 3844000209, 3844000211, 3844000213, 3844000234, 3844000236, 3844000238, 3844000245, 3844000247, 3844000251, 3844000254, 3844000258, 3844000267, 3844000278, 3844000285, 3844000289, 3844000309, 3844000312, 3844000314, 3844000324, 3844000327, 3844000336, 3844000352, 3844000386, 3844000388, 3844000398, 3844000422, 3844000425, 3844000453, 3844000456, 3844000460, 3844000467, 3844000468, 3844000472, 3844000491, 3844000493, 3844000498, 3844000499, 3844000507, 3844000518, 3844000522, 3844000527, 3844000533, 3844000534, 3844000538, 3844000539, 3844000547, 3844000550, 3844000555, 3844000556, 3844000562, 3844000564, 3844000567, 3844000568, 3844000569, 3844000572, 3844000574, 3844000587, 3844000593, 3844000596, 3844000604, 3844000626, 3844000634, 3844000645, 3844000646, 3844000657, 3844000660, 3844000661, 3844000663, 3844000669, 3844000672, 3844000673, 3844000682, 3844000685, 3844000686, 3844000693, 3844000711, 3844000712, 3844000722, 3844000724, 384403180, 384403564, 384403695, 384403741, 384403754, 384403760, 384403817, 384403864, 384403877, 384403915, 384403936, 384403967, 384404000, 384404007, 384404052, 384404077, 384404096, 384404155, 384404159, 384404160, 384404161, 384404167, 384404173, 384404194, 384404196, 384404199, 384404207, 384404212, 384404216, 384404217, 384404221, 384404222, 384404223, 384404228, 384404229, 384404252, 384404257, 384404258, 384404262, 384404264, 384404277, 384404278, 384404279, 384404281, 384404288, 384404296, 384404300, 384404306, 384404307, 384404308, 384404316, 384404318, 384404325, 384404328, 384404336, 384404349, 384404353, 384404354, 384404362, 384404363, 384404371, 384404380, 384404381, 384404384, 384404393, 384404403, 384404413, 384404414, 384404418, 384404423, 384404432, 384404435, 384404437, 384404439, 384404447, 384404454, 384404456, 384404461, 384404463. **ONGOLE:** 0439000022, 0439000030, 0439000032, 0439000033, 0439000035, 0439000036, 0439000052, 0439000057, 0439000068, 0439000083, 0439000090, 0439000091, 0439000093, 0439000095, 0439000109, 0439000110, 0439000111, 0439000129, 0439000133, 0439000138, 0439000146, 0439000151, 0439000171, 0439000185, 0439000210, 0439000211, 0439000219, 0439000223, 0439000225, 0439000228, 0439000235, 0439000239, 0439000240, 0439000249, 0439000253, 0439000264, 0439000269, 0439000270, 0439000291, 0439000303, 0439000311, 0439000317, 0439000345, 0439000349, 0439000350, 0439000386, 0439000391, 0439000399, 0439000402, 0439000432, 0439000438, 0439000442, 0439000445, 0439000454, 0439000462, 0439000463, 0439000476, 0439000492, 0439000500, 0439000501, 0439000508, 0439000510, 0439000520, 0439000525, 0439000538, 0439000541, 043903324, 043903393, 043903517, 043903943, 043903996, 043904172, 043904237, 043904251, 043904263, 043904330, 043904360, 043904499, 043904519, 043904523, 043904526, 043904529, 043904530, 043904547, 043904548, 043904552, 043904553, 043904555, 043904556, 043904571, 043904574, 043904578, 043904593, 043904601, 043904604, 043904624, 043904634, 043904635, 043904645, 043904647, 043904649, 043904651, 043904658, 043904669, 043904675, 043904685, 043904696, 043904710, 043904746, 043904747, 043904764. **PAMURU-ANDHRA PRADESH:** 1986000025, 1986000035, 1986000044, 1986000045, 1986000051, 1986000060, 1986000062, 1986000064, 1986000069, 1986000074, 1986000086, 1986000088, 1986000102, 1986000104, 1986000113, 1986000117, 1986000123, 1986000125, 1986000149, 1986000153, 1986000155, 1986000174, 1986000184, 1986000196, 1986000203, 1986000212, 1986000216, 1986000228, 1986000229, 1986000235, 1986000250, 1986000251, 1986000252, 1986000253, 1986000258, 1986000266, 1986000268, 198601489, 198601659, 198601812, 198601875, 198601900, 198601942, 198601959, 198601973, 198601975, 198601983, 198601995, 198602006, 198602007, 198602015, 198602016, 198602031, 198602035, 198602036, 198602050, 198602056, 198602076, 198602080, 198602085, 198602089, 198602094, 198602099, 198602102, 198602103. **PARCHUR:** 3357000003, 3357000005, 3357000006, 3357000016, 3357000017, 3357000028, 3357000040, 3357000041, 3357000052, 3357000060, 3357000063, 3357000064, 3357000066, 3357000072, 3357000093, 3357000106, 3357000116, 3357000118, 3357000122, 3357000130, 3357000131, 3357000132, 3357000136, 3357000144, 3357000145, 3357000149, 3357000168, 3357000189, 3357000196, 3357000204, 3357000205, 3357000213, 3357000215, 3357000217, 3357000218, 335702172, 335702194, 335702207, 335702235, 335702237, 335702261, 335702272, 335702298, 335702331, 335702334, 335702336, 335702340, 335702344, 335702361, 335702371, 335702379, 335702381, 335702386, 335702387, 335702394, 335702396, 335702403, 335702407, 335702408, 335702409, 335702418, 335702422, 335702424, 335702428, 335702431, 335702438, 335702443, 335702447, 335702448, 335702452, 335702454, 335702456, 335702467, 335702473, 335702477, 335702479, 335702480, 335702482, 335702494, 335702510. **PODILI:** 2123000018, 2123000019, 2123000028, 2123000033, 2123000034, 2123000037, 2123000042, 2123000045, 2123000046, 2123000062, 2123000064, 2123000070, 2123000075, 2123000076, 2123000086, 2123000090, 2123000099, 2123000102, 2123000103, 2123000105, 2123000113, 2123000114, 2123000136, 2123000156, 2123000164, 2123000165, 2123000169, 2123000198, 2123000200, 2123000201, 2123000212, 2123000214, 2123000216, 2123000217, 2123000220, 2123000230, 212301650, 212301667, 212301705, 212301730, 212301969, 212301970, 212302082, 212302093, 212302160, 212302166, 212302167, 212302222, 212302226, 212302227, 212302230, 212302231, 212302252, 212302258, 212302259, 212302264, 212302274, 212302275, 212302278, 212302284, 212302290, 212302294, 212302297, 212302298, 212302303, 212302304, 212302306, 212302307, 212302308, 212302337, 212302338, 212302350, 212302353, 212302362, 212302368, 212302370, 212302373, 212302377, 212302380, 212302384. **SANTHAPETA-ONGOLE:** 3753000004, 3753000013, 3753000021, 3753000028, 3753000033, 3753000036, 3753000039, 3753000041, 3753000051, 3753000052, 3753000055, 3753000063, 3753000081, 3753000100, 3753000102, 3753000113, 3753000146, 3753000173, 3753000178, 3753000181, 3753000183, 3753000198, 3753000221, 3753000236, 3753000242, 3753000244, 3753000256, 3753000257, 3753000268, 3753000272, 3753000276, 3753000285, 3753000292, 3753000293, 375302341, 375302352, 375302516, 375302541, 375302580, 375302591, 375302602, 375302650, 375302653, 375302659, 375302666, 375302669, 375302673, 375302674, 375302683, 375302690, 375302709, 375302715, 375302727, 375302729, 375302739, 375302740, 375302745, 375302753, 375302756, 375302757, 375302758, 375302763, 375302778, 375302780, 375302782, 375302794, 375302796, 375302809, 375302811. **SINGARAYAKONDA:** 4057000050, 4057000055, 4057000078, 4057000118, 4057000135, 4057000141, 4057000142, 4057000153, 4057000155, 4057000156, 4057000158, 4057000159, 4057000160, 4057000168, 4057000177, 4057000178, 4057000202, 4057000204, 4057000216, 4057000220, 4057000221, 4057000236, 4057000238, 4057000246, 4057000254, 4057000256, 4057000257, 4057000271, 4057000282, 4057000284, 4057000291, 4057000292, 4057000293, 4057000294, 4057000299, 4057000303, 4057000323, 4057000326, 4057000330, 4057000331, 4057000332, 4057000341, 4057000345, 4057000352, 4057000353, 4057000359, 4057000370, 4057000378, 4057000382, 4057000384, 4057000386, 4057000399, 4057000402, 4057000406, 4057000415, 4057000428, 4057000451, 4057000453, 4057000457, 4057000471, 4057000484, 4057000485, 4057000487, 4057000499, 4057000500, 4057000501, 4057000502, 4057000503, 4057000504, 4057000507, 4057000529, 4057000568, 4057000572, 4057000576, 4057000578, 4057000585, 405700146, 405700680, 405700685, 405700761, 405700772, 405700942, 405700946, 405700956, 405700957, 405701295, 405701345, 405701423, 405701479, 405701492, 405701532, 405701568, 405701615, 405701683, 405701932, 405701946, 405701971, 405701977, 405701984, 405701996, 405701997. **TANGUTURU:** 3749000017, 3749000029, 3749000058, 3749000081, 3749000087, 3749000098, 3749000099, 3749000100, 3749000101, 3749000103, 3749000134, 3749000145, 3749000146, 3749000155, 3749000158, 3749000184, 3749000231, 3749000233, 3749000238, 3749000247, 3749000257, 3749000268, 3749000276, 3749000286, 374900462, 374902281, 374902447, 374902474, 374902489, 374902508, 374902544, 374902594, 374902595, 374902596, 374902605, 374902625, 374902627, 374902639, 374902664, 374902688, 374902694, 374902696, 374902701, 374902702, 374902706, 374902728, 374902733, 374902736, 374902741, 374902751, 374902758, 374902759, 374902763, 374902782. **ULAVAPADU:** 4188000013, 4188000019, 4188000021, 4188000025, 4188000027, 4188000039, 4188000040, 4188000048, 4188000049, 4188000053, 4188000060, 4188000063, 4188000072, 4188000073, 4188000103, 4188000106, 4188000114, 4188000121, 4188000132, 4188000142, 4188000155, 418801341, 418801450, 418801462, 418801472, 418801488, 418801498, 418801525, 418801560, 418801562, 418801572, 418801580, 418801585, 418801592, 418801593, 418801598, 418801601, 418801614, 418801618, 418801625, 418801627, 418801630, 418801631, 418801635, 418801638, 418801662, 418801671, 418801672, 418801676, 418801689, 418801691. **VETAPALEM-PRAKASAM:** 3826000001, 3826000008, 3826000013, 3826000015, 3826000016, 3826000023, 3826000025, 3826000026, 3826000027, 3826000040, 3826000042, 3826000045, 3826000046, 3826000047, 3826000055, 3826000060, 3826000061, 3826000064, 3826000066, 3826000071, 3826000074, 3826000078, 3826000080, 3826000081, 3826000111, 3826000124, 3826000130, 3826000132, 3826000134, 3826000141, 3826000144, 3826000171, 3826000176, 3826000177, 3826000181, 3826000192, 3826000193, 3826000201, 3826000204, 3826000205, 3826000215, 3826000220, 3826000241, 3826000244, 3826000256, 3826000271, 3826000276, 3826000279, 3826000282, 3826000291, 3826000292, 3826000293, 3826000297, 3826000298, 3826000299, 3826000303, 3826000307, 3826000342, 3826000351, 3826000363, 3826000366, 3826000367, 3826000382, 3826000394, 3826000401, 3826000402, 3826000405, 3826000409, 3826000421, 3826000447, 3826000458, 3826000462, 3826000471, 3826000484, 3826000565, 382602652, 382602807, 382602813, 382603062, 382603451, 382603588, 382603594, 382603597, 382603605, 382603615, 382603616, 382603622, 382603624, 382603627, 382603628, 382603634, 382603637, 382603641, 382603643, 382603644, 382603651, 382603658, 382603660, 382603671, 382603680, 382603692, 382603698, 382603704, 382603706, 382603712, 382603716, 382603717, 382603718, 382603720, 382603726, 382603728, 382603736, 382603741, 382603749, 382603761, 382603762, 382603777, 382603784.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 06-09-2025 ఉ.10.00 గం.లకు **Ongole:** First Floor, Ongole, 37/1/175/2, Kurnool Road, Addanki Bus Stsnd Center, Opposite Chunduri Petrol Bunk, Ongole, Andhra Pradesh, 523001. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

**ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**

# "వినాశ చట్టం" తో వినాశనం తప్పదా ?

ప్రకృతికి మనిషి చేసిన ద్రోహం కారణంగా నేడు ప్రపంచం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. అడవుల నాశనం, గాలి కాలుష్యం, నీటి కలుషితం, భూమి వేడెక్కడం లాంటి ప్రక్రియలు ఇవన్నీ మనిషి స్వార్థపూరిత అభివృద్ధి తపన వల్లే జరుగుతున్నాయి. తాజాగా బ్రెజిల్ దేశం ప్రవేశపెట్టిన ఒక కీలకమైన చట్టం, ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ ఉద్యమకారుల ఆందోళనలకు దారితీసింది. దీనిని "వినాశ చట్టం" (డివాస్టేషన్ లా )అని విమర్శకులు పిలుస్తున్నారు. ఈ చట్టాన్ని బ్రెజిల్ పార్లమెంటు రెండు సభలు ఆమోదించాయి. ఇది ప్రస్తుతం బ్రెజిల్ అధ్యక్షుడు వద్ద చివరి అంగీకారం కోసం పెండింగ్లో ఉంది. ఈ చట్టం ద్వారా, పరిశ్రమలు మరియు వ్యవసాయ రంగాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే తమ ప్రాజెక్టులను ప్రారంభించుకునే అవకాశం పొందనున్నాయి. దీనివల్ల, ముఖ్యంగా అమెజాన్ అడవుల్లో భారీ స్థాయిలో వన నాశనం జరగబోతుందని పర్యావరణ కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

ఈ చట్టం ప్రకారం, "స్వయంగా అనుమతి పొందడం" అనే విధానం ప్రవేశపెడుతుంది. అంటే, ఒక సంస్థ ఎలాంటి పర్యావరణ ప్రభావం అధ్యయనం లేకుండానే ఒక డిజిటల్ పత్రాన్ని నింపితే చాలు, తమ ప్రాజెక్టుకు అనుమతి పొందగలదు. ఇది ఎవరూ తనిఖీ చేయకుండానే ప్రకృతిని మనుషుల చేతుల్లో వదిలేసే విధంగా మారుతుంది. ఇలా జరిగితే, అడవుల నాశనం తీవ్రమైన స్థాయికి చేరే ప్రమాదం ఉంది. అడవుల్లో నివసించే వన్యప్రాణులు, పక్షులు నివాస ప్రాంతాలు నశించిపోతాయి. వర్షాలు తగ్గిపోతాయి, భూమి వేడెక్కుతుంది, మరియు తీవ్రమైన వాతావరణ మార్పులు ఏర్పడతాయి. దీనిని విశ్వ ఉష్ణోగ్రత పెరుగుదల అంటారు.

అడవులు భూమికి ఊపిరిగా పనిచేస్తాయి. వృక్షాలు గాలి నుంచి కార్బన్ డై ఆక్సైడ్ అనే విషవాయువును తీసుకుని ఆక్సిజన్ అనే జీవనవాయువును విడుదల చేస్తాయి. అడవులు వర్షాలను ఆకర్షిస్తాయి, నదులకు జననం కలిగిస్తాయి, భూమిని చల్లగా ఉంచుతాయి. కానీ మనిషి అభివృద్ధి పేరిట అడవులను నాశనం చేస్తూ వస్తున్నాడు. బ్రెజిల్ లో ఆమోదించిన చట్టం వల్ల, పెద్ద పెద్ద వ్యవసాయ ప్రాజెక్టులు, మైనింగ్ సంస్థలు, నిర్మాణ రంగాలు అడవుల్లోకి చొచ్చుకెళ్లి, పెద్ద ఎత్తున చెట్లు తొలగించే అవకాశం ఉంది. అనుమతి అవసరం లేకపోవడం వల్ల, ఎవ్వరూ ఆ సంస్థలను ఆపలేరు. ఇలా జరుగుతుండటంతో అమెజాన్ అడవులు వేగంగా తగ్గిపోతున్నాయి.

చెట్లు తొలగించడం వలన భూమి తక్కువ కాలంలో వేడెక్కుతుంది. మట్టిలోని తేమ తగ్గిపోతుంది. వర్షాల సంఖ్య తగ్గిపోతుంది. అడవుల్లో నివసించే జంతువులు తాము నివసించే ప్రాంతాన్ని కోల్పోయి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిపోతాయి లేదా చనిపోతాయి. ఇది జీవవైవిధ్యానికి పెద్ద దెబ్బ. అడవులు లేకపోతే భూమికి ఉపశమనం కలిగించే పరిసరాలు లేవన్న మాట. దీనివల్ల ప్రాణవాయువు ఉత్పత్తి తగ్గిపోతుంది. కాలుష్యం పెరుగుతుంది. ప్రజల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. వ్యవసాయం చేసేందుకు అవసరమైన వర్షాలు లేకుండాపోతే రైతులు నష్టాల్లో కూరుకుపోతారు. ఈ విధంగా, ఈ చట్టం ద్వారా అనుమతుల వ్యవస్థను తొలగించడం వల్ల, అడవులపై భయంకరమైన ప్రభావం పడుతుంది. ఇది వర్షాభావం, నీటి లోపం, భూమి వేడి పెరుగుదల వంటి అనేక సంక్షోభాలను తీసుకురావచ్చు.

ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడే గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆర్కటిక్ ,అట్లాంటిక్, హిమాలయ ప్రాంతాల్లో మంచు వేగంగా కరిగిపోతోంది. సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి. తీరప్రాంత దేశాలు వరదల భయంతో కలవరపడుతున్నాయి. కొన్ని ద్వీప దేశాలు నశించబోతున్నాయి. వెనుకబడిన దేశాల్లో వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు 45ళీ నుంచి 50ళీ సెల్సియస్ వరకు పెరిగాయి. ఇది మానవులకు తీవ్ర డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్, మరణాలకు దారితీస్తోంది. పశుపక్ష్యాదులకూ కూడా తాగడానికి నీరు, నిల్వ చేసుకోవడానికి తిండి లేకుండా పోతోంది. మానవ జీవితంతో పాటు జీవవైవిధ్యం కూడా ప్రమాదంలో పడింది.

ప్రపంచంలో ప్రతి నిమిషం ఒక ఫుట్బాల్ గ్రౌండ్ అంత అడవి నాశనమవుతోంది. అడవులు శ్వాసకోశాలలుగా పని చేస్తూ గాలి శుద్ధి చేస్తాయి, వర్షాలకు దోహదపడతాయి, ప్రకృతిని సమతుల్యంగా ఉంచుతాయి. కానీ ఇప్పుడు భూసమృద్ధి పేరుతో వృక్షసంపదను కోల్పోతున్నాం. ఇది వర్షాల కొరతకు, నేలలు పొడిబారేందుకు, కరువులకు కారణమవుతోంది. వ్యవసాయం రాకుండా రైతులు దిక్కుతెలియని స్థితిలోకి వెళుతున్నారు. అడవుల్లో నివసించే గిరిజన సమాజాలు జలవనరులు కోల్పోయి జీవనాధారాలు కోల్పోతున్నారు. ఇలా కొనసాగితే భవిష్యత్తులో నీటి కొరత భీకర స్థాయికి చేరుతుంది. సముద్రాల మట్టం పెరిగి తీరప్రాంత నగరాలు పూర్తిగా నీట మునిగిపోతాయి. మానవులు వలస వెళ్ళే పరిస్థితులు ఎదురవుతాయి. ఆహార కొరత, నీటి కొరత, వృత్తుల నష్టం, ఆరోగ్య సమస్యలు పెరిగిపోతాయి. ప్రకృతి తన ప్రతీకారం చూపుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వాతావరణ విపత్తులు, వర్షాభావం, హరిత ప్రాంతాల మృగాల జనవాసాల హననంబీఇవన్నీ మన జీవన విధానాన్ని నిర్వీర్యం చేస్తాయి.

ఇప్పుడు బ్రెజిల్లో వచ్చిన వినాశ చట్టం లాంటి నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా ప్రకృతిని ఇంకా మరింతగా నాశనం చేస్తాయి. మైనింగ్, వ్యవసాయం పేరుతో ప్రైవేట్ సంస్థలకు స్వీయ లైసెన్సు ఇవ్వడం అనేది అడవులపై ప్రాణహంతక దాడి వలె ఉంటుంది. ఇలాంటి చట్టాలు పెద్దతరంగా గ్రీన్హౌస్ వాయువుల ఉద్గారాలను పెంచి వాతావరణ మార్పులను వేగవంతం చేస్తాయి. అందుకే, ఇలాంటి చట్టాలను ప్రోత్సహించకూడదు. ప్రజలు, ప్రభుత్వాలు కలిసి ప్రకృతిని రక్షించేందుకు కట్టుబడి ఉండాలి.

భవిష్యత్తు తరాలకు పచ్చని భూమిని వదిలిపెట్టాలంటే ఇప్పుడు నిర్ణయాలు బలంగా తీసుకోవాలి. అభివృద్ధి సరే, కానీ అది ప్రకృతిని నాశనం చేసేలా ఉండకూడదు. ప్రపంచం మొత్తం సంయమనం పాటించకపోతే భూమి మీద జీవించగల శక్తిని మనం కోల్పోతాం. అందుకే ఇలాంటి చట్టాలను ప్రోత్సహించకూడదు, వాటికి వ్యతిరేకంగా పోరాడాలి. అప్పుడే ఈ ప్రపంచం వినాశనం నుండి రక్షించబడుతుంది.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


# ఆర్థిక నిబంధనల సడలింపు అవసరం!


తేజస్వి
హైదరాబాద్


■ ఆధునిక ఫైనాన్షియల్ టెక్నాలజీతో గర్వించదగ్గ స్థాయికి చేరుకున్న భారత్ ■ డీమానిటైజేషన్ తదుపరి డిజిటల్ ఇండియాకు ప్రధాన బలంగా నిలచిన యుపిఐ ■ డిజిటల్ చెల్లింపులకు క్రమంగా అలవాటు పడుతున్న చిన్న వ్యాపారులు ■ తక్షణ స్థిరీకరణ వ్యవస్థలతో ట్రాన్సాక్షన్లు మరింత వేగవంతం ■ సహకారాత్మకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాలు, కేంద్ర - ప్రైవేట్ బ్యాంకులు

ప్రపంచం డిజిటల్ ఆర్థిక వ్యవస్థల వైపు వేగంగా సాగిపోతున్న ఈ యుగంలో, భారత్ కూడా తన ఆధునిక ఫైనాన్షియల్ టెక్నాలజీతో గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. అందులో ప్రధాన పాత్ర పోషించినదే యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యుపిఐ). చిన్న పెద్ద వ్యాపారాలు, వ్యక్తిగత ఖాతాదారులు మొదలుకొని ప్రభుత్వ రంగాల వరకు, వేగవంతమైన డిజిటల్ లావాదేవీలకు ఉపయుక్తంగా మారిన ఈ వ్యవస్థ, దేశీయంగా విస్తృత స్థాయిలో వినియోగించబడుతోంది. కానీ, ఇది అంతర్జాతీయ స్థాయిలో తన ప్రభావాన్ని చూపాలంటే, ఇప్పటికీ కొన్ని ఆర్థిక పరిమితులు అడ్డంకిగా నిలుస్తున్నాయి.

ప్రస్తుతం ఉన్న రోజువారీ ట్రాన్సాక్షన్ లిమిట్లు, విదేశీ చెల్లింపులకు ఉన్న పరిమితులు, రూపాయి మార్పిడి లోపాలు వంటి అంశాలు భారతదేశ డిజిటల్ సామర్థ్యాన్ని అంతర్జాతీయంగా పరిమితం చేస్తున్నాయి. ఈ పరిస్థితిని బట్టి చూస్తే, భారత్ యుపిఐ వ్యవస్థను ప్రపంచ మార్కెట్లో నిలబెట్టాలంటే ఆర్థిక పరిమితులపై పునఃఆలోచన చేయడం అత్యవసరం.

యుపిఐ వ్యవస్థ అంటే యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్. ఇది భారతదేశంలో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పి సి ఐ ) ద్వారా అభివృద్ధి చేయబడిన ఒక విప్లవాత్మక డిజిటల్ చెల్లింపు వేదిక. ఈ వ్యవస్థ దేశవ్యాప్తంగా ఆర్థిక లావాదేవీల తీరును పూర్తిగా మార్చేసింది. బ్యాంకింగ్ వ్యవస్థకు పూర్తిగా ఇంటిగ్రేట్ అయ్యేలా రూపొందించిన ఈ ప్లాట్ఫాం ద్వారా, వినియోగదారులు ఒకే యాప్ ద్వారా వేర్వేరు బ్యాంక్ ఖాతాలను లింక్ చేసుకొని సెకన్లలో డబ్బును పంపించగలుగుతున్నారు. యుపిఐ ఐడి అనే వర్చువల్ పేమెంట్ అడ్రస్ను ఉపయోగించడం వల్ల ఖాతా నంబర్లు ఇచ్చే అవసరం లేకుండా, సురక్షితంగా మరియు వేగంగా లావాదేవీలు జరగడం సాధ్యమవుతోంది. 2016లో డీమానిటైజేషన్ సమయంలో ఈ వ్యవస్థ ప్రారంభమైనప్పటి నుండి డిజిటల్ ఇండియాకు ఇది ఒక ప్రధాన బలంగా నిలిచింది. అప్పటిదాకా నగదు ఆధారంగా నడిచిన భారత ఆర్థిక వ్యవస్థ, యుపిఐ రావడంతో డిజిటల్ మార్గాల వైపు వేగంగా అడుగులు వేసింది. చిన్న వ్యాపారులు కూడా ఇప్పుడు మొబైల్ఫోన్లు మాత్రమే ఉపయోగించి డిజిటల్ చెల్లింపులను స్వీకరిస్తున్నారు. ఈ పద్ధతిలో ట్రాన్సాక్షన్లు వేగంగా జరిగే విధంగా తక్షణ స్థిరీకరణ (ఐఎం పి ఎస్ ) వ్యవస్థను ఉపయోగించడం వల్ల, నగదు లేకుండా లావాదేవీలు జరిపే మార్గం విస్తృతమైంది. ఈ డిజిటల్ వ్యవస్థ గ్రామీణ ప్రాంతాలలోనూ విస్తరించింది. దీనివల్ల మధ్యతరగతి ప్రజలకు, విద్యార్థులకు, సేవలు అందించే వారికి డిజిటల్ చెల్లింపులు చేయడం సాధ్యమైంది. ఇలాగే ఆరోగ్య, రవాణా, ఈ-కామర్స్ రంగాల్లో కూడా వేగవంతమైన లావాదేవీలు సాధ్యమయ్యాయి. 2024 చివరి నాటికి నెలసరి యుపిఐ లావాదేవీల సంఖ్య 1400 కోట్లకు దాటి, మొత్తం విలువ ₹18 లక్షల కోట్లకు పైగా చేరింది. ఈ విస్తరణలో ఫోన్పే, గూగుల్ పే , పేటియం వంటి యాప్లు ప్రముఖంగా నిలిచాయి. దాదాపు 400 పైగా బ్యాంకులు ఈ వ్యవస్థకు అనుసంధానమయ్యాయి. ఈ వ్యవస్థ క్యు ఆర్ కోడ్లు, ఫోన్ నెంబర్లు, ఆధార్ ఆధారిత చెల్లింపులతో పాటు, ఇతర ఫైనాన్షియల్ సేవలైన బీమా, లోన్, ఇన్వెస్ట్మెంట్లతో అనుసంధానమవుతోంది. ఇది దేశీయ అవసరాలను తీర్చడమే కాదు, అంతర్జాతీయంగా కూడా రూపాయిని ప్రవేశపెట్టే మార్గంగా మారుతోంది. భారత ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ కూడా ఈ వ్యవస్థకు బలంగా మద్దతు ఇస్తూ, విదేశీ దేశాలైన సింగపూర్, యూఏఈ, భూటాన్, నెపాల్ వంటి దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా భారత డిజిటల్ వ్యవస్థను ప్రపంచస్థాయిలో నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో యుపిఐ వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, దాని ప్రయోజనాలను సమగ్రంగా వినియోగించుకోవడంలో కొన్ని ఆర్థిక పరిమితులు పెద్ద అడ్డంకిగా నిలుస్తున్నాయి. ఈ పరిమితులు మినహాయించకుండా ఉంటే, దేశీయంగా మరియు అంతర్జాతీయంగా ఈ డిజిటల్ వ్యవస్థను మరింత అభివృద్ధి చేయడం కష్టం అవుతుంది. ప్రస్తుత యుపిఐ వ్యవస్థపై ఒకరోజుకి లావాదేవీల పరిమితి, ఒక ట్రాన్సాక్షన్కు గరిష్టంగా అనుమతించే మొత్తము, అంతర్జాతీయ చెల్లింపులకు ఉన్న అడ్డంకులు




మొదలైనవి వినియోగదారుల స్వేచ్ఛను హరించాయి. అంతేకాక, విదేశీ లావాదేవీలను కూడా యుపిఐ ద్వారా చేసే అవకాశం ఇప్పటికీ చాలా పరిమితంగా ఉంది. కొన్ని దేశాలతో ఒప్పందాలు కుదిరినప్పటికీ, నిజంగా రూపాయి మార్పిడి మరియు అంతర్జాతీయ కన్వర్టిబులిటీ విషయంలో మరింత స్వేచ్ఛ అవసరం. భారతీయ రూపాయి ఇప్పటికీ పూర్తిగా స్వేచ్ఛా మార్పిడి గల కరెన్సీ కాదు. ఇది రిజర్వ్ బ్యాంక్ యొక్క నియంత్రణలో కట్టుబడి ఉంది. దాంతో పాటు, ప్రస్తుత నిబంధనల ప్రకారం విదేశీ లావాదేవీలు చేయాలంటే, ఎక్కువగా స్విఫ్ట్ వంటి పాత విధానాలకే ఆధారపడాల్సి వస్తోంది. ఈ విధానాలు నెమ్మదిగా జరిగే వాటిగా, ఖర్చుతో కూడిన విధానాలుగా ఉన్నాయి. ఈ పరిమితులు కొత్త స్టార్టప్లు, ఫ్రీలాన్సర్లు, అంతర్జాతీయ విద్యార్థులు మరియు విదేశాలలో సేవలందించే కంపెనీలకు ప్రధాన అడ్డంకిగా నిలుస్తున్నాయి. ఫ్రీలాన్సర్లు విదేశాల నుంచి చెల్లింపులు అందుకోవాలంటే ఎక్కువ ఛార్జీలు కట్టాల్సి వస్తోంది. అదే సమయంలో విదేశీ విద్యార్థులు ఫీజు, హాస్టల్ ఖర్చులు లాంటి అవసరాలకు తక్షణంగా చెల్లింపులు చేయలేకపోతున్నారు. వీటికి ప్రత్యామ్నాయంగా యుపిఐ వంటి వేగవంతమైన వ్యవస్థను ఉపయోగించే అవకాశం ఉంటే, ఇది వారి జీవితాలను సులభతరం చేయడమే కాక, దేశ ఆర్థిక వ్యవస్థలో నగదు ప్రవాహాన్ని కూడా పెంచుతుంది. సింగపూర్, హాంకాంగ్ వంటి దేశాలలో డిజిటల్ చెల్లింపుల స్వేచ్ఛ అనేది ఒక దశ ముందుకు వెళ్లిన మోడల్గా భావించవచ్చు. ఈ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల్లో టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకొని, అంతర్జాతీయ స్థాయిలో మారుతున్న డిజిటల్ ఫైనాన్స్ పంథాలకు తగిన మార్గాలు ఏర్పరిచాయి. సింగపూర్లో "పే నౌ " అనే డిజిటల్ చెల్లింపు వ్యవస్థను రూపొందించి, దానిని భారతదేశం యొక్క యుపిఐ తో కలిపేలా ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా, రెండు దేశాల మధ్య వ్యక్తులకు మరియు బిజినెస్లకు డైరెక్ట్ చెల్లింపులు చేయడం సాధ్యమైంది. ముఖ్యంగా ఫ్రీలాన్సర్లు, చిన్న పరిశ్రమల వ్యాపారులు ఈ విధానం ద్వారా అంతర్జాతీయ కస్టమర్ల నుంచి చెల్లింపులు స్వీకరించడం ఎంతో సులభంగా అనుభవిస్తున్నారు. ఈ దేశాల్లో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను ప్రభావవంతంగా నడిపించడంలో అక్కడి ప్రభుత్వాలు, కేంద్ర బ్యాంకులు మరియు ప్రైవేట్ బ్యాంకులు ఎంతో సహకారాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. వినియోగదారుల డేటా భద్రతను కాపాడుతూ, ట్రాన్సాక్షన్ల వేగాన్ని పెంచుతూ, అవసరమైన విధానాలు రూపొందించారు. అంతేకాక, ఈ దేశాల బ్యాంకులు కొత్త టెక్నాలజీలను త్వరగా స్వీకరించి, ఫిన్టెక్ స్టార్టప్లకు వేదిక కల్పించాయి. ఇది డిజిటల్ ఇన్నోవేషన్కు తలుపులు తీసి పెట్టడమే కాక, అంతర్జాతీయ పెట్టుబడులకు అవకాశాలు తెరిచింది.

భారత్ కూడా ఇలాగే తన బ్యాంకింగ్ వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలి. విదేశాల్లో ఉన్న భారతీయులు, ప్రయాణికులు, విద్యార్థులు, వ్యాపారులు యుపిఐ ద్వారా నేరుగా చెల్లింపులు చేయగలిగితే, దేశీయంగా రూపాయి వాడకం పెరిగి, ఆర్థిక వ్యవస్థలో నిక్షేపాలు, మార్పిడులు వేగవంతమవుతాయి. ఇది రూపాయి యొక్క అంతర్జాతీయ గుర్తింపు పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది .ఇలాంటి చెల్లింపు స్వేచ్ఛతో కూడిన వ్యవస్థలు ఉన్న దేశాల అనుభవాలను మనం అధ్యయనం చేసి, భారత్లో వాటిని అనుసరించగలిగితే, దేశ ఆర్థిక ప్రగతికి ఇది ఒక పెద్ద మలుపుగా మారుతుంది.

భారతదేశంలో యుపిఐ వ్యవస్థపై ఉన్న ఆర్థిక పరిమితులను సడలించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు అనేక కీలక ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా రూపాయిని అంతర్జాతీయ స్థాయిలో ఉపయోగించదగిన కరెన్సీగా మార్చే ప్రయత్నాలకు ఇది బలమైన పునాది అవుతుంది. ప్రస్తుతం భారతీయ రూపాయికి పూర్తిస్థాయిలో మార్పిడి స్వేచ్ఛ లేదు. అంటే విదేశీ మార్కెట్లలో రూపాయిని స్వేచ్ఛగా కొనుగోలు చేయడం, విక్రయించడం కష్టం. అయితే యుపిఐ వ్యవస్థను అంతర్జాతీయంగా విస్తరించడం, దానికి అనుగుణంగా లావాదేవీ పరిమితులను తొలగించడం వల్ల రూపాయి మార్పిడికి గల అడ్డంకులు తగ్గుతాయి. దీని ద్వారా రూపాయి కాస్త కాస్తగా కన్వర్టిబుల్ కరెన్సీగా మారే అవకాశం పెరుగుతుంది. ఇది విదేశీ పెట్టుబడులకు, అంతర్జాతీయ వ్యాపారాలకు ఎంతో సహాయపడుతుంది. భారతదేశానికి వచ్చే విదేశీ పర్యాటకులు, వ్యాపారులు యుపిఐ వంటి వేగవంతమైన, సురక్షితమైన పేమెంట్ పద్ధతులను ఉపయోగించగలగడం వల్ల, వారిపై దేశీయ మార్కెట్లకు ఉన్న ఆధారపడే సామర్థ్యం పెరుగుతుంది. అదే సమయంలో విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు తమ కుటుంబ సభ్యులకు తక్షణంగా చెల్లింపులు పంపగలుగుతారు. దీనివల్ల హవాలా వంటి అక్రమ మార్గాల్లో డబ్బు పంపే చర్యలు తగ్గిపోతాయి, ప్రభుత్వానికి పన్నుల ద్వారా ఆదాయం పెరుగుతుంది.

ఇక స్టార్టప్లు, ఎం ఎస్ఎంఈ లు (మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్) లాంటి చిన్న వ్యాపార సంస్థలకు ఇది పెద్ద బలంగా మారుతుంది. ప్రస్తుతం ఫ్రీలాన్సర్లు విదేశాల నుండి డబ్బు తీసుకునే విషయంలో పలు అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. యుపిఐ లాంటి వ్యవస్థను అంతర్జాతీయంగా విస్తరించి, చెల్లింపుల పరిమితులను పెంచితే, వీరు తక్కువ ఖర్చుతో డబ్బు స్వీకరించగలుగుతారు. ఫ్రీలాన్స్ రంగం, క్రియేటివ్ రంగం, ఐటీ సేవల రంగంబీ ఇలా డిజిటల్ ఆధారిత కార్యకలాపాలు సాగించే వారికి ఇది గణనీయంగా ఉపయోగపడు తుంది. దీనివల్ల వారిచే ఆర్జించబడే విదేశీ మారకద్రవ్యాన్ని నేరుగా భారత ఆర్థిక వ్యవస్థలో ప్రవేశపెట్టడం సాధ్యమవుతుంది. ఇది అన్ని రకాల లావాదేవీలను వేగవంతం చేయడంతో పాటు బ్యాంకుల పనితీరు ను కూడా మారుస్తుంది. బ్యాంకులు ఇప్పుడు పెద్ద మొత్తాల చెల్లింపులకు నెఫ్ట్, ఆర్ టిజి ఎస్ వంటి పద్ధతులపై ఆధారపడుతున్నాయి. ఇవి కొన్ని గంటల సమయం తీసుకుంటాయి, లేదా పని దినాల్లో మాత్రమే పనిచేస్తాయి. యుపిఐ ని పెద్ద మొత్తాల చెల్లింపులకు అనుమతిస్తే, బ్యాంకులపై పని భారం తగ్గుతుంది. వినియోగదారులకు వేగవంతమైన సేవలు అందడం ద్వారా వారి సంతృప్తి స్థాయి పెరుగుతుంది. ఇదంతా కలిపి, దేశవ్యాప్తంగా డిజిటల్ ఫైనాన్స్ పరిధిని విస్తృతంగా పెంచుతుంది. అంతేకాకుండా విద్య, ఆరోగ్య రంగాలలో కూడా ఇది గొప్ప ప్రభావాన్ని చూపుతుంది. విదేశాల్లో చదివే భారతీయ విద్యార్థు తమ ఫీజులను తక్షణంగా చెల్లించగలరు. అలాగే అంతర్జాతీయ వైద్యం కోసం వెళ్లే రోగులు చికిత్సా ఖర్చులను వెంటనే చెల్లించగలుగుతారు. ఇంతవరకూ వారు ఫారిన్ ఎక్స్ఛేంజ్ మాన్యువల్ అనుమతుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. అలాంటివి తొలగిపోతే, ఇది మానవ స్థాయిలో కూడా అనేక బాధలను తొలగిస్తుంది. ఈ విధంగా పరిమితుల సడలింపులు వినియోగదారులకు, ప్రభుత్వానికి, బ్యాంకులకు, అంతర్జాతీయ సంబంధాలకు, అన్ని రంగాల అభివృద్ధికి ఒక దిక్సూచి అవుతాయి. దీనివల్ల భారత రూపాయి ,దానితో పాటు ఆర్థిక వ్యవస్థ కూడా బలపడతాయి.

# చారిత్రక అన్యాయాల నుండి రాజ్యాంగ పరిష్కారాల వైపు బీసీ రిజర్వేషన్లు





డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496.


■ గత అన్యాయాలను సరిదిద్దే తీరుగా ప్రణాళికలుండాలి ■ రాజ్యాంగపరమైన పరిష్కార మార్గాలను విశ్లేషించడం అత్యవసరం ■ తెలంగాణ జనాభాలో 50 శాతం బిసీలున్నారంటున్న కులగణన సర్వేలు ■ విద్య, ఉద్యోఆలతో పాటు మరియు రాజకీయ ప్రాతినిధ్యంలో న్యాయమైన అవకాశాలుండాలి ■ నీతి, నిజాయితీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగులు వేస్తేనా ఆ పార్టీకి మనుగడ ■ చిత్తశుద్ధి తో వ్యవహరించకుంటే కమలం పార్టీని బొంద పెట్టడం ఖాయం

తెలంగాణలో బీసీ (వెనుకబడిన తరగతులు) రిజర్వేషన్ల అంశం రాజకీయ, సామాజిక చర్చలలో కేంద్ర బిందువుగా మారింది. చారిత్రకంగా బీసీలకు రిజర్వేషన్లలో జరిగిన అన్యాయాలు, రాజకీయ పార్టీల ఉద్దేశ్యాలు, బీసీ మేధావుల అభిప్రాయాలు, అలాగే రాజ్యాంగపరమైన పరిష్కార మార్గాలను విశ్లేషించడం ఈ సమస్యను అర్థం చేసుకోవడానికి కీలకం. .

**చారిత్రక అన్యాయాలు: బీసీల హక్కుల సంక్షోభం:** భారత రాజ్యాంగం సామా జిక న్యాయాన్ని సాధించడానికి రిజర్వేషన్ల ద్వారా వెనుకబడిన తరగతులకు అవకాశాలను కల్పించినప్పటికీ, బీసీలకు రిజర్వేషన్ల అమలులో చారిత్రకంగా అనేక అన్యాయాలు జరిగాయి. మండల్ కమిషన్ (1980) బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సిఫారసు చేసినప్పటికీ, దీని అమలు 1990ల వరకు ఆలస్యమైంది. తెలంగాణలో, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 29 శాతం వరకు మాత్రమే ఉన్నాయి, అయితే బీసీ జనాభా సుమారు 50 శాతం ఉందని కులగణన సర్వేలు సూచిస్తున్నాయి. ఈ అసమానతలు బీసీలకు విద్య, ఉద్యోగ, మరియు రాజకీయ ప్రాతినిధ్యంలో న్యాయమైన అవకాశాలు లభించకపోవడానికి దారితీసింది. గతంలో, నీలం సంజీవరెడ్డి, ఎన్టీఆర్ ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లను పెంచడానికి ప్రయత్నించినప్పుడు, ఆ ఆర్డినెన్సు హైకోర్టులు కొట్టివేశాయి. ఎందుకంటే అవి సుప్రీంకోర్టు యొక్క "ట్రిపుల్ టెస్ట్" (డెడికేటెడ్ కమిషన్, గణాంక సేకరణ, 50 శాతం రిజర్వేషన్ పరిమితి)ను అనుసరించలేదు. ఈ చారిత్రక వైఫల్యాలు బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో రాజకీయ ధృఢ సంకల్పం చట్టపరమైన పరిజ్ఞా లేకపోవడాన్ని సూచిస్తాయి.

**కాంగ్రెస్ ఉద్దేశ్యాలు: నిజాయితీనా లేక రాజకీయ లబ్ధి కోసమా:** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొంది. కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీ మేరకు, కాంగ్రెస్ కులగణన సర్వేను నిర్వహించి, బీసీ కమిషన్ను నియమిం చి, రెండు బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఈ బిల్లులు గవర్నర్ మరియు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్నాయి. కాంగ్రెస్ కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను కలవడం ద్వారా చర్చలు జరుపుతోంది. అయితే, కాంగ్రెస్ ఉద్దేశ్యాలపై విమర్శలు లేక పోలేదు. బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ఆర్డినెన్సు "భ్రమలు కల్పించే" చర్యగా విమర్శించారు. ఎందుకంటే ఇది చట్టబద్ధత లేకుండా కోర్టులో నిలవదని వారు వాదిస్తున్నారు. కాంగ్రెస్ ఈ హామీని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగిస్తుందని, న్యాయపరమైన సవాళ్లను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శకులు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు,సమగ్ర కుటుంబ సర్వే డేటా యొక్క చట్టబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తాయి. అలాగే ఈ సర్వే యొక్క ఓనర్షిప్ను ఎవరూ స్వీకరించలేదని బీఆర్ఎస్ నేత కేటీఆర్ విమర్శించారు.

**బీజేపీ ధోరణి: అడ్డంకులా లేక రాజకీయ వ్యూహంమా?:** బీజేపీ బీసీ రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన వైఖరిని ప్రదర్శించలేదనే విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో బీజేపీ నేతలు, 42 శాతం రిజర్వేషన్ బిల్లులను 9వ షెడ్యూల్లో చేర్చడం సాధ్యం కాదని వాదిస్తున్నారు. ఎందుకంటే ఇది సుప్రీం కోర్టు యొక్క 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఉల్లంఘిస్తుంది అని చెపుతున్నారు. కాంగ్రెస్ నేతలు బీజేపీని "ముస్లిం రిజర్వేషన్ల" సాకుతో బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో ముస్లిం బీసీలకు రిజర్వేషన్లు అమలవుతున్నప్పటికీ, తెలంగాణలో వ్యతిరేకత చూపడం వివాదాస్పదంగా మారింది. అయితే, బీజేపీ యొక్క 2024 మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల కోసం 50 శాతం రిజర్వేషన్ పరిమితిని పెంచడా నికి రాజ్యాంగ సవరణ చేస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీ బీసీలకు న్యాయం చేసే ఉద్దేశ్యాన్ని సూచిస్తుంది. కానీ, తెలంగాణలో బీజేపీ నేతల వ్యతిరేక ధోరణి రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కాంగ్రెస్ను రాజకీయంగా ఇరుకున పెట్టడానికి. ఇలా ద్వంద్వ వైఖరిని అనుసరిస్తున్నారు అనే అభియోగం ఉంది.

**బీసీ మేధావుల అభిప్రాయాలు: ఐకమత్యం - ఉద్యమం:** బీసీ మేధావులు రిజర్వేషన్ల పెంపును గట్టిగా సమర్థిస్తున్నారు. కానీ, చట్టబద్ధమైన మరియు గణాంక ఆధారిత విధానం అవసరమని నొక్కి చెప్పారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును చేర్చాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే సాధారణ ఆర్డినెన్సు కోర్టులో నిలబడవని ఆయన స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ అవసరమని, క్రీమీ లేయర్ నిబంధనను రద్దు చేయాలని వాదించారు. ఐఏఎస్ అధికారి నరహరి, సుప్రీంకోర్టు యొక్క ట్రిపుల్ టెస్ను అనుసరించి, కులగణన గణాంకాలను బహిర్గతం చేయాలని సూచించారు. బీసీ సంఘాలు కూడా రాజకీయ ఐక్యత మరియు ఉద్యమం ద్వారా రిజర్వేషన్లను సాధించాలని పిలుపునిచ్చాయి. కాంగ్రెస్ అలాగే బీజేపీ రాజకీయ లబ్ధి కోసం ఈ అంశాన్ని ఉపయోగిస్తున్నాయని, బీసీలు సంఘటితంగా ఒత్తిడి తీసుకొచ్చినప్పుడే న్యాయం జరుగుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

**రాజ్యాంగపరమైన పరిష్కార మార్గాలు: హేతుబద్ధ విధానం:** బీసీ రిజర్వేషన్ల అమ లు కోసం రాజ్యాంగపరమైన అలాగే గణాంక సహిత విధానం అత్యవసరం. ఈ క్రింది పరిష్కార మార్గాలు సమస్యను సమగ్రంగా పరిష్కరించగలవు:

**1.సుప్రీంకోర్టు ట్రిపుల్ టెస్ట్ అనుసరణ** సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ను అనుసరించడం అవసరం. ఇందులో డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు, కులగణన ద్వారా గణాంకాల సేకరణ, అలాగే 50 శాతం రిజర్వేషన్ పరిమితిని గౌరవించాలి. తెలంగాణలో జరిగిన కులగణన సర్వే డేటాను కులాల వారీగా బహిర్గతం చేయడం ద్వారా పారదర్శకతను నిర్ధారించాలి.

**2.రాజ్యాంగ సవరణ:** 50 శాతం రిజర్వేషన్ పరిమితిని దాటడానికి, తమిళనాడు మాదిరిగా 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును చేర్చాలి. ఇది చట్టబద్ధమైన రక్షణను అందిస్తుంది. అలాగే కోర్టు సవాళ్లను తట్టుకుంటుంది.

**3.అఖిలపక్ష సమావేశం:** రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి, బీసీ సంఘాలు, మేధావులు, న్యాయ నిపుణులతో చర్చించాలి. ఈ సమావేశం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి రాజ్యాంగ సవరణకు ఏకాభిప్రాయం కుదర్చాలి.

**4. బీసీ సంఘటన:** బీసీలు రాజకీయంగా సంఘటితం కావడం ద్వారా, రాజకీయ పార్టీలను తమ హామీలను నెరవేర్చేలా ఒత్తిడి చేయాలి. జాతీయ స్థాయిలో కులగణనను సమర్థంగా నిర్వహించడం ద్వారా బీసీల జనాభా అలాగే వారి ఆర్థిక స్థితిని స్పష్టంగా గుర్తించవచ్చు.

**5.క్రీమీ లేయర్ రద్దు:** బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను అమలు చేయడానికి, క్రీమీ లేయర్ నిబంధనను రద్దు చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య సూచించారు. ఇది బీసీలకు సామాజిక అభివృద్ధిని సులభతరం చేస్తుంది.

**గణాంక ఆధారాలు: సమస్య యొక్క లోతు :** తెలంగాణలో బీసీ జనాభా సుమారు 50 శాతం ఉంటుందని కులగణన సర్వేలు సూచిస్తున్నాయి. కానీ, ప్రస్తుతం వారికి 29 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలవుతున్నాయి. బీఆర్ఎస్ పాలనలో, బీసీ రిజర్వేషన్లు 33 శాతం నుండి 23 శాతానికి తగ్గించబడ్డాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ అసమానతలు బీసీలకు రాజకీయ, విద్య, మరియు ఉద్యోగ అవకాశాలలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడానికి దారితీసింది. ఉదాహరణకు, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ ఇచ్చినప్పటికీ, చట్టపరమైన అడ్డంకుల కారణంగా ఇది ఇంకా అమలు కాలేదు.

**ఎవరి వాదన సరైనది? :** కాంగ్రెస్ యొక్క కులగణన సర్వే అలాగే 42 శాతం రిజర్వేషన్ హామీ బీసీల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఒక అడుగు ముందుకు వేసింది. కానీ, దీని అమలులో చట్టపరమైన లోపాలు ఉన్నాయి. బీజేపీ యొక్క రాజ్యాంగ సవరణ హామీ ఆశాజనకంగా ఉన్నప్పటికీ, తెలంగాణలో వారి వ్యతిరేక ధోరణి విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తుంది. బీసీ మేధావులు రెండు పార్టీల రాజకీయ లబ్ధిని విమర్శిస్తూ, చట్టబద్ధమైన మరియు గణాంక ఆధారిత విధానాన్ని సమర్థిస్తున్నారు. కాబట్టి, బీసీ మేధావుల వాదనలు హేతుబద్ధమైనవి మరియు రాజ్యాంగపరమైన ఆధారాలతో కూడినవి అని చెప్పవచ్చు.

చివరిగా... బీసీ రిజర్వేషన్ల సమస్య తెలంగాణలో సామాజిక న్యాయం మరియు రాజకీయ ధృఢ సంకల్పం యొక్క లిట్మస్ టెస్టా మారింది. చారిత్రక అన్యాయాలను సరిదిద్దడానికి, కాంగ్రెస్ మరియు బీజేపీలు రాజకీయ లబ్ధి కంటే చట్టబద్ధమైన పరిష్కారాలపై దృష్టి పెట్టాలి. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించడం, రాజ్యాంగ సవరణ, అలాగే బీసీ సంఘటన ద్వారా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడం సాధ్యమవుతుంది. బీసీల ఆకాంక్షలను నెరవేర్చడం ద్వారా, తెలంగాణ సామాజిక న్యాయానికి ఒక రోల్ మోడల్గా నిలవగలదు.

# ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ 'పేడే సేల్' ప్రకటించింది

హైదరాబాద్, 28 జూలై 2025: ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తన సాంప్రదాయ 'పేడే సేల్'ను ప్రారంభించింది. ఈ సేల్‌లో 1 ఆగస్టు 2025 వరకు చేసిన బుకింగ్‌లపై 15% వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఆఫర్ 31 మార్చి 2026 వరకు ప్రయాణం చేసే టికెట్లపై వర్తిస్తుంది. సేల్‌లో భాగంగా, లాగిన్ అయిన సభ్యులకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వెబ్‌సైట్ మరియు మొబైల్ యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేయవచ్చు. 29 జూలై 2025 నుంచి ఈ డిస్కౌంటెడ్ టారిఫ్ లను ఇతర ప్రధాన బుకింగ్ ఛానల్స్‌లో కూడా అందుబాటులో ఉంచారు. ఈ ఆఫర్‌లో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ 'ఎక్స్‌ప్రెస్ లైట్' టికెట్లపై కన్వీనియెన్స్ ఫీజులను కూడా మాఫీ చేసింది. ఎక్స్‌ప్రెస్ లైట్ అనేది బరువు చెల్లింపుతో కూడుకున్న బడ్జెట్ ఫేర్. ఇందులో కేబిన్ బ్యాగేజ్ 3 కిలోల వరకు ముందుగానే ఫ్రీగా బుక్ చేసుకోవచ్చు. అలాగే, 15 కిలోల చెక్-ఇన్ బ్యాగేజీను దేశీయ రైట్లపై రూ.1,000కు, అంతర్జాతీయ రైట్లపై 20 కిలోల బ్యాగేజీను రూ.1,300కు చెల్లించవచ్చు. లాయల్టీ సభ్యులు ఎక్స్‌ప్రెస్ బిజ్ టికెట్లపై 25% రాయితీ, అన్ని సీట్లు ఎంపికపై 20% డిస్కౌంట్, అలాగే 'గౌర్మైర్' హాట్ మీల్స్ పై ప్రత్యేక రాయితీలు పొందవచ్చు. ఎక్స్‌ప్రెస్ బిజ్ అనేది వ్యాపార తరగతి సరసమైన సౌకర్యాలతో కూడిన టికెట్, ఇది 40 కొత్త బోయింగ్ 737-8 విమానాల్లో అందుబాటులో ఉంది. మరియు, విద్యార్థులు, వృద్ధులు, సైనికులు మరియు వారి ఆధీనస్థుల కోసం ప్రత్యేక తగ్గింపులు, సౌకర్యాలు కొనసాగుతున్నాయి. టాటా సంస్థకు చెందిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఇండియా సహాయక సంస్థగా 500కి పైగా రోజువారీ విమానాలు, 38 దేశీయ, 17 అంతర్జాతీయ విమానాశ్రయాలను కలుపుతూ 116 విమానాల ఫ్లీట్‌ను నిర్వహిస్తోంది. "ఫ్లై యాస్ యు ఆర్" అనే మంత్రంతో, ప్రయాణికులకు సౌకర్యవంతమైన, వ్యక్తిగతీకరించిన అనుభవాలను అందిస్తుంది.

## నాడీ వైవిధ్యంపై అవగాహనకు "తన్వి ద గ్రేట్" ప్రదర్శన



హైదరాబాద్‌లో టాటా పవర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాడీ పరంగా వైవిధ్యత కలిగిన వ్యక్తుల పట్ల అవగాహన పెంచేందుకు "తన్వి ద గ్రేట్" చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి 350 మందికిపైగా హాజరయ్యారు, అందులో 150 మందికిపైగా న్యూరోడైవర్స్ వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు, నిపుణులు, ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. పే ఆటిజమ్ సెన్సరీ ఎక్స్‌పీరియన్స్ జోన్ ద్వారా వారు ప్రపంచాన్ని నాడీ వైవిధ్య దృష్టితో అర్థం చేసుకునే అవకాశం పొందారు. టాటా పవర్ తమ పే ఆటిజమ్ కార్యక్రమం ద్వారా నాడీ వైవిధ్యాన్ని ప్రధాన ధ్యేయంగా చేసుకొని సామాజిక సమానత్వం కోసం పాటుపడుతోంది. ఈ సందర్భంగా సిహెచ్‌ఆర్‌ఓ హిమాల్ తివారీ మాట్లాడుతూ, ప్రతి మనసు ముఖ్యమని, ఆటిజం వంటి నాడీ వైవిధ్యాలు ఉన్నవారి ప్రత్యేకతను వేడుక జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్ ఈ కథ తన మేనకోడలు తన్వి నుంచి ప్రేరణ పొందిందని, ఇది సమాజంలో మార్పుకు బలమైన ఉపకరణంగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రదర్శనతో పాటు హైదరాబాద్ మరియు ఇతర నగరాల్లో కూడా ట్రైనింగ్‌లు ఏర్పాటు చేయగా, వివిధ ఎన్జీఓలు, విద్యావేత్తలు, సంరక్షకులు పాల్గొన్నారు. "తన్వి ద గ్రేట్" కథనం సమాజంలో అంగీకారం, చేరిక, అర్థతపై చర్చను రేకెత్తించడంతో పాటు ఆటిజం వంటి సమస్యల పట్ల సానుభూతిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. టాటా పవర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఇప్పటికే వేల కుటుంబాలను ప్రభావితం చేస్తోంది.

## వండర్‌చెఫ్ ప్రారంభించిన ప్రపంచపు తొలి ఆటోమేటిక్ చాయ్ మేకర్



ప్రఖ్యాత చెఫ్ సంజీవ్ కపూర్ స్థాపించిన వండర్‌చెఫ్, కోల్కతాలో ప్రపంచపు మొట్టమొదటి ఆటోమేటిక్ చాయ్ మేకర్ చాయ్ మాజిక్ ను ఆవిష్కరించింది. భారతీయ చాయ్ ప్రేమను గౌరవిస్తూ రూపొందించిన ఈ మిషన్‌తో మసాలా చాయ్, అల్లం చాయ్, కాశ్మీరీ కహ్వా వంటి రకాలను ఒక బటన్ నొక్కగానే తయారు చేయవచ్చు. ఇది పూర్తిగా ఆటోమేటెడ్ ప్రక్రియతో పనిచేస్తూ, పాలు పొంగిపోవడం, రుచి మారిపోవడం వంటి సమస్యల్ని తొలగిస్తుంది. చెఫ్ సంజీవ్ కపూర్ మాట్లాడుతూ, ఈ కొత్త చాయ్ మేకర్ భారతీయ సంప్రదాయాన్ని ఆధునిక సాంకేతికతతో కలిపి ప్రతి ఇంట్లో చాయ్ తయారీని సులభతరం చేస్తుందని చెప్పారు. ఏ రకమైన దినుసులు వేసినా, రుచి, పరిమాణం లో మారకుండా ఒకే విధంగా ప్రతిసారి రుచికరమైన చాయ్ తయారు చేస్తుందని చెప్పారు. వండర్‌చెఫ్ సీఈఓ రవి సక్సేనా చాయ్ మాజిక్‌ను ప్రతి ఇంటి అవసరాలకు అనుగుణంగా రూపకల్పన చేసినట్టు తెలిపారు. టీ దినుసులు, పాలు ఒకే కంటైనర్‌లో వేసి, బటన్ నొక్కితే సరిపోతుందన్నారు. దీని ధర రూ.4,900గా నిర్ణయించబడిన ఈ ఉత్పత్తి త్వరలోనే వండర్‌చెఫ్ అధికారిక వెబ్‌సైట్ మరియు ప్రముఖ రిటైల్ అవుట్‌లెట్లలో అందుబాటులోకి రానుంది.

## ఎస్‌బీఐ లైఫ్ ప్రారంభించిన విడియేషన్‌ఎక్స్ 2.0 హైదరాబాదులో



ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తన ప్రతిష్ఠాత్మకమైన విద్యార్థి కార్యక్రమం విడియేషన్‌ఎక్స్ 2.0ను ప్రారంభించింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న టాప్ 100 బిజినెస్ పాఠశాలల విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని, జీవిత బీమా రంగంలో ఉన్న వాస్తవ సమస్యలకు విద్యార్థులు పరిష్కారాలను అందించేందుకు ఓ వేదికగా నిలుస్తోంది. జూలై 27న ఈ కార్యక్రమం భాగంగా హైదరాబాదులోని ఐసిఎఫ్ఎఐ బిజినెస్ స్కూల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా 25,000 మందికిపైగా విద్యార్థులు పాల్గొనడం ద్వారా "2047 నాటికి ప్రతి ఒక్కరికీ బీమా" అనే లక్ష్యాన్ని చేరుకునేందుకు నూతన ఆలోచనలు, సాంకేతిక పరిష్కారాలు అందించడమే లక్ష్యం. సంస్థలోని ఉన్నతాధికారులు విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి ఆలోచనలు తెలుసుకున్నారు. ఇతర ప్రముఖ బిజినెస్ స్కూల్స్‌లో కూడా ఈ డ్రైవ్ కొనసాగనుంది. ఎస్‌బీఐ లైఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ, భారత్‌లో బీమా చొప్పింపు ఇంకా 4% కంటే తక్కువగా ఉన్న నేపథ్యంలో, యువత ఆవిష్కరించే వినూత్న ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత పరిష్కారాలే భవిష్యత్ బీమా రంగాన్ని ముందుకు నడిపిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు వాస్తవ ప్రపంచంలో భాగస్వామ్యయ్యే అవకాశాన్ని కల్పించడమే కాకుండా, బీమా రంగంపై అవగాహన, నమ్మకం పెంచడంలోనూ కీలక పాత్ర పోషించనుంది.

## టీసీఐ కంపెనీకి క్యూ1 ఫలితాల్లో బలమైన వృద్ధి

భారతదేశంలో ప్రముఖ సమగ్ర లాజిస్టిక్స్ మరియు సరఫరా గొలుసు సేవల సంస్థ అయిన ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (టీసీఐ) జూన్ 30, 2025తో ముగిసిన తొలి త్రైమాసికానికి (క్యూ1 ఆర్థిక సంవత్సరం 2026) తన ఆర్థిక ఫలితాలను వెల్లడించింది. ఈ త్రైమాసికంలో టీసీఐ ₹11,506 మిలియన్ రూపాయల కన్సాలిడేటెడ్ ఆదాయాన్ని నమోదు చేసింది, ఇది గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే 9% వృద్ధిని సూచిస్తుంది. అదే సమయంలో, లాభం పన్ను తరువాత 17% పెరిగి ₹1,072 మిలియన్లకు చేరుకుంది. ఈ వృద్ధికి ప్రధానంగా కంపెనీ యొక్క మల్టీమోడల్ సేవలు, గిడ్డంగుల నిర్వహణ, 3పిఎల్ మరియు కోల్డ్ చెయిన్ విభాగాలలో సుస్థిర వృద్ధి కారణమని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వినీత్ అగర్వాల్ తెలిపారు. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్రణాళిక అనుసరణ, పునరుత్పాదక ఇంధనాల వినియోగం వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టడం టీసీఐని మార్కెట్లో ఆధునిక లాజిస్టిక్స్ అవసరాలను తీర్చగల స్థానంలో నిలిపింది. ఇంటిగ్రేటెడ్ సేవల రూపకల్పన, కస్టమర్ కేంద్రిత దృక్పథం, మరియు దేశవ్యాప్తంగా తయారీ రంగంలో పెరుగుతున్న అవకాశాలు టీసీఐను ఎదుగుదలకు తోడ్పడుతున్నాయని సంస్థ పేర్కొంది. రాబోయే త్రైమాసికాల్లో కూడా బలమైన ఆర్డర్ లైన్ కనిపిస్తుందని, వినూత్న, భాగస్వాములు, స్థిరత మరియు కార్యనిర్వహణ పరంగా ఉత్తమతను కలిగిన సేవల ద్వారా విలువను అందిస్తామని కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. తయారీ రంగం పునరుజ్జీవనం, ముఖ్యంగా రసాయనాలు, ఇంజనీరింగ్ మరియు వినియోగ వస్తువులలో, నమ్మకమైన, స్కేలబుల్ మరియు స్థిరమైన లాజిస్టిక్స్ పరిష్కారాల డిమాండ్‌ను సానుకూలంగా ప్రభావితం చేసింది. మల్టీమోడల్ మౌలిక సదుపాయాలు, నైపుణ్యం పెంచడం, ఏఐ ఆధారిత ఎస్‌ఓపీలు మరియు గ్రీన్ లాజిస్టిక్స్‌లో టీసీఐ యొక్క నిరంతర పెట్టుబడులు భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న లాజిస్టిక్స్ అవసరాల స్థాయికి అనుగుణంగా వివిధ్య సరఫరా గొలుసు పరిష్కారాలను అందించడానికి మాకు మంచి స్థానాన్ని ఇచ్చాయి.

# నష్టాల్లో ముగిసిన మార్కెట్లు



ముంబయి: దేశీయ మార్కెట్లు సోమవారం నష్టాలను మూటగట్టుకున్నాయి. భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి, కీలక రంగాల షేర్లలో అమ్మకాలను మార్కెట్లను కుదిపేశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, రియల్టీ రంగ సూచీలు నష్టపోవడం సూచీలను కిందకు పడేసింది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 570 పాయింట్లకు పైగా నష్టపోయింది. నిఫ్టీ 24,700 మార్క్‌ను కోల్పోయింది. సోమవారం ఉదయం 81,299.97 వద్ద స్వల్ప నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్ తొలుత కాస్త కోలుకున్నట్లు కన్పించింది. కానీ, మధ్యాహ్నం తర్వాత మరింత పతనమైన సూచీ.. ఇంట్రాడేలో 80,776.44 వద్ద కనిష్ఠానికి పడిపోయింది. చివరకు 572.07 పాయింట్లు కిందకు వెళ్లి 80,891.02 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ ) కూడా 156.10 పాయింట్లు నష్టపోయి 24,680.90 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు తగ్గి 86.66గా ముగిసింది. ఫార్మా మినహా అన్ని రంగాల సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. రియల్టీ సూచీ ఏకంగా 4 శాతం పతనమైంది. మీడియా సూచీ దాదాపు 3శాతం, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, లోహ, టెలికాం రంగ సూచీలు 1-1.5 శాతం మేర పడిపోయాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, సిప్లా, హీరో మోటార్స్, ఎస్‌బీఐ లైఫ్, హిందుస్థాన్ యూనిలివర్ షేర్లు రాణించగా.. కొటక్ మహీంద్రా బ్యాంక్, విప్రో, బజాజ్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్‌బ్యాంక్ షేర్లు కుదేలయ్యాయి. త్రైమాసిక ఫలితాల ఎఫెక్ట్‌తో కొటక్ మహీంద్రా షేర్లు దాదాపు 7.34శాతం పతనమయ్యాయి. టీసీఎస్ షేర్లు 1.59శాతం కుంగాయి.

# వీటీ మార్కెట్స్ ఆసియాలో అభివృద్ధిని పురోగమింపజేస్తోంది

### న్యూకాసిల్ యునైటెడ్‌తో భాగస్వామ్యంతో కొత్త సిఎస్ఆర్ కార్యక్రమాలు ప్రారంభం

జూలై 28, 2025, భారత్: ప్రీమియర్ లీగ్ క్లబ్ న్యూకాసిల్ యునైటెడ్‌తో భాగస్వామ్యంలో, వీటీ మార్కెట్స్ ఆసియాలోని సమాజాల్లో సానుకూల మార్పు కోసం 'ఫుట్‌బాల్ శక్తిని' ఉపయోగిస్తోంది. దాని 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, వీటీ మార్కెట్స్ దక్షిణాసియాలోని పాఠశాలలకు 1,000 న్యూకాసిల్ యునైటెడ్ బ్రాండెడ్ ఫుట్‌బాల్స్‌ను విరాళంగా ఇవ్వాలని నిశ్చయించింది. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాల పిల్లలకు క్రీడను ఆస్వాదించే అవకాశాలను కల్పించడమే కాక, ఆసియాలో బ్రాండ్ ఉనికిని బలపర్చడమే లక్ష్యంగా ఉంది. అలాగే, న్యూకాసిల్ యునైటెడ్ ఫౌండేషన్‌కు 20,000 విరాళంగా ఇచ్చింది. ఇది క్లబ్ కరబావ్ కప్ విజయం మరియు యుఇఎఫ్ఎ చాంపియన్స్ లీగ్‌కి తిరిగి ప్రవేశించడాన్ని పురస్కరించుకుని ఇవ్వబడింది. ఈ విరాళం, సంఘాన్ని, విద్యను, ఆరోగ్యాన్ని మరియు క్రీడలను కలిపే కార్యక్రమాల ద్వారా ప్రజలను ప్రేరేపించే ఫౌండేషన్ లక్ష్యానికి మద్దతు ఇస్తుంది. వీటీ మార్కెట్స్ సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కార్యక్రమాలు వ్యూహాత్మక భాగస్వామ్యాలు మరియు పెట్టుబళ్ల ద్వారా అభివృద్ధిని నడిపించేలా రూపొందించబడ్డాయి. ఇది ఆసియాలో తన ఉనికిని విస్తరించడమే కాక, ఆ ప్రాంతంలో ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేలా ఉద్దేశించబడింది. ఇటువంటి కార్యక్రమాలను లాటిన్ అమెరికాలోనూ ప్రారంభించేందుకు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.



వీటీ మార్కెట్స్ ప్రత్యేకంగా నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో న్యూకాసిల్ యునైటెడ్ ప్రథమ బృంద ఆటగాళ్లు సాండ్రో టొనాలి, జాకబ్ మర్ఫీ, డాన్ బర్న్ విలియమ్ ఒసులా పాల్గొన్నారు. క్లబ్ లెజెండ్ షోలా అమీబీ కూడా అభిమానులతో ప్రత్యేకంగా మమేకమయ్యారు. మాగ్పీస్ జట్టు 1996 తర్వాత తొలిసారిగా సింగపూర్‌లో ఆడేందుకు వచ్చి, సింగపూర్ ఫెస్టివల్ ఆఫ్ ఫుట్‌బాల్‌లో లివర్‌పూల్‌ను ఎదుర్కొంటోంది. సింగపూర్‌లో జరిగిన ప్రత్యేక క్యుయంట్ ఈవెంట్‌లో, న్యూకాసిల్ ఆటగాడు మరియు ఫౌండేషన్ అంబాసడర్ డాన్ బర్న్ మాట్లాడుతూ-"ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మా అభిమానులే ఈ క్లబ్‌కు ప్రాణం. సింగపూర్‌లో అందరి నుండి వచ్చిన మద్దతు అద్భుతంగా ఉంది. అందుకే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రత్యేకం. మా జీవితాలను ఫుట్‌బాల్ ఎలా మార్చిందో మాకు తెలుసు. వీటీ మార్కెట్స్ యువతకు మద్దతు ఇచ్చి, సమాజాలకు సహాయం చేయడం గర్వకారణం. న్యూకాసిల్‌లోనూ, ఆసియాలోనూ ఇది గొప్ప మార్పుకు దోహదపడుతుంది."అని అన్నారు. వీటీ మార్కెట్స్ ఇటీవలే న్యూకాసిల్ యునైటెడ్ అధికారిక ఫైనాన్షియల్ ట్రేడింగ్ పార్టనర్‌గా తొలి ఏడాదిని ఘనంగా ముగించింది. 2024/25 ప్రీమియర్ లీగ్ చివరి మ్యాచ్ కోసం ఎస్‌టి జేమ్స్ పార్క్ ను సందర్శించింది. ఈ సీజన్‌లో ఎఫ్ఏ కప్ జట్టు 70 ఏళ్లలో తొలిసారి దేశీయ ట్రోఫీ గెలిచి, వెంటనే యుఇఎఫ్ఎ చాంపియన్స్ లీగ్‌కి అర్హత పొందింది. ఈ సంవత్సరం వీటీ మార్కెట్స్ కు కూడా ప్రత్యేకమే, ఎందుకంటే ఇది గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో తన ప్రయాణంలో పదవ సంవత్సరంలోకి ప్రవేశించింది. గత దశాబ్దంలో సంస్థ అనేక భాగస్వామ్యాల ద్వారా అభివృద్ధిని నడిపి, పరిశ్రమపై మన్నికైన ప్రభావాన్ని చూపింది. వీటీ మార్కెట్స్ గ్లోబల్ బ్రాండ్ %ం% పికార్ లీడ్ డాండెలిన్ కోహ్ మాట్లాడుతూ "వీటీ మార్కెట్స్ లో మేము నమ్మేది వృద్ధి కేవలం గణాంకాల విషయమని కాదు. మా సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా మేము ప్రేరణనిచ్చేలా, సాధికారత కల్పించేలా మరియు సమృద్ధిని నడిపించేలా కృషి చేస్తున్నాం. న్యూకాసిల్ యునైటెడ్‌తో భాగస్వామ్యం ద్వారా మైదానంలోనూ, మైదానం బయటనూ పాజిటివ్ మార్పు తీసుకురావడమే మా లక్ష్యం." అని అన్నారు. న్యూకాసిల్ యునైటెడ్ యుఇఎఫ్ఎ చాంపియన్స్ లీగ్‌కి తిరిగి వెళ్తుండగా, వీటీ మార్కెట్స్ ఒక నమ్మకమైన భాగస్వామిగా మద్దతు ఇస్తోంది. సింగపూర్ ఈవెంట్, అభివృద్ధి, సామాజిక బాధ్యత, మరియు సేవకు అంకితమైన రెండు సంస్థల సామాన్య దృక్పథాన్ని హైలైట్ చేసింది.

## కొటక్ యాక్టివ్ మొమెంటం ఫండ్ ప్రారంభం

కొటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (కొటక్ మ్యూచువల్ ఫండ్) తాజాగా "కొటక్ యాక్టివ్ మొమెంటం ఫండ్" అనే ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం నూతన ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) జూలై 29, 2025న ప్రారంభమై, ఆగస్టు 12, 2025న ముగుస్తుంది. ఇది ధరల కంటే ఆదాయం పెరుగుదల ఆధారంగా స్టాకులను ఎంపిక చేసే మొమెంటం మూలధన పెట్టుబడి విధానాన్ని అనుసరిస్తుంది. ఈ ఫండ్ లక్ష్యం మంచి ఫండమెంటల్స్ కలిగిన కంపెనీల్లో ఆదాయ వృద్ధి, విశ్లేషకుల అప్‌గ్రేడ్లు మరియు ఆశాజనకమైన ఫలితాల ఆధారంగా స్టాక్స్ ఎంపిక చేయడం. కంపెనీ అభివృద్ధి మరియు విక్రయ వృద్ధిని ఆధారంగా తీసుకొని అభిప్రాయాలు కలిగి ఉన్న స్టాక్‌లను కొటక్ వాటి మొమెంటంని కొటక్ స్వంతంగా రూపొందించిన మోడల్ ద్వారా అంచనా వేస్తారు. ఫండ్ మేనేజర్ రోహిత్ టాండన్ వ్యాఖ్యానిస్తూ, ఈ ఫండ్‌లో డేటా సైన్స్ మరియు పెట్టుబడి వ్యూహాన్ని కలిపి, క్రమశిక్షణతో ఆదాయ ఆధారిత మొమెంటంను పసిగట్టి పెట్టుబడి చేసే విధానాన్ని అందించనున్నారు. ఇది కేవలం ధరల ఆధారంగా తీసుకునే పెట్టుబడి కాదు, ఇది వాస్తవిక ఆదాయ వృద్ధి ఆధారంగా రూపొందించబడినది. ఈ ఫండ్ టాప్ 250 మార్కెట్ క్యాపిటలైజేషన్ కంపెనీల్లోని నాణ్యమైన 40%-%50 స్టాకులను పరిశీలిస్తుంది.

## భారత ఆర్థిక భద్రతకు కీలక ఖనిజాల ప్రాధాన్యం

ఆధునిక ఉత్పత్తి విధానాలలో కీలక ఖనిజాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. వీటి భౌతిక, రసాయనిక లక్షణాల వల్ల శక్తి వినియోగం తగ్గించవచ్చు, పరికరాలను చిన్నదిగా తయారు చేయవచ్చు మరియు ఉష్ణ నిరోధకత సాధించవచ్చు. భారత ప్రభుత్వం 30 ఖనిజాలను ఆర్థిక భద్రత కోసం కీలకంగా గుర్తించింది. వీటిలో రేర్ ఎర్త్ ఖనిజాలు ప్రముఖమైనవి. అమెరికాపై ఆధారిత రంగాలు: గత నాలుగు సంవత్సరాలలో భారత్ సగటున %ఓ%33 మిలియన్ల విలువైన రేర్ ఎర్త్ మరియు అనుబంధ సమ్మేళనాలను దిగుమతి చేసుకుంది. ఆర్థిక సంవత్సరం 25లో ఇది %ఓ%31.9 మిలియన్లకు చేరింది. భారీగా వినియోగం ఉండే రంగాల్లో ప్రాథమిక లోహాలు, ఎలక్ట్రికల్ మరియు ఆప్టికల్ పరికరాల రంగాలు ఉన్నాయి. రేర్ ఎర్త్ మాగ్నెట్‌ల వినియోగం ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, యంత్రాల తయారీ రంగాల్లో అధికంగా ఉంది చైనా విధించిన నిషేధాల వల్ల రవాణా పరికరాలు, ప్రాథమిక లోహాలు, యంత్రాలు, నిర్మాణ రంగం, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ రంగాలు ప్రభావితమవుతాయి.

## లండన్‌లో హాడర్స్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయం కొత్త శిఖరం ప్రారంభం



స్టడీ గ్రూప్ లండన్‌లో హాడర్స్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయంతో కలిసి కొత్త శిఖరం ప్రారంభించింది. ఈ శిఖరం అంతర్జాతీయ విద్యార్థులకు నైపుణ్య ఆధారిత పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తుంది. ఈ శిఖరం వ్యాపార కేంద్రాల మధ్య షుగర్ హౌస్ ఐలాండ్ వద్ద ఉండటం వల్ల విద్యార్థులకు కోర్సుల నిర్వహణ, అంతర్జాతీయ వ్యాపారం, మార్కెటింగ్ మరియు కంప్యూటింగ్ రంగాలలో ఉంటాయి. విద్యార్థులకు పరిశ్రమలతో అనుసంధానంగా ప్రాజెక్టులు, నెట్‌వర్కింగ్ అవకాశాలు, పరిశ్రమ నిపుణుల ప్రసంగాలు, మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు లభిస్తాయి.

## గ్రావటన్ మోటార్స్ మలక్‌పేటలో డీలర్‌షిప్ ప్రారంభించింది



హైదరాబాద్‌లో గ్రావటన్ మోటార్స్ తన విస్తరణలో భాగంగా మలక్‌పేటలో కొత్త డీలర్‌షిప్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ప్రారంభించారు. మలక్‌పేటలోని ఈ డీలర్‌షిప్ 600 చదరపు అడుగుల షోరూమ్, 500 చదరపు అడుగుల వర్క్‌షాప్ మరియు విడిభాగాల గోదాముని కలిగి ఉంది. దీనివల్ల కస్టమర్లకు పూర్తి సేవలు అందించేలా గ్రావటన్ మోటార్స్ ముందడుగు వేసింది. ఈ డీలర్‌షిప్ ద్వారా గ్రావటన్ యొక్క ప్రముఖ్యం పొందిన ఎలక్ట్రిక్ బైక్ "క్వాంటా" అందుబాటులో ఉంటుంది. మేడ్ ఇన్ ఇండియా ఈ బైక్ భారత రోడ్లకు అనువుగా, సరసమైన ధరలో తయారుచేయబడింది. పర్యావరణానికి అనుకూలమైన ఈ ద్విచక్ర వాహనం నగరవాసులకు మెరుగైన మొబిలిటీ పరిష్కారంగా నిలుస్తోంది. గ్రావటన్ %జజఆ% పరశురామ్ పాకా మాట్లాడుతూ ఇది కేవలం వ్యాపార విస్తరణ కాదని, వినియోగదారులతో బంధాన్ని బలోపేతం చేయడానికి తీసుకున్న చర్య అని చెప్పారు. డీలర్‌షిప్ యాజమాన్యంలోని దొడ్లెట్ వెంకట చారి మాట్లాడుతూ "క్వాంటా" ఒక బైక్ మాత్రమే కాదు, సమాజానికి ఉపయోగకరమైన స్మార్ట్ మొబిలిటీ పరిష్కారం పేర్కొన్నారు. గ్రావటన్ మోటార్స్ తన స్వదేశీ ఆవిష్కరణలకు న్యాయం చేస్తూ, సాంకేతికతను సామాన్య ప్రజలకు అందుబాటులో తీసుకురావడంలో ముందుంది. మొబిలిటీ రంగంలో శుభ్రమైన శక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, హైదరాబాద్ నగరంలోని మలక్‌పేటకు ఈ కేంద్రం మరింత ప్రాధాన్యతను ఇస్తోంది. నగరంలోని వివిధ వర్గాలకు, ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు, సులభమైన మరియు సరసమైన ఎలక్ట్రిక్ వాహనాన్ని అందించడమే లక్ష్యంగా సంస్థ పని చేస్తోంది. ఈ కార్యాచరణ నగర అభివృద్ధిలో భాగంగా వాతావరణ మార్పులపై అవగాహనను పెంచే దిశగా ఒక ముఖ్యమైన మలుపు. తాజాగా ప్రారంభించిన డీలర్‌షిప్‌తో, గ్రావటన్ స్థానిక స్థాయిలో ఉద్యోగావకాశాలను కూడా కల్పిస్తుంది. సర్వీస్ వర్క్‌షాప్, విడిభాగాల గోదాముతో పాటు ప్రొఫెషనల్ మెకానిక్స్‌కు శిక్షణ ఇచ్చి సంస్థ ప్రజలకు మెరుగైన సేవలను అందించనుంది. ఈ కేంద్రం వల్ల కేవలం వాహన విక్రయమే కాకుండా, నగరంలోని ప్రజలకు పర్యావరణ మిత్రమైన జీవనశైలి వైపు మలుపు తిరిగే అవకాశం లభిస్తుంది. ఇలాంటి కేంద్రాల ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, భారత్ యొక్క గ్రీన్ మొబిలిటీ లక్ష్యాలను చేరుకునే దిశగా గ్రావటన్ ముందుకు సాగుతోంది.

## హెపటైటిస్‌పై బోధనతో బహుళముఖీన పోరాటం అవసరం



న్యూఢిల్లీ, జూలై 28, 2025: భారతదేశంలో హెపటైటిస్-బి వలన ప్రభావితులైన వారిలో కేవలం 3% మందికే తాము రోగి అన్న అవగాహన ఉంది. చికిత్సకు అర్హత కలిగిన వారిలో 1% కన్నా తక్కువ మంది మాత్రమే మందులు తీసుకుంటున్నారు అని ఆరోగ్య మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ అన్నారు. ఆయన 'ఇల్నెస్ టు వెల్‌నెస్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్యోపన్యాసం అందించారు. ఈ సమావేశంలో ప్రబల వైద్య నిపుణులు, పాలసీ నిర్మాతలు, ప్రజారోగ్య కార్యకర్తలు పాల్గొని హెపటైటిస్ నివారణ, గుర్తింపు, చికిత్సపై చర్చించారు. బేధభావం నివారణ, సమయం మీద టీకాలు, స్థానికస్థాయిలో చికిత్స, డేటా ఆధారిత చర్యలు, సంఘ స్థాయిలో అవగాహన పెంచడం వంటి ఐదు కీలక రంగాల్లో శక్తిని పెంచే సమగ్ర కార్యాచరణ అవసరమని భూషణ్ గారు పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు పౌరసమాజం, ప్రైవేట్ రంగం, వైద్య వ్యవస్థ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. జననానంతర 24 గంటల్లో హెపటైటిస్-బి టీకా వేసే శిశువుల శాతం కేవలం 45% మాత్రమే ఉండటం అత్యంత ఆందోళనకరమైన అంశమని వైద్య నిపుణులు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యంగా పెట్టుకున్న 2030 నాటికి హెపటైటిస్ నిర్మూలన కోసం సాధారణీకరించిన టీకాలు, సమయానికి నిర్ధారణ, సమగ్రతతో కూడిన చికిత్సా విధానం, ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు దౌర్బల్యం నివారణ అత్యవసరం అని అన్నారు. ఇల్నెస్ టు వెల్‌నెస్ ఫౌండేషన్ సంఘ మండలి చైర్మన్ శ్రీ అనిల్ రాజ్‌పుత్ తన స్వాగత ప్రసంగంలో, "మన గౌరవనీయ ప్రధానమంత్రి దార్శనిక నాయకత్వంలో, ప్రభుత్వం హెపటైటిస్ వంటి వ్యాధులను ఎదుర్కోవడానికి అనేక ప్రభావవంతమైన కార్యక్రమాలను ప్రారంభించింది. స్వచ్ఛ భారత్ అభియాన్, హర్ ఘర్ జల్ యోజన మరియు ఈట్ రైట్ ఇండియా వంటి కార్యక్రమాలు పరిశుభ్రతను మెరుగుపరచడంలో, స్వచ్ఛమైన తాగునీటిని నిర్ధారించడంలో.

**MUTHOOT FINCORP LTD.** | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

NELLORE DISTRICT - ALLUR: ... ATMAKUR: ... BUCHIREDDYPALEM: ... GUDUR: ... KAVALI-GNT ROAD: ... KOTA-NELLORE: ... KOVUR-NELLORE: ... MUTHUKUR-NELLORE: ... NAIDUPETA: ... NELLORE-GNT ROAD: ... NELLORE-NETAJI NAGAR: ... NELLORE-PODALAKUR: ... NELLORE-STONEHOUSEPET: ... SULLURUPET-NELLORE: ... UDAYAGIRI-NELLORE: ... VENKATAGIRI-NELLORE: ...

వేలం నిర్వహించే తేదీ 08-09-2025 ఉ.10.00 గం.లకు Nellore: First Floor, CCS Complex, 15-184, RR Street, Above Life Style Furniture, Nellore, Andhra Pradesh, 524002.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

# ఈసారి దసరా ఉత్సవాలు 11 రోజులు



**డ్యూల్‌ను విడుదల చేసిన విజయవాడ కనకదుర్గ దేవస్థానం - - ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు**

విజయవాడః దేశవ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. అమ్మవారిని ఆయా రోజుల్లో లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు. అందుకు తగ్గట్టుగా ఆలయ సిబ్బంది రెండునెలలు ముందుగానే ఏర్పాట్లు నిమగ్నం అవుతుంది. తాజాగా బెజవాడ కనకదుర్గ ఆలయంలో ఈ ఏడాది సెప్టెంబర్ 22 దసరా మహోత్సవాలు మొదలుకానున్నాయి. అక్టోబర్ రెండు వరకు కంటిన్యూ జరుగుతున్నాయి. ఈ ఏడాది 11 రోజుల పాటు ఈ మహోత్సవాలు జరగనున్నాయి. అయితే అమ్మవారికి పట్టువస్త్రాలను సెప్టెంబర్ 29న సీఎం చంద్రబాబు సమర్పించనున్నారు. ఈ విషయాన్ని ఆలయ ప్రధాన పూజారి వెల్లడించారు. సామాన్యులకు పెద్ద పీట వేస్తూ దుర్గమ్మ దర్శనం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఆలయ ఈవో శీనా నాయక్.అక్టోబర్ 2న అనగా గురువారం విజయదశమి రోజు ఉదయం మహా పూర్ణాహుతి, సాయంత్రం పవిత్ర కృష్ణ నదిలో తెప్పోత్సవం కార్యక్రమం జరగనుంది. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటామన్నారు. 11 రోజులు ప్రతి రోజు సాయంత్రం నగరోత్సవాలు నిర్వహించనున్నారు. 22న శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో దుర్గామాత భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 23న శ్రీ గాయత్రిదేవిగా, 24న శ్రీ అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు కనువిందు చేయనున్నారు. 25న శ్రీ కాత్యాయినిదేవి , 26న శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారం దర్శనం ఇవ్వనున్నారు. 27న శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి, 28న శ్రీమహా చండీదేవి 29న మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవిగా భక్తులను కనువిందు చేయనున్నారు. 30న శ్రీ దుర్గా దేవి అలంకారం, అక్టోబర్ ఒకటిన శ్రీ మహిషాసుర మర్దిగా, రెండున అనగా విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో కనువిందు చేయనున్నారు. ఈ 11 రోజులు అమ్మవారు ఆయా రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆ సమయంలో అర్చక సభలు, వేద సభలు నిర్వహిస్తారని ఈవో తెలిపారు.

# జమ్మూకశ్మీర్‌లో 'ఆపరేషన్ మహాదేవ్'

■ ముగ్గురు పహల్గాం ఉగ్రవాదుల హతం ■ దాచిగామ్ అడవుల్లో అనుమానాస్పద కమ్యునికేషన్ల జాడ ■ పసిగట్టిన సంచార జాతులు ఉగ్రవాదుల కదలిలపై భద్రతా దళాలకు సమాచారం ■ లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు గా నిర్ధారణ ■ దాడి చేసిన భద్రతా బలగాలపై ఉగ్రవాదులు కాల్పులు... ప్రతిగా సైన్యం ప్రతి కాల్పులు



**న్యూఢిల్లీ :** జమ్మూకశ్మీర్‌లో సోమవారం జరిగిన 'ఆపరేషన్ మహాదేవ్'లో పహల్గాం దాడితో సంబంధం ఉన్న ముగ్గురు ఉగ్రవాదులను సైనిక దళాలు మట్టుబెట్టాయి. ఈ విషయాన్ని సైన్యం ధ్రువీకరించినట్లు ఆల్-ఇండియా రేడియో వెబ్‌సైట్‌లో వెల్లడించింది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. ఈ ఆపరేషన్ కోసం గత కొన్ని రోజులుగా దళాలు పకడ్బందీగా ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. దాచిగామ్ అడవుల్లో రెండ్రోజుల క్రితం అనుమానాస్పద కమ్యునికేషన్లను భద్రతా దళాలు పసిగట్టాయి. దీనికి తోడు.. స్థానిక సంచార జాతుల వారు కూడా ఉగ్రవాదుల కదలిలపై భద్రతా దళాలకు సమాచారం అందించారు.
సోమవారం చాలా బృందాలను సైన్యం ఆ ప్రదేశాలకు తరలించింది. ఉదయం 11.30 గంటల సమయంలో 24 రాష్ట్రీయ రైఫిల్స్, 4 పారా కమాండోల బృందం ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించింది. ముష్కర మూక షాక్ నుంచి కోలుకొనేలోపే శరవేగంగా ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ స్థావరంలో మొత్తం ఐదు నుంచి ఏడుగురు ఉగ్రవాదులున్నట్లు సమాచారం. చిక్కటి అరణ్యంలో ఓ గొయ్యి తవ్వి దానిపై టెంట్ వేసుకొని వీరు నక్కారు. ఈ క్రమంలో గాలింపు చేపట్టిన భద్రతా దళాలకు లిద్వాస్ ప్రాంతంలో తొలిసారి ఉగ్రవాదులు భద్రతా దళాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ విషయాన్ని చినార్ కోర్ కూడా 'ఎక్స్'లో ధ్రువీకరించింది. ఇప్పటికే పహల్గాం ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన పర్వీజ్ అహ్మద్ జోథార్, బషీర్ అహ్మద్‌లను గత నెల అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

**ఆపరేషన్‌కు ఈ పేరు ఎందుకు..?**

దాచిగామ్ సమీంలోని మహాదేవ్ పర్వతం ఆధారంగా ఈ ఆపరేషన్‌కు పేరు పెట్టారు. ఎన్‌కౌంటర్ జరుగుతున్న ప్రదేశం జబర్వన్-మహాదేవ్ పర్వతాల మధ్య జరుగుతోంది. అందుకే ఈ పేరు పెట్టారు. ఈ ఆపరేషన్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు, భారత సైన్యం, సీఆర్పీఎఫ్ సంయుక్తంగా చేపట్టాయి. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోంది. మృతిచెందిన ముగ్గురూ విదేశీ ఉగ్రవాదులే.. వీరు లష్కరే తయిబాకు చెందినవారు. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో కార్డన్‌సెర్చ్ చేపట్టారు. ఘటనాస్థలంలో ఏకే-47 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న భద్రతా దళాలను నార్తర్న్ కమాండ్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ అభినందించారు. దళాలు వేగంగా స్పందించి చర్యలు తీసుకొన్నాయని ఆయన పేర్కొన్నారు.
ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడినుంచి పరారయ్యారు. అప్పటినుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. వీరిలో ఒక్కొక్కరి తలపై రూ.20లక్షల వరకు రివార్డును ఇప్పటికే ప్రకటించారు.
ఇటు పార్లమెటులో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరుగుతుండటం, అటు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో దీని గురించి గూగుల్‌లో వార్తలు ట్రెండ్ అవుతున్నాయి

# ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదు

■ మాతృభూమి రక్షణలో మన సైనికులు వీరత్వం కనిపిస్తోంది - పాక్ పీచమణిచి కాళ్లబేరానికి వచ్చేట్లు చేశాం ■ మన సైనికుల సత్తాను ప్రశ్నించడం విపక్షాలకు సరికాదు ■ భారత వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసింది ■ లోక్‌సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ :** పహల్గాం దాడిలో ప్రియమైన వారిని కోల్పోయిన బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించినట్లు రక్షణమమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. పాక్ పీచమణిచి కాళ్లబేరానికి వచ్చేట్లు చేశామని లోక్‌సభలో జరిగిన చర్చలో తేల్చిచెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా రాజకీయ, సైనిక లక్ష్యాలు నెరవేరాయని వివరించారు. యుద్ధం ప్రారంభించడం తమ లక్ష్యంకాదని తేల్చిచెప్పారు. మన దేశానికి చెందిన ఎన్ని విమానాలు కూలాయనే ప్రశ్నల నేపథ్యంలో దేశ భద్రత విషయంలో చిన్న చిన్న విషయాలకు అంత ప్రాధాన్యత ఉండదని స్పష్టంచేశారు.
మన సైనికుల సత్తాను ప్రశ్నించడం విపక్షాలకు సరికాదు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నా. ఈ ఆపరేషన్ తర్వాత పాక్ సైన్యం మనపై దాడికి దిగింది. పాక్ దాడులను మనం సమర్థంగా తిప్పికొట్టాం. పాక్పై మన సైనికులు మిసైళ్లతో విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో పాకిస్థాన్‌లోని మిసైల్ లాంచింగ్ స్టేషన్ ధ్వంసమైంది. అనంతరం పాక్ మనపై జరిపిన దాడులను భారత రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. దాయాది దేశం నుంచి వచ్చిన అన్ని రకాల దాడులను మనం సమర్థంగా అడ్డుకున్నాయిరాజ్నాథ్ సింగ్, రక్షణ శాఖ మంత్రి ఈ సందర్భంగా మంత్రి భారత వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసిందని భారత సైన్యాన్ని అభినందించారు. "మన త్రివిధ దళాలు కలిసి పాక్ దాడులను తిప్పికొట్టాయి. ఆపరేషన్ సిందూర్లో ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మన సైనికులు పాక్పై దాడులు జరిపారు. అత్యంత కచ్చితత్వంతో ఉగ్ర శిబిరాల్లోకి చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదులను హతమార్చాం. ఉగ్రవాదులపై మనం చేసిన దాడులను అనేక దేశాలు సమర్థించాయి. సరిహద్దులు దాటి వెళ్లడం ఆపరేషన్ సిందూర్ లక్ష్యం కాదు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే సంస్థలను ధ్వంసం చేయడం, ఉగ్రవాదులకు బుద్ధి చెప్పడమే మా లక్ష్యం. భారత దాడులతో ఉక్కిరిబిక్కిరైన దాయాది దేశం దాడులను వెంటనే ఆపాలని పాక్ అధికారులు విజ్ఞప్తి చేశారు" అని మంత్రి పేర్కొన్నారు.
ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సైన్యానికి మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందనలు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి బదులుగా ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనిక ఆపరేషన్ చేపట్టామన్నారు. దేశ ప్రజలను రక్షించడం మా ప్రభుత్వ బాధ్యత ఆయన అన్నారు. పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య అని అభివర్ణించారు. ఉగ్రవాదులు పర్యటకుల్ని మతం పేరు అడిగి మరీ కాల్చి చంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఆపరేషన్ సిందూర్‌కు ముందు సైనికులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సైన్యం దాడులు జరిపిందని పేర్కొన్నారు.
ఈ ఆపరేషన్లో వందకు పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపారు. మే 7 రాత్రి భారత బలగాలు తమ శక్తి, సామర్థ్యాలు చాటిచెప్పాయన్నారు. పీవోకే, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందన్నారు. మన సైనికులు ఏడు ఉగ్ర శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశాయని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ కేవలం 22 నిమిషాల్లో పూర్తి చేశారని తెలిపారు. సిందూర్ అనేది వీరత్వానికి, శౌర్యానికి ప్రతీక మంత్రి కొనియాడారు.

# ఓటర్ల సవరణపై స్టే ఇచ్చేందుకు సుప్రీంనో

## - పార్లమెంట్ వద్ద ఎంపీల నిరసన

**న్యూఢిల్లీ :** బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశంపై దాఖలైన పిటిషన్లపై ఒకేసారి నిర్ణయం తీసుకుంటామని స్పష్టంచేసింది. జులై 29న తుది విచారణ చేపడతామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం స్పష్టంచేసింది. ముసాయిదా జాబితా ప్రచురణపై మధ్యంతర స్టే ఇవ్వాలని పిటిషనర్లలో ఒకటైన స్వచ్ఛంద సంస్థ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ కోరారు.
మధ్యంతర ఉపశమనం కోసం పట్టుబట్టవద్దని గతంలో ఇచ్చిన ఆదేశాలను ధర్మాసనం గుర్తు చేసింది. ప్రస్తుతం స్టే ఇవ్వలేమని ఒకేసారి తేల్చుతామని పేర్కొంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఆధార్, ఓటర్ కార్డులను అనుమతించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఓటర్, ఆధార్, రేషన్ కార్డులను అనుమతిస్తామని తన కౌంటర్ అఫిడవిట్‌లో ఎన్నికల సంఘం అంగీకరించినట్లు ధర్మాసనం గుర్తుచేసింది. రేషన్ కార్డులను సులభంగా ఫోర్జరీ చేసే అవకాశం ఉందన్న ధర్మాసనం, ఆధార్, ఓటర్ కార్డులకు కొంత పవిత్రత, యదార్థత ఉన్నట్లు పేర్కొంది. కాబట్టి వాటిని ఓటర్ల సవరణకు అంగీకరించాలని సూచించింది.

**ఇండియా కూటమి నేతల నిరసన**

మరోవైపు, బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఇండియా బ్లాక్ పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. అందులో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకురాలు సోనియా గాంధీతో సహా ఇండియా బ్లాక్ పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు పాల్గొన్నారు. 'ప్రజాస్వామ్యంపై దాడి' అంటూ రాసి ఉన్న బ్యానర్ పట్టుకుని నినాదాలు చేశారు.
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఆపండి ' ప్లకార్డులతో కాంగ్రెస్, డీఎంకె, టీఎంసీ, సమాజ్ వాదీ పార్టీ, ఆర్జేడీ, వామపక్ష పార్టీలతో సహా ఇండియా కూటమిలోని అనేక మంది ఎంపీలు నిరసనలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఖర్గే సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు.



"పార్లమెంటులో ఇండియా కూటమి ప్రజల హక్కుల కోసం స్వరాన్ని పెంచుతూనే ఉంటుంది. వారి ఓటింగ్ హక్కుల బలహీనమైన విభాగాలను క్రమపద్ధతిలో కోల్పోవడానికి దేశవ్యాప్తంగా %యా×=%ను అమలు చేయడం సహించదు! రాజ్యాంగంలో ఆధిపత్యం చెలాయించడానికి ఆర్ ఎస్ ఎస్ - బిజెపి ఆలోచనలను మేం అనుమతించం" అని తెలిపారు.

# పాక్ పన్నాగాలను సాగనివ్వకూడదు

**లోక్ సభలో కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్**



దిల్లీ: పాక్ కుట్రలను సాగనివ్వకూడదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై అనేక సందేహాలు ఉన్నాయని అయితే ప్రభుత్వం వీటికి సమాధానం చెప్పాలని కోరారు. ఆపరేషన్ సిందూర్‌పై రాజ్‌నాథ్ అనేక విషయాలు చెప్పారన్న ఆయన.. పహల్గాంకు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో చెప్పలేదన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా గౌరవ్ గొగోయ్ మాట్లాడారు. " పహల్గాంకు ఉగ్రవాదులు వచ్చి ఎలా దాడి చేయగలిగారో రాజ్‌నాథ్ చెప్పలేదు. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు మేం తప్పకుండా కొన్ని ప్రశ్నలు అడుగుతాం. ప్రభుత్వం వాటికి కచ్చితంగా సమాధానం చెప్పాలి. భారతీయులు ఏకతాటిపై ఉండి పాకిస్థాన్ దురుద్దేశాలను సాగనివ్వకూడదు. ఉగ్రవాదులు పారిపోయేలా మనం చేశామా? లేదా? అన్నది చెప్పాలి. ఉగ్రదాడిలో చనిపోయిన వ్యక్తి భార్య తన ఆవేదన వెళ్లగక్కారు. తన భర్త మృతదేహంపై రాజకీయాలు కోరుకోవట్లేదని ఆమె చెప్పారు. మన సమాజం విభేదాలతో విచ్ఛిన్నం కావాలని పాక్ కోరుకుంటోంది. ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తామని రాహుల్ గాంధీ కూడా చెప్పారు. పాకిస్థాన్‌కు మాత్రం భారత్ తరఫున గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.
పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది చనిపోయి 100 రోజులు గడిచింది. ఇప్పటివరకు దాడికి కారకులను ప్రభుత్వం పట్టుకోలేకపోయింది. మారణకాండకు పాల్పడిన తర్వాత ఉగ్రవాదులు కొందరి సహకారంతో పరారయ్యారు. ఉగ్రవాదులకు మద్దతిచ్చిన వారి గురించి సర్కారు వద్ద జవాబు లేదు. శాటిలైట్ వ్యవస్థ, పోలీసు వ్యవస్థ ఇంత ఉన్నా ఉగ్రవాదులను పట్టుకోలేకపోయారు. ఆర్టికల్ 370 ఎత్తివేసిన తర్వాత జమ్మూకశ్మీర్ సురక్షితంగా మారిందన్నారు. ప్రభుత్వ హామీతో జమ్మూకశ్మీర్‌కు పర్యాటకుల తాకిడి మొదలైంది. అంతలోగా ఈ దారుణం చోటు చేసుకోవడం దురదృష్టకరం. " అని గొగోయ్ అన్నారు.

# ఉగ్రదాడి వెనక దేశీయ ఉగ్రవాదులు ఉండొచ్చు

**కాంగ్రెస్ నేత చిదంబరం వివాదాస్పద వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్ర దాడి వెనక దేశీయ ఉగ్రవాదులు ఉండొచ్చంటూ కాంగ్రెస్ నేత చిదంబరం చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన చిదంబరం, పహల్గాం ఉగ్రదాడి తర్వాత జాతీయ దర్యాప్తు సంస్థ ఏం చేసిందన్నది బయటపెట్టేందుకు కేంద్రప్రభుత్వం విముఖత చూపిస్తోందని ఆరోపించారు. ఆ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను గుర్తించారా? వారు ఎక్కడి నుంచి వచ్చారు? అన్న ప్రశ్నలకు ఇంతవరకు సమాధానం లేదన్నారు. వారు దేశీయ ఉగ్రవాదులే కావొచ్చన్న సందేహాలూ ఉన్నాయని తెలిపారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి వచ్చారని ఎలా అనుకుంటారు? దానికి ఆధారాలున్నాయా? అని కేంద్రాన్ని చిదంబరం ప్రశ్నించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ వైపు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం వెల్లడించడం లేదని చిదంబరం ఆరోపించారు. భారత్-పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ప్రకటన కూడా తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ కేంద్రాన్ని విమర్శించారు.
**చిదంబరానికి కాంగ్రెస్ నేతల మద్దతు :** ఇతర కాంగ్రెస్ నేతల నుంచి చిదంబరానికి మద్దతు లభిస్తోంది. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో విఫలమైన బీజేపీ సర్కారు దృష్టిమరల్చాలని చూస్తోందని కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ విమర్శించారు. ఉగ్రవాద వ్యతిరేక పోరులో భారత సైన్యం వెనుక కాంగ్రెస్ నిలిచిందని గుర్తు చేశారు. మూడు నెలలైనా పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ ముష్కరులను ఇంకా ఎందుకు పట్టుకోలేకపోయారని మరో కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ ప్రశ్నించారు. 26 మంది పొట్టనబెట్టుకున్న ఆ ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నారో తమకు తెలియాలన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. శివసేన యుబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది కూడా చిదంబరం వ్యాఖ్యలను వ్యతిరేకించారు. దశాబ్దాలుగా ఇలాంటి ఉగ్రదాడులకు పాక్ పాల్పడుతోందని అనడానికి తమకు ఎలాంటి రుజువు అవసరం లేదన్నారు. ఉగ్ర సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు మద్దతుగా ఐరాసలో పాక్ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఉగ్ర ముప్పు ఎక్కడ నుంచి వస్తుందో స్పష్టంగా తెలుసని తెలిపారు.

# థాయ్-కంబోడియా మధ్య కాల్పుల విరమణ



**షరతులు లేని విరమణకు ఇరుదేశాల అంగీకారం**

**థాయ్ :** ఆగ్నేయాసియాలో యుద్ధమేఘాలు తొలగిపోయాయి. కొన్ని రోజులుగా సరిహద్దు ఘర్షణలో మునిగిన థాయ్‌లాండ్-కంబోడియా తక్షణమే, షరతుల్లేని కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ విషయాన్ని సోమవారం మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ప్రకటించారు. కొన్నిరోజులుగా సరిహద్దులో కాల్పులతో చెలరేగిపోతున్న థాయ్‌లాండ్-కంబోడియాలు ఎట్టకేలకు కాల్పుల విరమణ చర్చలకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం ప్రకటించిన సంగతి తెలిసిందే. చర్చల కోసం సోమవారం మలేసియాలో భేటీ కావాలని ఇరుదేశాలు నిర్ణయం తీసుకున్నాయి.
ఈ క్రమంలోనే సానుకూల ఫలితం వెలువడింది. సరిహద్దు వెంబడి మందుపాతర పేలిన కారణంగా ఐదుగురు థాయ్ సైనికులు గాయపడటంతో ఘర్షణ మొదలైంది. ఇరుదేశాల సైన్యాలు పరస్పరం తేలికపాటి ఆయుధాలు, శతఘ్నులు, రాకెట్లతో దాడి చేసుకున్నాయి.
దీంతో కంబోడియాలోని తమ రాయబారిని ఉపసంహరించుకోవడంతోపాటు ఆ దేశ రాయబారిని థాయ్‌లాండ్ బహిష్కరించిన సంగతి తెలిసిందే. తర్వాత అవి తీవ్రరూపం దాల్చాయి.
ఈ ఘర్షణలో 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. సుమారు రెండులక్షల మంది నిర్వాసితులు అయ్యారు. ఇక, నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలని ఆశపడుతోన్న ట్రంప్ ఈ రెండుదేశాల మధ్యలోకి వచ్చారు. ఇప్పటికే పలు యుద్ధాలను తాను ఆపినట్లు ప్రకటించుకొన్నారు. తాజాగా ఇప్పుడు ఆ జాబితాలోకి థాయ్‌లాండ్ - కంబోడియా ఘర్షణ కూడా చేరింది.

# శ్రావణం రాకతో శుభకార్యాలకు ఊపు



■ లక్షల్లో జరుగుతున్న పెళ్లిళ్లు . ■ జులై 31, ఆగస్టులో 5 వరకు మంచి ముహూర్తాలు.. ■ ఆగస్టు 7 నుంచి 17 వరకూ బలమైన ముహూర్తాలు.. ■ అక్టోబర్‌లో మూడో వారం మినహా అన్ని మంచి రోజులే .. ■ కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాళ్లకు డిమాండ్.. ■ గుళ్లు, ప్రముఖ ఆలయాల్లో నూ పెళ్లిళ్లు ..

విజయవాడః తెలుగు రాష్ట్రాలు కళ్యాణ శోభ సంతరించుకున్నాయి. ఎటు చూసినా పెళ్లిళ్ల సందడే కనిపిస్తుంది. శ్రావణ మాసం రావడంతో శుభకార్యాలకు మంచి ముహూర్తాలున్నాయి. దీంతో లక్షల్లో పెళ్లిళ్లు జరుగుతున్నాయి. మూఢం, ఆషాఢం కారణంగా 48 రోజుల పాటు శుభకార్యాలు జరగలేదు. దీంతో బంగారం, వెండి ఆభరణాల షాపులు వెలవెలబోయాయి. వస్త్ర దుకాణాల్లో బిజినెస్ పడిపోయింది.



కల్యాణ మండపాలు, ఫంక్షన్ హాళ్లు బోసిపోయాయి. పురోహితులకు పని లేకుండా పోయింది. కానీ%ౌ% శ్రావణం వస్తూనే సందడి మొదలైంది. పెళ్లిళ్లు, శుభకార్యాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు జనం.
పెళ్లిళ్లకు ఈ నెల 26 నుంచి బలమైన ముహూర్తాలు ఉన్నాయి. జులై 31, ఆగస్టు ఒకటి, మూడు, ఐదు తారీఖుల్లో మంచి ముహూర్తాలున్నాయి. అలాగే, ఆగస్టు ఏడు నుంచి 17వ తారీఖు వరకూ బలమైన ముహూర్తాలు ఉన్నాయి. అదే విధంగా, సెప్టెంబర్ చివరి వారమంతా బలమైన ముహూర్తాలున్నాయి. అలాగే, అక్టోబర్‌లో మూడో వారం మినహా%ౌ% మిగతావన్నీ మంచి రోజులే ఉన్నాయి. నవంబర్‌లో కూడా చాలా మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో జాతకాలతో పాటు తమకు అనువైన రోజుల్లో పెళ్లి వేడుకలకు ప్లాన్ చేస్తున్నాయి కుటుంబాలు.
వర్షాకాలం కావడంతో కళ్యాణ మండపం లేదా ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు పెట్టుకుంటున్నారు జనం. చాలా మంది తిరుమల, సింహాచలం వంటి ప్రముఖ ఆలయాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ఆలయాల్లో పెళ్లిల్లు జరిపిస్తుంటారు. అయితే, బంధుమిత్రులంతా అక్కడికి రాలేరు కనుక%ౌ% వాళ్ల కోసం ప్రత్యేక విందు ఏర్పాటు చేస్తారు. దీంతో మంచి ముహూర్తాలు ఉన్న రోజులతో పాటు వారాంతాల్లో కళ్యాణ మండలు, ఫంక్షన్ హాళ్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే అవన్నీ బుక్కైపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వరుస ముహూర్తాలు కారణంగా పురోహితులు, ఫొటోగ్రాఫర్లు, వంట మనుషులు, పుష్పాలంకరణ కళాకారులు, టెంట్‌హౌస్‌లు, విద్యుత్ దీపాలంకరణలకు కూడా డిమాండ్ భారీగా పెరిగింది. అలాగే, సన్నాయి మేళం, బ్యాండ్, ఆర్కెస్ట్రా కళాకారాలకు నవంబర్ మాసాంతం వరకూ చేతి నిండా పని ఉంది.
పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారు ఆభరణాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. గోల్డ్ షాపుల్లో రద్దీ కనిపిస్తుంది. కొంత మంది తమ అవసరాలకు అనుగుణంగా నగలు కొంటుంటే%ౌ% ఇంకొంత మంది పాత నగలు ఇచ్చి కొత్త డిజైన్లలో ఆభరణాలు తీసుకుంటున్నారు. అలాగే, ఆయా శుభకార్యాలకు అవసరమైన రీతిలో మంగళ సూత్రాలు, పుస్తెల తాళ్లు వంటివి ఆర్డరిచ్చి చేయించుకుంటున్నారు ఇంకొందరు. అదే విధంగా పెళ్లి సమయంలో పూజా కార్యక్రమాల్లో ఉపయోగించేందుకు, గిఫ్టులుగా ఇచ్చేందుకు వెండి వస్తువుల్ని కొంటున్నారు. దీంతో స్వర్ణకారులు బిజీ అయ్యారు.
ప్రస్తుతం బంగారం ధరలు కాస్త నిలకడగా ఉన్నాయి. దీంతో శుభకార్యాలు ఉన్న వాళ్లు గోల్డ్ కొనుగోళ్లకు ఇదే అనువైన సమయంగా భావిస్తున్నారు. పెళ్లికూతురు తాళిబొట్టు, రెండు హారాలు, చెవిపోగులు, వడ్డాణం, ముక్కుపోగు, ఉంగరాలతో పాటు బొట్టు పువ్వు వంటి సంప్రదాయ నగలు అవసరమౌతాయి. వీటి కోసం సగటున 15 నుంచి 25 తులాల వరకు బంగారం అవసరం అవుతుందంటున్నారు నగలు వ్యాపారులు. అయితే, అంత బంగారం కొనే స్థోమత లేని వాళ్లు కూడా 3 నుంచి 5 తులాల బంగారం కొనుగోళ్లతో సరిపెడుతున్నారు. అదే సమయంలో స్థితిమంతులు 30 నుంచి 40 తులాల వరకు బంగారు ఆభరణాలు కొంటున్నారు.
పెళ్లికొడుకు విషయానికి వస్తే గొలుసు, ఉంగరం వంటివి పెళ్లి కూతురు తరఫు పెడతారు. వీటి కోసం సగటున 3 నుంచి 5 తులాల బంగారం కొంటున్నారు. అలాగే, పెళ్లి కొడుకు తరఫున వధువుకు ఉంగరం, మెడలో హారం, మ్యాచింగ్ చెవిదిద్దులు కొంటున్నారు. కొంత మంది బంగారు గాజులు కూడా చేయిస్తున్నారు. దీంతో వధువు కోసం కూడా పెళ్లి కొడుకు తరఫున కూడా పది తులాలకు తక్కువ కాకుండా బంగారం కొంటున్నారు. అయితే, బంగారం కొనుగోళ్లలో ప్రస్తుతం లైట్ వెయిట్ డిజైన్లకు భారీ గిరాకీ ఉంది. చాలా నగల దుకాణాలు %జువీ×% రూపంలో చెల్లించే అవకాశం కల్పిస్తున్నాయి. మొత్తానికి ఈ నెల ఆరంభం నుంచే బంగారం విక్రయాలు దాదాపు 25 శాతం పెరిగినట్టు వర్తకులు చెబుతున్నారు. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, కడప, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో రోజూ నుంచి రెండు కిలోల వరకు బంగారం అమ్మకాలు జరుగుతున్నాయి. మొత్తానికి పెళ్లిళ్ల సీజన్ పుణ్యమా అని పురోహితుల దగ్గర నుంచి విభిన్న రంగాలకు చెందిన వాళ్లు ఒక్క సారిగా బిజీ అయిపోయారు.



# ఏపీ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గిన్నిస్ రికార్డ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః ఏపీ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కించుకుంది. 53 లక్షల 40వేలమంది పేరెంట్స్, టీచర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, దాతలు కూడా పాల్గొన్నారు. అంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా మొత్తం కోటిన్నరమంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జులై 10న ఈ కార్యక్రమం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో నిర్వహించారు. స్వయంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్యసాయి జిల్లాలోని కొత్తచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. అక్కడే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ భారీ కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కడం విశేషం.

**ఈ విజయం ఉపాధ్యాయులదే..**

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గిన్నిస్ రికార్డుల్లోకెక్కుతుందని ఆరోజే ప్రభుత్వం అంచనా వేసింది. గిన్నిస్ సంస్థ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమ వివరాలు సేకరించారు. తాజాగా వారు గిన్నిస్ రికార్డ్ ని ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ విజయం ఉపాధ్యాయులకు అంగితం అని అన్నారాయన. ఈ గిన్నిస్ రికార్డ్ సాధించడానికి దోహదపడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పునరుద్ధరించేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత ప్రయత్నాలకు దక్కిన ఫలితం ఇదని అన్నారు లోకేష్.



# ఏపీలో విద్యార్థులకు త్వరలో హొలిస్టిక్ కార్డులు...!!

● కసరత్తు చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ ● విద్యార్థుల పూర్తి సమాచారం నమోదుకు నిర్ణయం
● ప్రతి ఆరు నెలలకు కొత్త అంశాలు నమోదు ● వసతులు, అక్కడున్న..పరిస్థితులు రికార్డింగ్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో విద్యా విధానాన్ని పటిష్టంతం చేసేందుకు ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగా విద్యార్థులకు కొత్తగా హొలిస్టిక్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దీనిపై విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.. ప్రతి కార్డు పైన, లోపలి పేజీల్లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తారు. విద్యార్థి సమాచారం మొత్తం ఈ కార్డులో ఉంటుంది. ఇందులో విద్యార్థి ఎత్తు, బరువు, బ్లడ్ గ్రూపు, చదువుతున్న పాఠశాల, వివరాలను పొందుపరుస్తారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పాఠశాలల్లో, విద్యార్థుల్లో వచ్చే మార్పులను నమోదు చేస్తారు. దీంతోపాటు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక రేటింగ్ ఇచ్చేందుకు కూడా విద్యాశాఖ ప్రణాళికను రూపొందిస్తోంది. పాఠశాలలో అందిస్తున్న విద్య, మౌలిక సదుపాయాలను కూడా ఈ కార్డులో నమోదు చేస్తారు.

ప్రతీ కార్డుపై లోపలి పేజీల్లో క్యూఆర్ కోడ్ విద్యార్థి పూర్తి సమాచారం నమోదు ప్రభుత్వ పాఠశాలలకు విద్యాశాఖ రేటింగ్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇకపై హొలిస్టిక్ కార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విద్యార్థి ఎత్తు, బరువు, బీఎంఐ, బ్లడ్ గ్రూప్ సహా పూర్తి వివరాలను ప్రతీ ఆరు నెలలకు ఒకసారి వీటిలో నమోదు చేస్తారు. ఇప్పటి వరకు ఇస్తున్న ప్రోగ్రెస్ కార్డులకు మార్పులు చేర్పులు చేసి ఈ హొలిస్టిక్ కార్డులను రూపొందించారు. ప్రతీ కార్డులోనూ క్యూఆర్ కోడ్ ను అధికారులు ముద్రించారు. ఈ కార్డులు విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి, విద్యార్థిని మరింతగా తీర్చిదిద్దేందుకు తోడ్పడతాయని వివరించారు.

అదేవిధంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న విద్య, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను బట్టి 1 నుంచి 5 వరకు స్టార్లు ఇస్తారు. దీంతో రేటింగ్ తక్కువగా ఉన్న స్కూళ్లపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి వాటిని మెరుగుపరిచే వీలుంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. వచ్చే నెల 7 లోగా ఈ ప్రక్రియ పూర్తిచేసి, పేరెంట్స్ టీచర్ మెగా మీటింగ్ లో చర్చించాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మరోవైపు, ఈ మీటింగ్ కు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని, ఆహ్వాన పత్రికలు కూడా సిద్ధమయ్యాయని తెలుస్తోంది. పేరెంట్స్ కు ఆహ్వాన పత్రిక పంపడంతో పాటు వారి మొబైల్ ఫోన్లకు సందేశాలు కూడా పంపుతున్నట్లు అధికారులు తెలిపారు.

# దళారుల రాజ్యంలో మధ్యతరగతి ప్రజల బ్రతుకు బ్రతుకులు ఛిద్రం

● రాష్ట్రంలో మధ్యతరగతి అధోగతి ● బ్రతుకుతెరువు కోసం చిన్న కుటుంబాల ఆరాటం ● అదుపుతప్పిన నిఘా, నియంత్రణ
● ధరలను నియంత్రించ లేక మార్కెట్‌ను గాలి వదిలేసిన అధికారులు ● వ్యాపారుల ఇష్టారాజ్యం ● దూరదృష్టి లేని ప్రభుత్వం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మధ్య తరగతికి కుటుంబాలపై ధరల భారం పడి ఆర్థికంగా చిక్కి శల్య మవుతున్నాయి. ఉపాధి లేక నెలవారీ ఖర్చులు పెరిగిపోయి ఆర్థిక ఊబిలో కూరుకు పోతున్నాయి. రేయింబవళ్ళు కష్టపడినా అతని తల రాత మాత్రం మారడం లేదు . అప్పుల భారంతో కుంగిపోతున్న కుటుంబాలు కోకొల్లలుగా బ్రతుకు భారంగా మారటంతో ఉన్న ఆస్తులు అమ్మేసి కొంతమంది పడుతున్నారే తప్ప పొదుపు ఊసేలేదు. నిత్యావసర వస్తువుల ధరలువంట సలసల కాగు తున్నాయి. ఏ కుటుంబాన్ని కదిపినా అప్పుల చిట్టానే కనబడుతున్నది. పెరిగిన ధరలతో గ్యాస్ బండ మో యలేకపోతున్నారు. ఆదివారం చికెన్కు స్వస్తి పలికారు. బియ్యం ధరలు దిగిరాలేదు. పెట్రోలు, డీజిల్ భగ్గుమంటున్నాయి....ఒకప్పుడు ధరలు నియంత్రణలో ఉండేవి. పప్పుల నుంచి నూనెల ధరల వరకు అంతా కట్టడి చేసేవారు. మూడేళ్ళుగా పరిస్థితి తల్లకిందులైంది. వ్యాపా రులది ఇష్టారాజ్యంగా మారింది. నిలకడలేని ధరలు తారస్థాయికి పెరిగినా సర్కారుకు పట్టడం లేదు. చిన్నాచితక కుటుంబాలు ఇప్పటికే చితికిపోయాయి. పెరిగిన ధరలతో ఇంటిని సాకలేక యజమానులు అప్పులపాలయ్యారు. సాధార ణంగా నిత్యావసర వస్తువులు పెరుగుతున్నాయంటే ఇంతకుముందు ప్రభుత్వం అప్రమత్తమయ్యేది. తక్షణం అధికార యంత్రాంగం రంగంలోకి దిగేది. అక్రమం గా నిల్వచేసిన సరుకులను వెలికితీసి వ్యాపా రులపై కేసులు నమోదు చేసేవారు. క్షణాల్లో ధరలు దిగివచ్చేవి. కాని ఆ పరిస్థితి మచ్చు కైనా కనబడడం లేదు. వంట నూనె ధరలు కిలో ఒక్కింటికి రు 110 నుంచి రూ.160 కి పెరిగింది. . ఉక్రెయిన్ యుద్ధం ఆరంభమైనప్పటి నుంచే నూనె ధరలకు కళ్ళెం వేయలేకపోయారు. ఇప్పుడది కిలోకు రూ.160కి పైగా చేరుకున్నాయి. ఈ ధర మరింత పెరిగే అవకాశం ఉండడంతో సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు బెంబే లెత్తిపోతున్నాయి. వంట నూనెలకే కిలోకి సరాసరిన వంద రూపాయలు చొప్పున అదన పు భారమైంది. వేరుశెనగ, సన్ఫవర్, రైస్‌బ్రాన్ తరహా వంట నూనె ధరలతో అమాంతం హోటళ్ళల్లో తినుబండారాలు భారీగా పెంచేశా రు. ఇంతకుముందు మినపట్టు, గారెతో సహా నూనెతో తయారయ్యే టిఫిన్లు అన్నీ గరిష్టం గా రూ.30 నుంచి రూ.40 ఉండగా, ఇప్పుడా ధర రూ55 నుంచి.రూ.75 లకు పెరిగింది. చికెన్, మటన్ ధరలు 300, నుంచి రూ. 400 చొప్పున పెరిగాయి. ఉత్తరాది రాష్ట్రాల నుంచి ఈ ప్రాంతానికి భారీగా కంది, పెసర, మినపప్పులు భారీగా దిగుమతి అయ్యేవి. కాని అక్కడ సాగు తగ్గుముఖం పట్టిందనే వంకతో ఏకంగా కందిపప్పు ఏడాది క్రితం రూ.80 లోపే ఉండేది. ఇప్పుడది బాగా పైగా పెరిగి రూ 150 కు చేరింది.. రేషన్ దుకాణాల్లో కందిపప్పు సరఫరా చేయడంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కూడా పూర్తిగా విఫలం. అయింది. కందిపప్పు రేటు కంట్రోల్ చేయలేకపోతోంది మొదటి, రెండో రకం గ్రేడులుగా మార్చి పప్పు ధరల్లో వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ధర పెరిగిందేమిటని నిలదీస్తే రెండో రకం పప్పు కాస్త ధర తగ్గించి అంటగడుతున్నారు. పెసర పప్పుదీ ఇదే తీరు. వేరుశెనగ గుళ్ళు రూ.110 నుంచి రూ.130 రూపాయలకు పెరిగింది. బహిరంగ మార్కెట్లో మినుముల ధర పూర్తిగా తగ్గిపోయింది అయినా వ్యాపారులు మాత్రం మినప గుళ్ళు , మినప పప్పు రేట్లు అమాంతంగా పెంచేసి విక్రయిస్తున్నా. ప్రభుత్వం ఈ ధరలను కంట్రోల్ చేయలేకపోతుందననే విమర్శలు వస్తున్నాయి.

మార్కెట్లో పప్పు, ఉప్పేకాదు మిగతా ధరలు దూసుకుపోతూనే ఉన్నాయి. చికెన్ చిక్కకుండా పోయింది. ఒకప్పుడు కేవలం 90 నుంచి 110 రూపాయలే ఉండగా, ఇప్పుడది రూ.240 నుంచి రూ 260 వద్ద ప్రస్తుతానికి నిలకడగా ఉంది. గడిచిన ఏడాదిగా చికెన్ ధరలు క్రమేపీ పెరుగుతున్నాయి పెరుగుతున్న వినియోగం ఒక ఎత్తయితే కూరగాయలు, ఇతర ధరలు మండిపోతున్నాయి. గుడ్ల ధరలు ఎగు డు దిగుడుగా ఉన్నప్పటికీ సరాసరిన రూ.4 నుంచి రూ 7 ధర పలుకుతుం ది. చేపలు, రొయ్యల సంగతి చెప్పనక్కర్లేదు. మార్కెట్లో తెల్ల చేపల ధరలు కిలో ఒక్కింటికి రూ.180 నుంచిరూ. 200 ధర పలుకుతుండగా, అదే రొయ్యలైతే ఏకంగా 350 రూపాయలకు చేరాయి. మార్కెట్లో పొంతనలేకుండా దూసు కెళ్తున్న ధరలు సామాన్యులను బిక్కముఖం వేసుకునేలా చేస్తున్నాయి. వీటికీ తోడు నాణ్యత కలిగిన బియ్యం 25 కిలోల బస్తా వెయ్యి నుంచి 1250 చొప్పున ధర పలుకుతున్నాయి. కూరగాయల ధరలదీ ఇదే పరిస్థితి.

ఒక్క ఉల్లి ధర దిగిరాగా కొత్తిమీర కట్ట రూ.35 ములక్కాడలు రెండు రూ.20, టమోటా రూ.30చొప్పున మంట మండిస్తున్నాయి. వీటికి అదనంగా పెట్రోలు ధర రికార్డు స్థాయి కి చేరింది. లీటరు ఒక్కింటికి 123 రూపాయలకు చేరింది. గ్యాస్



బండ వరుసగా పెరిగిన ధరలతో 1000లు.కు చేరి వినియోగదారుల ఇంట గుదిబండగా మారింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ బండలు అందిస్తోంది.

ఇది కొంతవరకు ఉపశమనంగా మారింది మారిన ధరల పట్టికలతో సాధారణ, మధ్య తరగతి కుటుంబాల నెలావారీ బడ్జెట్ బోల్తా కొట్టింది. ఒకప్పుడు రోజువారి దిన సరి కూలీతో కాలం గడుపుకొచ్చే వారు కూడా అంతో ఇంతో ఆరోగ్యానికి, ఇతరత్ర ఖర్చులకు కాస్త కూడబెట్టే వారు. మధ్యతరగతి కుటుంబాలైతే నెలవారీ చిట్టీలు, పిల్లల పేరిట నెలవారీ పోస్టల్, బ్యాంకు ఖాతాల్లో జమ చేసేవారు. కాని ఇప్పుడు పరిస్థితే మారింది. పొదుపు మాత్రం పరారైంది. ఆ స్థానంలో ధరల మంత్రం ముం దుకొచ్చింది. నెలవారీ బడ్జెట్ ఒకప్పుడు సాధారణ కుటుంబాల్లో రూ.16 వేల నుంచి రూ .21 వేలలోపు సరాసరిన ఉండేవి. కూరగాయలు, పాలు, కిరాణా ఖర్చులతో కలిసి మూడొంతులు ఖర్చయ్యేవి. వీటికి తోడు ఇప్పుడు ఇంటి అద్దెలు తడిసి మోపె డయ్యాయి. పట్టణ, పల్లె ప్రాంతాల్లో ఆస్తి పన్నులు పెంచేయడంతో పట్టణ ప్రాంతాల్లో అయితే డబుల్ బెడ్రూం 4,500 నుంచి 7,500 రూపాయలకు అద్దె పెంచేశారు.

సాధారణ ఇంటికి కరెంటు చార్జీలు 650 నుంచి గరిష్టంగా 900లోపే వచ్చేది. ఇప్పుడది కాస్తా 1800లకు పెరిగింది. ఎడాపెడా ధరలు పెంచే స్తూ పోతుండడంతో మధ్యతరగతి కుటుంబాలు విల విలలాడుతున్నాయి. క్లిష్ట పరిస్థితిని సరిదిద్దాల్సిన ప్రభుత్వం సంక్షేమం పేరిట వేల కోట్లు ఖర్చు చేస్తుందే తప్ప, ధరలను నియంత్రించడం లేదు.



# ఏపీ పునర్నిర్మాణం దిశగా పెద్ద అడుగు

● స్వచ్ఛంద కార్యక్రమంగా పీ4 పథకం ప్రారంభం ● ఎవరూ ఎవరినీ బలవంతం చేయడం లేదు ● పి-4 పై ఆరోపణలు అవాస్తవం
● స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి దిశానిర్దేశకుడిగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉగాది పర్వదినాన పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్ పార్ట్నర్షిప్ ప్రోగ్రాం)ను ఘనంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు స్వచ్ఛందంగా అట్టడుగునున్న కుటుంబాలు, వ్యక్తులు, గ్రామాల అభివృద్ధిలో తోడ్పడే అవకాశాన్ని కల్పిస్తోందని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

పీ4 పథకం లక్ష్యం సమాజంలో ఎవరైతే బాగా ఆర్థికంగా బలంగా ఎదిగారో, వారు అట్టడుగున ఉన్న బడుగు వర్గాలకు సహాయం అందిస్తే అసమానతలు తొలగుతాయి, సమాజంలో సమానత్వం నెలకుంటుంది. ప్రతి ఒక్కరూ వెల్దీ, హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ పౌరులుగా జీవించగలుగుతారు. ఈ ఉద్దేశంతో ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాల్సిన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించింది. సహాయం చేయగల సామర్థ్యం ఉన్నవారిని మార్గదర్శకులుగా గుర్తించి నమోదు చేసింది. ఈ పథకం పూర్తిగా వాలంటరీ, అంటే స్వచ్ఛందమే. ఎవరూ ఎవరినీ బలవంతంగా ఇందులో చేర్చడం లేదు.

పీ4 పై ఆరోపణలు అవాస్తవం ఇటీవల కొన్ని విపక్షాలు, కొంతమంది వ్యక్తులు పీ4 పథకంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ హెడ్ మాస్టర్లు, టీచర్లను మార్గదర్శకులుగా ఎన్రోల్ కావాలని ఫోర్స్ చేస్తున్నారనే ఆరోపణలు అవాస్తవం. ఎటువంటి అధికార ఆదేశాలు విడుదల కాలేదు. ఎవరికి ఇష్టమైతే వారు మాత్రమే ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవచ్చు. ఇలాంటి మంచి కార్యక్రమంలో అవాస్తవాలకు తావు ఇవ్వొద్దు. ఎవరైనా బలవంతం చేస్తే, దయచేసి సంబంధిత అధికారులకు లేదా ప్రభుత్వానికి సమాచారం ఇవ్వగలరు.

**మార్గదర్శకులకు ఆదర్శం సీఎం చంద్రబాబు**

ఇప్పటికే 50,000 మందికి పైగా మార్గదర్శకులు స్వచ్ఛందంగా నమోదు అయ్యారు. 6 లక్షల బంగారు కుటుంబాలు గుర్తించబడ్డాయి.

మార్గదర్శకులు కూడా వారిని దత్తత తీసుకుంటున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 250 కుటుంబాలను దత్తత తీసుకొని పీ4 పథకానికే ఆదర్శంగా నిలిచారు. భారతదేశం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా, ప్రపంచ స్థాయిలో బిలియనర్లు ఎదుగుతున్న దేశంగా గుర్తింపు పొందుతోంది. అధిక శాతం బిలియనర్లు మన దేశస్థులే. అయితే వారితో పాటు అట్టడుగున ఉన్నవారిని ఆర్థికంగా, సామాజికంగా మెరుగుపరచాల్సిన బాధ్యత ఆ బిలియనర్ల బాధ్యత. ఇందుకే ప్రభుత్వం వారిని స్వచ్ఛందంగా ఈ పథకంలో భాగం కావాలని కోరుతోంది. అలాగే, పీ4 పథకంలో పాల్గొంటున్న అన్ని ప్రభుత్వాధికారులు కూడా దీన్ని వాలంటరీ ప్రోగ్రామ్గా మాత్రమే చూడాలని, ఎటువంటి బలవంతం లేకుండా పని చేయాలని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

# విజ్ఞాన్స్‌లో స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ప్రారంభం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో హైదరాబాద్లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ ఆర్థిక సౌజన్యంతో స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్యలు రిబ్బన్ కట్ చేసి సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ %-% హైదరాబాద్లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ల మధ్య అవగాహన ఒప్పందం కూడా కుదిరిందని సోమవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ పావులూరి సుబ్బారావుతో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్మెంట్ ప్రాజెక్టును సులభతరం చేయవచ్చునన్నారు. ప్రస్తుతం రక్షణ మరియు అంతరిక్ష రంగాలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి



ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్షాప్లు, సెమినార్లు మరియు ఇండస్ట్రీ - అకాడెమియా ఇంటరాక్షన్స్ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. పరస్పర ఆసక్తికరమైన అత్యాధునిక రంగాల్లో విద్యా మరియు పరిశోధన సహకారం ద్వారా కొత్త ఆవిష్కరణలు, సాంకేతిక పురోగతిని ప్రోత్సహిస్తామన్నారు. నాణ్యమైన పరిశోధనా పత్రాలను ప్రచురించడం, జాతీయ మరియు అంతర్జాతీయ పేటెంట్లను పొందేలా కృషి చేస్తామన్నారు.

విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకులను ఫ్యాకల్టీ ఇమ్మర్షన్ ప్రోగ్రాం, క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్లు లేదా పరస్పర అంగీకారంతో ఏదైనా ఇతర శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ పొందే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. అనంత్ టెక్నాలజీస్ ఉద్యోగులకు విజ్ఞాన్స్ వర్సిటీలో ఎంటెక్ (రీసెర్చ్), ఎంబీఏ (రీసెర్చ్), పీహెచ్డీ, అండర్ గ్రాడ్యుయేషన్ నుంచి పీహెచ్డీ కోర్సుల్లో చేరేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. విజ్ఞాన్స్ వర్సిటీ మరియు అనంత్ టెక్నాలజీ లిమిటెడ్ల ప్రయోగశాలల మౌలిక వసతులను మరియు ఇతర వసతులను పరస్పర అంగీకారంతో వినియోగించుకోవచ్చన్నారు ఈ సందర్భంగా అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను రక్షణ మరియు స్పేస్ టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ వర్సిటీ ఈసీఈ డిపార్ట్మెంట్లోని ఇద్దరు అధ్యాపకులకు రెండు ప్రాజెక్టును కూడా మంజూరు చేశారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, అనంత్ టెక్నాలజీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ లిమిటెడ్ డైరక్టర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ మధ్యవర్తి లేడు..! పాక్‌తో సీజ్‌ఫైర్‌పై పార్లమెంట్‌లో జైశంకర్ కీలక స్టేట్‌మెంట్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః ఉగ్రవాదానికి భారతదేశం జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తుందని, పాకిస్తాన్కు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. ఐరాస భద్రతా మండలి లో భారతదేశ వైఖరిని అంగీకరించిందని, పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్నట్లు బయటపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.ఏ మధ్యవర్తి లేడు..! ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వివరణాత్మక సమాచారాన్ని అందించారు. ఉగ్రవాదంపై తమది జీరో టాలరెన్స్ పాలసీ అని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో మా అభిప్రాయాలను స్పష్టంగా పేర్కొన్నాం. ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ పాలసీ ఉందని ప్రపంచానికి చెప్పాం. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి భారతదేశ వైఖరిని అంగీకరించింది. పాకిస్తాన్ కుట్రను బయటపెట్టడమే విదేశాంగ మంత్రిత్వ శాఖ పని. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత మేం కఠినమైన చర్యలు తీసుకున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణ వాదనను కూడా ఆయన తిరస్కరించారు.పహల్గామ్ దాడి తర్వాత స్పష్టమైన, బలమైన సందేశాన్ని పంపాలని నిర్ణయించుకున్నాం. ఏప్రిల్ 23న భద్రతపై క్యాబినెట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 5 నిర్ణయాలు తీసుకున్నారు. పాకిస్తాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపే వరకు 1960 సింధు జల ఒప్పందం తక్షణమే నిలిపివేయడం, అట్టారి చెక్ పోస్టు తక్షణమే మూసివేయడం, వీసా మినహాయింపు పథకం కింద ప్రయాణించే పాకిస్తానీ జాతీయులపై ఆంక్షలు విధించడం వంటి నిర్ణయాలు తీసుకున్నాం అని ఆయన సభలో వెల్లడించారు.

భద్రతా వ్యవహారాలపై కేబినెట్ కమిటీ తొలి అడుగులు వేసిన తర్వాత, పహల్గామ్ దాడిపై భారతదేశ ప్రతిస్పందన అక్కడితో ఆగలేదని అన్నారు. దౌత్య, విదేశాంగ విధాన దృక్కోణం నుండి, పహల్గామ్ దాడిపై ప్రపంచ అవగాహనను రూపొందించడం మా పని. పాకిస్తాన్ దీర్ఘకాలంగా సీమాంతర ఉగ్రవాదాన్ని ఉపయోగిస్తున్న విషయాన్ని అంతర్జాతీయ సమాజానికి హైలైట్ చేయడానికి ప్రయత్నించాం అని పేర్కొన్నారు.

అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ మే 9న ప్రధాని మోదీకి ఫోన్ చేశారని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. పాకిస్తాన్ పెద్ద దాడికి సిద్ధమవుతోందని ఆయన అన్నారు. దీనిపై ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పాకిస్తాన్కు తగిన సమాధానం ఇస్తామని అన్నారు. భారతదేశం పాకిస్తాన్కు బాధ్యతాయుతంగా స్పందించింది. ఈ సందర్భంగా



విదేశాంగ మంత్రి జైశంకర్ డొనాల్డ్ ట్రంప్ వాదనను తోసిపుచ్చారు. భారత్, పాక్ మధ్య సీజ్ఫైర్ను తాను కుదిర్చానని, వ్యాపారం చేద్దామంటూ పెద్ద ఆఫర్లు ఇచ్చిన తర్వాత భారత్ పాక్ సీజ్ ఫైర్కు అంగీకరించినట్లు ట్రంప్ అనేకసార్లు వెల్లడించారు. కానీ, భారత్, పాకిస్తాన్ మధ్య మధ్యవర్తి లేరని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు.

# వైసీపీ పాలనలో పారిశ్రామీకరణ లేనే లేదు

● పెట్టుబడుల కోసం దావోస్ వెళ్లిన జగన్ చేసింది ఏమిటి?
● పేదల భూములు దోచుకోవడానికి జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు ● మేము కంపెనీలకు భూములు ఇచ్చి ఉద్యోగా లు తెస్తున్నాం
: బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కోడి గుడ్డు పెట్టిన వెంటనే పొదుగుతుందా అని ప్రశ్నించిన నాటి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను గత ఐదేళ్ల పాలనలో తెచ్చిన కంపెనీలు ఏంటని ప్రశ్నిస్తే మాత్రం నోరు మెదపడని బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. గత ఐదేళ్లు పారిశ్రామీకరణ అనే పదమే వినిపించలేదన్నారు. నాడు పెట్టుబడుల కోసం దావోస్ కు వెళ్లిన జగన్ రెడ్డి ఏం చేశారని చెప్పారు. ఆయన హయాంలో ఉన్న కంపెనీలను కూడా తరమి కొట్టారని సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తెలిపారు.పారిశ్రామిక వేత్తలు నేడు సీబీఎన్ అనే బ్రాండ్ చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి అసమర్ధ పాలనతో దేశంలో ముందు ఉండాల్సిన రాష్ట్రం కేవలం రూ. 6,800 కోట్ల ఎఫ్‌డీఐతో అట్టడుగు స్థాయికి చేరింది. ఐబీఎమ్, అశోక్ లైల్యాండ్, ఫిన్ టెక్, లూలూ వంటి అనే కంపెనీలు జగన్ పాలనలో రాష్ట్రాన్ని వీడి పారిపోయాయని చెప్పారు. గత సంవత్సరకాలంగా మేము కేటాయించిన ప్రతి భూ కేటాయింపుకు ఒక పాలసీ ఉందని, క్యాబినేట్ లో చర్చించి అనుమతించాకే భూ కేటాయింపు పాలసీని అమలు చేస్తున్నామని చెప్పారు. ఆర్థికంగా దివాళా తీసిన రాష్ట్రానికి పరిశ్రమలను ఆకర్షించడానికి రక రకాల పాలసీలు కావాలి. సౌకర్యాలు కల్పించి పరిశ్రమల నెలకొల్పేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే.. వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుండి మేము స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు వస్తే.. గతంలో మీరు చేసింది ఏంటి. మేము చేసిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేపర్లను సెంట్రల్ గవర్నమెంట్ కు చూపించడం కాదా?

ఈ పాలసీలను కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మేము ఏర్పాటు చేస్తున్నాం. కంపెనీల ఏర్పాటుకోసం అందుకే తక్కువ ధరలకు భూములు ఇస్తున్నాం. మీ మాదిరి పనికిమాలిన సమ్మిట్ లు పెట్టి పనికిమాలిన పనులు చేయడంలేదు. ప్రోత్సాహకాలు ఇస్తేనే కంపెనీలు వస్తాయి. మనం ఇవ్వకపోతే మరో రాష్ట్రం ఇస్తుంది. కంపెనీలు అక్కడికి వెళ్తాయి. గత ఐదేళ్లు 70 నుండి 80 శాతం గ్రోత్ తో దేశం ముందుకు వెళ్తుంటే.. మీ పాలనలో రాష్ట్రం ఎందుకు వెనుకబడిపోయింది.. ఎందుకు ఎఫ్డీఐలు రాలేదు. పచ్చళ్లు, అప్పడాలు, బొబ్బట్ల కంపెనీలకోసం ట్రై చేసిన అమర్నాథ్ కు ఇలాంటివి అస్సలు తెలియదు. నేటి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన కోసం స్కిల్ డవలప్ మెంట్ సెంటర్లల ద్వారా ట్రైనింగ్ ఇస్తున్నాం. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, క్లీన్ ఎనర్జీ వంటి అనేక పాలసీలను ప్రకటించాం... కావాలంటే వెబ్ సైట్ లో చూసుకోవచ్చు. ఇన్ని ఇస్తున్నాం కాబట్టే ప్రపంచ ప్రఖ్యాత సంస్థలైన గూగుల్, టీసీఎస్, ఆర్సెల్లార్ మిట్టల్ లాంటి గొప్ప గొప్ప కంపెనీలు ఏపీకి వస్తున్నాయి. 9 లక్షల 50 వేల కోట్లు ఎంఓయూలు కుదుర్చుకున్నాం. దీంతో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఉర్సా డేటా సెంటర్ కు ఎకరా రూ. 50 లక్షలకు ఇచ్చాం. టీసీఎస్ కు మాత్రమే రూ. 99 పైసలకు ఇచ్చాం. మీ పాలనలలో అశోక్ లేలాండ్ లాంటి ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రాన్ని వీడి వెళ్లిపోయాయి... ఒక్క రోజైనా మీరు వారి వద్దకు వెళ్లి ఎందుకు వెళ్తున్నారు అని అడిగారా? నేడు మేము అధికారంలోకి వచ్చాక అశోక్ లేలాండ్ పక్క రాష్ట్రాల్లో తయారు చేస్తున్న బస్సులకు ఇక్కడ బాడీలు కడుతున్నారు. ఎముకలు గడ్డ కట్టే చలిలో కూడా వందల మంది పారిశ్రామిక వేత్తలో మీటింగ్ లు పెట్టి.. 163 కంపెనీలతో ఎంఓయులు కుదుర్చుకున్నారు మా నేత. రాష్ట్రంలో పెద్ద పెద్ద కంపెనీలు పెట్టాలంటే భూములు ఇవ్వాలి.. భూములు ఇవ్వకుంటే పరిశ్రమలు ఎక్కడ పెడతారు? మీ ఐదేళ్ల పాలనలో మీరు తెచ్చిన ఒక్క పెద్ద కంపెనీ పేరు చెప్పండి.? దొంగ సోలార్ ఒప్పందాలు కాకుండా ఎన్ని ఎంఓయూలు చేసుకున్నారో చెప్పండి? వైజాగ్ లో చేసుకున్న సోలార్ ఎంఓయూలలో మీ వాటా క్రింద డబ్బులు తీసుకుంది వాస్తవం కాదా? లూలూపై గుడివాడ అమర్నాథ్ బుర్రలేకుండా మాట్లాడుతున్నాడు. మాల్స్ ఎవరైనా టౌన్ లో కడతారా ఊరు బయటకు కడతారా? ఐదు వేల కోట్లతో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ను శ్రీ సిటీలో మంత్రి లోకేష్ బాబు ఓపెన్ చేశారు. ఇది మీ కళ్లకు కనిపించలేదా? నాయుడు పేటలో రూ. 3,700 కోట్లతో ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ ను ఏర్పాటు చేయబోతున్నారు, కోరమాండల్ సిమెంట్ రూ. 1,539 కోట్లతో 750 మందికి ఉద్యోగాలతో కంపెనీ స్టార్ట్ చేయబోతున్నారు. వరుణ్ హస్పటాలిటీ వైజగ్ లో శంకుస్థాపన చేశారు. ఓర్వకల్లులో రిలయన్స్ కన్జూమర్ ప్రోడక్ట్ , మధురవాడలో యూనిటీ మాల్ ను దేశ ప్రధాని మంత్రి వర్చువల్ గా శంకుస్థాపన చేశారు, బ్లూ స్టార్, రాంకో సిమెంట్స్, రైమాన్స్ వంటి కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి.. ఇవి మీ కళ్లకు కనిపించడంలేదా? మీ ఐదేళ్ల పాలనలో ఇన్ని కంపెనీల పేర్లైనా చదివారా? ఇంక ఏమి మాట్లాడుతారు? మీకు తెలిసింది ఒక్కటే ఏడుపుగొట్టుతనం.. మీరు చేయలేరు. పక్కన వారు చేస్తుంటే ఓర్చుకోలేరు. అమరావతి దేశంలోనే క్వాంటం టెక్నాలజీకి కేంద్రంగా మారుతోంది. దీనికోసం ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్‌టీ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. 2026 జనవరి నుంచి కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. ఇది వైసీపీ నేతలకు కనిపించడంలేదా? ఇకనైనా వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకొవాలని కోరారు. చేయడం చేతగాక పనులు చేసే వారిపై విమర్శలు చేయడం మీ దగుల్బాజీ తనానికి నిదర్శనం అని పేర్కొన్నారు.

# ఆగష్టు 15 నుంచే ఉచిత బస్సు ప్రయాణం

● ఆటోడ్రైవర్లకు 10వేల రూపాయల సహాయం ● త్వరలోనే అన్నదాత సుఖీభవ ● రాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి
● శ్రీకాకుళం జిల్లా పలాస సర్యటనలో మంత్రి కొల్లు రవీంద్ర




శ్రీకాకుళం బ్యూరో ప్రతినిధిః మహిళల ఆర్టీసీ బస్సు ప్రయాణంకు ఆగష్టు 15న శ్రీకరం చుట్టబోతున్నాం అని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. త్వరలో ప్రతి ఆటో డ్రైవర్కు రూ.10 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోని పోర్టు త్వరలోనే పూర్తి కాబోతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన కారణంగా ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఏపీకి రాబోతున్నాయని చెప్పారు. ఉత్తరాంధ్రలో విశాఖపట్నంను ఫైనాన్షియల్ హబ్గా చేయడానికి కార్యాచరణ చేస్తున్నాం అని, 20 లక్షల ఉద్యోగాల్లో భాగంగా ప్రణాళికలు తయారు చేస్తున్నాం అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. నేడు శ్రీకాకుళం జిల్లా పలాసలో మంత్రి పర్యటించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే, కీలక నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.'సుపరిపాలన-తొలి అడుగులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 85 లక్షల ఇళ్లు పరిశీలించాం. త్వరలోనే అన్నదాత సుఖీభవ అందించబోతున్నాం. విడతల వారీగా రూ.7000 చొప్పున రూ.20 వేలు రైతన్నలకు అందిస్తాం. మహిళల ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆగష్టు 15వ తేదీన శ్రీకరం చుట్టబోతున్నాం. త్వరలో ప్రతి ఆటో డ్రైవర్కు రూ.10 వేలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నాం. గుంతల మయమైన రోడ్లన్నీ సరిచేశాం. ఆంధ్రరాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. శ్రీకాకుళం జిల్లాలోని పోర్టు త్వరలోనే పూర్తి కాబోతుంది. కార్గో ఎయిర్పోర్టు కూడా కేంద్రవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇక్కడ కొంతమంది నాయకులు రెచ్చగొట్టే కార్యక్రమం చేపడుతున్నారు' అని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు.'రాష్ట్ర అభివృద్ధి జరగడం కొందరికి ఇష్టం లేదు. సీఎం చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన కారణంగా ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఏపీకి రాబోతున్నాయి.దిగ్గజ కంపెనీలు ఆంధ్రరాష్ట్రానికి రావడానికి ముందుకు వస్తుంటే.. వైసీపీ నాయకులు పిచ్చిపిచ్చిగా వాగుతున్నారు. స్టీల్ ప్లాంట్, వెళ్లిపోయిన రైల్వే జోన్ను తీసుకొచ్చి శ్రీకారం చుట్టింది కూటమి ప్రభుత్వం. ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఉత్తరాంధ్రలో విశాఖపట్నంను ఫైనాన్షియల్ హబ్గా చేయడానికి కార్యాచరణ చేస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాల్లో భాగంగా ప్రణాళికలు తయారు చేస్తున్నాం. వైసీపీ స్కాంలు బయటపడుతున్నాయి. పలాసలో ఉన్న బోడికొండ, నల్లబొడ్లూరు కొండ కొల్లగొట్టిన అంశాలు తమ దృష్టికి వచ్చాయి' అని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

సూర్య కలర్స్
LIFE IS A RAINBOW
features@suryaa.com
సూర్య
విజయవాడ
మంగళవారం
29 జూలై 2025




## విద్యుత్, డీజిల్ లేకుండా

# పట్టాలపై పరుగులు

### వేగంగా హైడ్రోజన్ రైలు తయారీ
### ఆగస్టులో అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం

**భారత్ విద్యుత్, డీజిల్తో నడిచే సాంప్రదాయ రైళ్లను వదిలివేసి.. హైటెక్, సూపర్ఫాస్ట్ రైళ్ల నెట్వర్కు సృష్టించడంలో బిజీగా ఉంది. బుల్లెట్ రైలు, హైపర్లూప్, మోనో రైలుతో పాటు, హైడ్రోజన్ రైలు తయారీలో వేగం పుంజుకుంటోంది. ప్రస్తుతం జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, యూకే, చైనా దేశాల్లో హైడ్రోజన్ రైళ్లు ప్రస్తుతం సేవలందిస్తున్నాయి. ఈ కాలుష్య రహిత రైళ్లు కలిగిన ఐదవ దేశంగా భారత్ అవతరించనుంది. ఇందులో భాగంగా.. మొదటి హైడ్రోజన్-శక్తితో నడిచే కోచ్ (భారతదేశంలో హైడ్రోజన్ పవర్డ్ ట్రైన్) శుక్రవారం చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ లో విజయవంతంగా పరీక్షించారు. భారతదేశం 1200 హార్స్పవర్ హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేస్తోంది అసలు ఏంటి ఈ హైడ్రోజన్ రైలు, ఇది ఎలా నడుస్తుంది? అనే అంశాల గురించి పూర్తిగా తెలుసుకుందాం.**



ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద రైల్వే నెట్వర్క్ కలిగిన దేశంగా భారతీయ రైల్వే వ్యవస్థకు రికార్డు ఉంది. ప్రపంచంలో అత్యధిక రైల్వే నిర్వహణ సామర్థ్యం మన దేశానికే ఉంది. రోజుకు అత్యధిక ప్రయాణికులను (సుమారు 23 మిలియన్ల మంది) చేరవేసే రవాణా వ్యవస్థ కూడా భారతీయ రైల్వేనే. అంతేకాకుండా, ప్రపంచంలో 8వ అతిపెద్ద ఉద్యోగ కల్పనా సంస్థగా (1.4 మిలియన్ల మంది ఉద్యోగులు) కూడా ఇది గుర్తింపు పొందింది. ఇప్పుడు ఈ సంస్థ మరో రికార్డుకు చేరువలో ఉంది. హైడ్రోజన్ రైళ్లను నడుపుతున్న అతికొద్ది దేశాల జాబితాలో భారత్ చేరనుంది. ఈ హైడ్రోజన్ రైలు ప్రత్యేకతలు, ఎక్కడ ప్రారంభిస్తున్నారు, టికెట్ల ధరలు ఎలా ఉంటాయి వంటి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

## హైడ్రోజన్ రైళ్ల ప్రత్యేకతలు ఏంటి?



హైడ్రోజన్ రైళ్ల ప్రత్యేకతలు ఏమిటంటే, డీజిల్ రైళ్లలా ఇవి కాలుష్యాన్ని విడుదల చేయవు. ఈ రైళ్ల నుండి నీటి ఆవిరి, వేడి మాత్రమే విడుదలవుతాయి. కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి పర్యావరణానికి హాని కలిగించే కాలుష్య కారకాలు విడుదల కాకపోవడం వీటిలో ముఖ్యమైన విషయం. ఈ రైళ్లు చాలా నిశ్శబ్దంగా ప్రయాణిస్తాయి కాబట్టి, రైలులో ప్రయాణికులకు, పట్టాల సమీపంలో నివసించే వారికి ధ్వని కాలుష్యం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవు. డీజిల్ ఇంజిన్లలో జరిగే దహన ప్రక్రియ ఈ రైళ్లలో లేకపోవడమే దీనికి కారణం.

### హైడ్రోజన్ రైలు అంటే ఏమిటి?

రైలు నడవాలంటే శక్తి అవసరం. దానికోసం బొగ్గు, డీజిల్, విద్యుత్ వంటివి ఉపయోగిస్తారు. హైడ్రోజన్ రైలులో మాత్రం శక్తి కోసం హైడ్రోజన్ను వినియోగిస్తారు. రైలును నడపడానికి హైడ్రోజన్ కణాలు (fuel cells) ఆక్సిజన్తో కలిసి విద్యుత్ను ఉత్పత్తి చేస్తాయి. ఆ విద్యుత్ శక్తితో రైలు నడుస్తుంది.

### ఎలా నడుస్తుందంటే...

హైడ్రోజన్ రైళ్లు తమకు అవసరమైన విద్యుత్ను స్వయంగా తయారు చేసుకుంటాయి కాబట్టి, ఎలక్ట్రిఫైడ్ కాని రైల్వే ట్రాక్ల మీద కూడా ప్రయాణించగలవు. వీటికి బయటి నుండి విద్యుత్ అందించాల్సిన అవసరం ఉండదు. ఇది రైల్వే శాఖకు విద్యుత్ లైన్లు వేసే ఖర్చును భారీగా తగ్గిస్తుంది. అంతేకాకుండా, హైడ్రోజన్ ట్యాంకులను నింపడానికి లేదా మార్చడానికి తక్కువ సమయం పడుతుంది. దీనివల్ల అతి తక్కువ సమయంలో రైలు తిరిగి సేవలు అందించడానికి సిద్ధమవుతుంది. మన దేశంలో తయారైన హైడ్రోజన్ రైలు 1200 హెచ్పీ ఇంజిన్ను కలిగి ఉంది. ప్రపంచంలో ఇప్పటికే హైడ్రోజన్ రైళ్లను వాడుతున్న దేశాలు కేవలం 500 నుండి 600 హెచ్పీ సామర్థ్యం ఉన్న రైళ్లను మాత్రమే నడుపుతున్నాయి. ఈ రైలు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలుగా చెప్పవచ్చు.

### ప్రపంచంలో హైడ్రోజన్ రైళ్లు ఎక్కడెక్కడ నడుస్తున్నాయి?

మనకంటే ముందు కొన్ని దేశాలు హైడ్రోజన్ రైళ్లను ఉపయోగిస్తున్నాయి. ఈ రైళ్లను ప్రవేశపెట్టిన మొదటి దేశం జర్మనీ. 2018లో డీజిల్ లోకోమోటివ్లకు ప్రత్యామ్నాయంగా హైడ్రోజన్ రైళ్లను జర్మనీ ప్రారంభించింది. ఆ తర్వాత ఫ్రాన్స్ కూడా ఈ ఏడాది ప్రాంతీయ మార్గాల్లో హైడ్రోజన్ రైళ్లు నడిపేందుకు సిద్ధమవుతోంది. ఇక చైనా హైడ్రోజన్ రైల్వే వ్యవస్థలపై పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. చైనా తన మొదటి హైడ్రోజన్ శక్తితో నడిచే రైలు %×చీూవాూ ఎ%2ను ఇప్పటికే ప్రవేశపెట్టింది. స్వీడన్, యూకే, అమెరికా, జపాన్ దేశాలు కూడా ఈ సాంకేతికతతో రైళ్లను నడిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. మన దేశం ఆగస్టు 31 నాటికి ఈ వ్యవస్థను ప్రజలకు పరిచయం చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

### మన హైడ్రోజన్ రైలు తయారీ ఖర్చు ఎంత?

మన దేశంలో హైడ్రోజన్ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (%×జఖీ%)లో విజయవంతంగా పరీక్షించారు. మన దేశంలో మొదటి హైడ్రోజన్ రైలును హర్యానాలోని జింద్-సోనిపట్ మార్గంలో 89 కిలోమీటర్ల వరకు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. పరీక్షల్లో పాసైన ఈ రైలు ఆగస్టు 31, 2025 ) నాటికి అందుబాటులోకి వస్తుందని %×జఖీ% చీఫ్ తెలిపారు.

హెరిటేజ్ మార్గాల్లో తిప్పే ఈ రైళ్ల టికెట్ ధరపై రైల్వే శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే, ఇవి పర్యాటక, సాంస్కృతిక, చారిత్రక ప్రాంతాల్లో సేవలు అందిస్తాయి కాబట్టి, సాధారణ రైలు టికెట్ కన్నా ధర కొంచెం ఎక్కువగా ఉండవచ్చని రైల్వే అధికారులు చెబుతున్నారు

“హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్” అనే కార్యక్రమం కింద 35 హైడ్రోజన్ రైళ్లను భారతీయ సాంస్కృతిక, పర్యాటక, చారిత్రక ప్రదేశాల్లో నడపాలని రైల్వే శాఖ యోచిస్తోంది. ఈ రైలు సేవలు ప్రారంభమైన తర్వాత వాణిజ్యపరంగా కూడా వీటిని ఉపయోగించాలని రైల్వే శాఖ ఆలోచిస్తోంది. 2030 నాటికి జీరో కార్బన్ ఉద్గారాలను విడుదల చేయాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్య సాధనలో హైడ్రోజన్ రైళ్లు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, ఒక్క హైడ్రోజన్ రైలు తయారీకి 80 కోట్లు ఖర్చవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు, ఈ రైళ్లు నడిచే మార్గాల్లో హైడ్రోజన్ను ఉత్పత్తి చేయడానికి, నిల్వ చేయడానికి, పంపిణీ చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం 70 కోట్లు ఖర్చవుతుందని అంచనా. “హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్” కార్యక్రమం కింద 35 రైళ్లను ప్రవేశపెట్టడానికి దాదాపు 2,800 కోట్లు ఖర్చవుతుందని రైల్వే శాఖ అంచనా వేసింది. వీటికి అవసరమైన సదుపాయాల కోసం మరో 600 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం, పైలట్ ప్రాజెక్టు కింద జింద్-సోనిపట్ రైలు మార్గంలో డీజిల్ ఎలక్ట్రికల్ మల్టిపుల్ యూనిట్ )ను హైడ్రోజన్ రైలుగా మార్చేందుకు 111.83 కోట్ల అంచనా వ్యయంతో పనులు జరుగుతున్నాయి

### పాత డీజిల్ కోచ్, కొత్త టెక్నాలజీ

ఇది ప్రత్యేకంగా కొత్తగా తయారుచేసిన కోచ్ కాదు. గతంలో డీజిల్తో నడిచే డిఈఎంయూ కోచ్ ను హైడ్రోజన్ ఇంధన సెల్ టెక్నాలజీ తో మార్చారు. డీజిల్కు బదులుగా ఇప్పుడు హైడ్రోజన్ వాయువు తో

## దేశంలో హర్యానాలో తొలి రైలు



కాగా.. మొదటి రైలు హర్యానాలోని జింద్, సోనిపేట మధ్య 89 కిలోమీటర్ల దూరం నడుస్తుంది. ఈ రైలుకు 1,200 హెచ్పీ (హార్స్ పవర్) ఇంజిను అమర్చనున్నారు. గంటకు 110 కిలోమీటర్ల వేగంతో నడిచే విధంగా డిజైన్ చేశారు. గత ఏడాది కేంద్ర బడ్జెట్లో హైడ్రోజన్ రైలు ప్రాజెక్టును ప్రకటించారు. రూ.2,300 కోట్లతో 35 హైడ్రోజన్ రైళ్లను తయారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రస్తుతం ఒక కోచ్ నిర్మాణం పూర్తయింది. తాజాగా విజయవంతంగా పరీక్షించారు. ఈ రైళ్ల వల్ల కర్బన ఉద్గారాలు, శబ్దం బాగా తగ్గుతాయి. రాబోయే హైడ్రోజన్-శక్తితో నడిచే రైలు అనేక ఆకట్టుకునే స్పెసిఫికేషన్లను కలిగి ఉంది. ఇది భారతదేశంలో అత్యంత అధునాతన రైళ్లలో ఒకటిగా నిలుస్తుంది. ఈ రైలు నడవడానికి హైడ్రోజన్ ఫ్యూయల్ టెక్నాలజీ వినియోగిస్తారు. హైడ్రోజన్, ఆక్సిజన్ కలిసి విద్యుత్ను ఉత్పత్తి చేస్తాయి. తద్వారా నీటి ఆవిరి మాత్రమే బయటకు వెలువడుతుంది. ఈ రైలు నడిచేందుకు గంటకు 40వేల లీటర్ల నీరు అవసరం అవుతుంది. ఒకసారి ఫ్యూయల్ ట్యాంక్ నింపితే వెయ్యి కిలోమీటర్లు వెళ్లగలదు.

నడిచే విధంగా మార్పులు చేశారు. ఇది వాస్తవానికి ఒక స్మార్ట్ టెక్నాలజీ. ఈ కోచ్లో ఒక ప్రత్యేక పరికరాన్ని ఏర్పాటు చేశారు. దీనిని హైడ్రోజన్ ఇంధన సెల్ వ్యవస్థ అని పిలుస్తారు. దీనికి రెండు విషయాలు అవసరం:

**బి.వి.రమణ**
**94407 40015**

## హైడ్రోజన్ రైళ్ల ప్రయోజనాలు



ఈ రైళ్ల నుండి పొగ లేదా కాలుష్యం రాదు – కేవలం నీటి ఆవిరి మాత్రమే విడుదల అవుతుంది. పర్యావరణానికి ఎటువంటి హాని కలగదు. డీజిల్, కరెంట్తో పోలిస్తే నడిపే ఖర్చు తగ్గుతుంది. 2070 నాటికి “నికర-సున్నా” కార్బన్ ఉద్గారాలను సాధిస్తామని భారతదేశం ప్రపంచానికి హామీ ఇచ్చింది. అంటే, ఎంత కాలుష్యం వ్యాపిస్తుందో అంత తగ్గించే దేశంగా ఇది మారుతుంది. హైడ్రోజన్ రైలు ఈ దిశలో ఒక పెద్ద అడుగు. ఇది పర్యావరణాన్ని రక్షించడమే కాకుండా, భవిష్యత్ రైళ్లను నడిపే విధానాన్ని కూడా మారుస్తుంది. జనాభా పెరుగుతున్న క్రమంలో ఇలాంటి అత్యాధునిక వాహన సౌకర్యాలు అందుబాటులోకి రావడం ఎంతో శ్రేయస్కరంగా ప్రజలు చూస్తున్నారు. మరీ ముఖ్యంగా కాలుష్యం అధికంగా ఉండే దేశాల్లో ఇలాంటి రైళ్లు పర్యావరణానికే కాదు ప్రజలకు మంచిదే అంటున్నారు.

# మాంచెస్టర్ టెస్ట్ హీరోలు.. రాహుల్ తప్ప, ఆ ముగ్గురికి క్రెడిట్ ఇచ్చిన ఎల్ఎస్జీ







మాంచెస్టర్ టెస్టులో వీరోచితంగా పోరాడి ఇంగ్లండ్ గెలుపును అడ్డుకున్న టీమిండియా హీరోలు కేఎల్ రాహుల్, శుభ్మన్ గిల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తుంది. అభిమానులు, విశ్లేషకులు, వారు, వీరు అన్న తేడా లేకుండా అందరూ పై నలుగురిని కొనియాడుతున్నారు. ఈ మ్యాచ్లో 311 పరుగులు వెనుకపడి రెండో ఇన్నింగ్స్ను ప్రారంభించిన భారత్ (నాలుగో రోజు).. ఖాతా తెరవకుండానే యశస్వి జైస్వాల్ (0), సాయి సుదర్శన్ (0) వికెట్లు కోల్పోయింది.ఈ దశలో కేఎల్ రాహుల్ (90), శుభ్మన్ గిల్ (103) న భూతో న భవిష్యతి అన్న రీతిలో బ్యాటింగ్ చేసి మూడో వికెట్కు రికార్డు స్థాయిలో 188 పరుగులు జోడించారు. ఆతర్వాత వాషింగ్టన్ సుందర్ (101 నాటౌట్), రవీంద్ర జడేజా (107 నాటౌట్) వీరోచిత శతకాలు బాది మ్యాచ్ను డ్రా చేశారు.పై నలుగురిలో గిల్, జడ్డూ, సుందర్ సెంచరీలు చేయగా.. రాహుల్ తృటిలో ఆ మార్కును చేజార్చుకున్నాడు. స్టోక్స్ అద్భుతమైన బంతితో వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో రాహుల్ మూడంకెల స్కోర్ను చేరుకోలేకపోయాడు. రాహుల్ సెంచరీ చేయకపోయినా, చారిత్రక ఇన్నింగ్స్ ఆడి, ఇంగ్లండ్ గెలుపును అడ్డుకునేందుకు తొలి మెట్టు పేర్చాడు.అంకెల విషయాన్ని పక్కన పెడితే సున్నాకే 2 వికెట్లు కోల్పోయిన దశలో గిల్తో పాటు రాహుల్ ప్రదర్శించిన పోరాటపటిమ చరిత్రలో నిలిచిపోతుంది. మూడంకెల స్కోర్ అందుకోలేకపోయాడన్న విషయం తప్పించి, సెంచరీలు చేసిన గిల్, జడ్డూ, సుందర్తో పాటు రాహుల్ను కూడా వేనోళ్ల పొగడాల్సిందే. ఇదిలా ఉంటే, ఐపీఎల్లో రాహుల్ మాజీ ఫ్రాంచైజీ అయిన లక్నో సూపర్ జెయింట్స్ మాత్రం అతని ఇన్నింగ్స్ను విస్మరించి, మిగతా ముగ్గురికి క్రెడిట్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. ఇవాళ (జులై 28) ఉదయం ఎల్ఎస్జీ తమ అధికారిక సోషల్మీడియా ఖాతాలను నుంచి పోస్ట్ చేస్తూ..

అంటూ గిల్, జడ్డూ, సుందర్కు మాత్రమే క్రెడిట్ ఇచ్చింది. ఇందులో రాహుల్ ప్రస్తావన లేకపోవడాన్ని క్రికెట్ అభిమానులు తప్పుబడుతున్నారు. రాహుల్ అంటే ఎందుకంత చిన్న చూపు అంటూ ఎల్ఎస్జీకి అక్షింతలు వేస్తున్నారు. ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా మ్యాచ్ భారత్ నుంచి చేజారకుండా ఉండటంలో రాహుల్ది కూడా ప్రధానపాత్ర అని అతని అభిమానులు అంటున్నారు. కాగా, ఎల్ఎస్జీ యాజమాన్యానికి రాహుల్ విషయంలో ఇలా ప్రవర్తించడం కొత్తేమీ కాదు. రాహుల్ తమ ఫ్రాంచైజీని వదిలి ఢిల్లీకి వెళ్లాడన్న అక్కసుతో వీలు చిక్కినప్పుడల్లా

# చాంపియన్గా దివ్య దేశ్ముఖ్



ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్ ఫైనల్లో యువ తరంగం దివ్య దేశ్ముఖ్ సత్తా చాటింది. తెలుగు తేజం కోనేరు హంపి ని 2.5–1.5తో ఓడించి.. మహిళల చెస్ ప్రపంచకప్ టైటిల్ గెలిచిన భారత తొలి క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. జార్జియాలోని బతూమీ వేదికగా సోమవారం జరిగిన టై బ్రేకర్లో హంపీ తొలుత నల్ల పావులతో ఆడగా.. దివ్యతో కలిసి డ్రా చేసుకుంది. పదిహేను నిమిషాల పాటు సాగిన గేమ్లో 81 ఎత్తుల తర్వాత ఇద్దరూ డ్రాకు అంగీకరించారు. అనంతరం పదిహేను నిమిషాల రెండో ర్యాపిడ్ మ్యాచ్లో 38 ఏళ్ల హంపి తెల్ల పావులతో ఆడగా.. దివ్య నల్ల పావులతో ఎత్తులు వేసింది. అయితే, ఈ టై బ్రేక్లో 38 ఏళ్ల హంపి చేసిన తప్పిదాల ఫలితంగా 19 ఏళ్ల దివ్య చాంపియన్గా అవతరించింది.ఈ గెలుపుతో దివ్య గ్రాండ్ మాస్టర్గా ప్రమోషన్ పొందడంతో పాటు.. క్యాండిడేట్స్ టోర్నమెంట్కు అర్హత సాధించింది. ఇక హంపిపై గెలిచిన అనంతరం దివ్య తీవ్ర భావోద్వేగానికి లోనైంది.“ఇలా నేను గ్రాండ్ మాస్టర్ అవుతానని ఊహించలేదు. నా విధిరాతలో ఇది ఉంది. ఈ టోర్నమెంట్ ఆరంభానికి ముందు నాకు ఈ హోదా లేదు. ఈ విజయం నాకెంతో విలువైనది. ఇంకా నేను సాధించాల్సినవి చాలానే ఉన్నాయి. ఇది కేవలం ఆరంభం మాత్రమే” అంటూ దివ్య దేశ్ముఖ్ ఎమోషనల్ అయింది. ఈ సందర్భంగా దివ్య తల్లి ఆమెను అక్కున చేర్చుకుని.. విజయ గర్వంతో ఉప్పొంగిపోయారు. దివ్య కంటే ముందు కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, ఆర్.వైశాలి గ్రాండ్ మాస్టర్ హోదా పొందారు.టైబ్రేక్లలో 10 నిమిషాల చొప్పున రెండు రాపిడ్ మ్యాచ్లు ఆడాల్సి ఉంటుంది. ప్రతి కదలిక తర్వాత 10 సెకన్ల ఇంక్రిమెంట్ ఉంటుంది. స్కోరు సమంగా ఉంటే, ప్రతి కదలిక తర్వాత మూడు సెకన్ల ఇంక్రిమెంట్లతో రెండు, ఐదు నిమిషాల మ్యాచ్లు ఆడతారు. టై కొనసాగితే, ప్రతి కదలిక తర్వాత రెండు సెకన్ల ఇంక్రిమెంట్లతో మూడు నిమిషాల చొప్పున రెండు బ్లిట్జ్ మ్యాచ్లు ఆడాలి.

# గాయంపై అప్డేట్.. ఫొటోలు షేర్ చేసిన పంత్.. పోస్ట్ వైరల్

టీమిండియా క్రికెటర్ రిషభ్ పంత్ తన గాయంపై అప్డేట్ అందించాడు. ప్రస్తుతం తాను కోలుకుంటున్నానని.. తిరిగి మైదానంలో అడుగుపెట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నాడు. ఈ సందర్భంగా.. తన కాలి గాయం తాలూకు ఫొటోలు షేర్ చేసిన పంత్.. కష్టకాలంలో తనకు మద్దతుగా నిలిచిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు. 2022లో జరిగిన కారు ప్రమాదంలో అదృష్టవశాత్తూ.. ప్రాణాపాయం నుంచి బయటపడిన పంత్ దాదాపు ఏడాది పాటు ఆటకు దూరమయ్యాడు. గతేడాది ఐపీఎల్తో రీఎంట్రీ ఇచ్చిన ఈ వికెట్ కీపర్ బ్యాటర్.. టీమిండియా తరఫున పునరాగమనంలోనూ అదరగొడుతున్నాడు.తాజాగా ఇంగ్లండ్తో టెండుల్కర్– ఆండర్సన్ ట్రోఫీ టెస్టు సిరీస్లోనూ పంత్ సత్తా చాటాడు. నాలుగు టెస్టుల్లో కలిపి 479 పరుగులు సాధించాడు. లీడ్స్లో జరిగిన తొలి టెస్టులో రెండు ఇన్నింగ్స్లోనూ శతకాలు (134, 118)బాదిన ఈ ఎడమచేతి వాటం బ్యాటర్.. ఎడ్జ్బాస్టన్ టెస్టులో రెండో ఇన్నింగ్స్లో అర్ధ శతకం (65)తో సత్తా చాటాడు.ఇక లార్డ్స్ మైదానంలోనూ హాఫ్ సెంచరీ(74) బాదిన పంత్.. మాంచెస్టర్ టెస్టు సందర్భంగా గాయపడినప్పటికీ వీరోచిత అర్ధ శతకం (54)తో మెరిశాడు. క్రిస్ వోక్స్ బౌలింగ్లో రివర్స్ స్వీప్ షాట్ ఆడబోయిన పంత్.. కుడికాలి బొటనవేలికి బంతి బలంగా తాకింది. దీంతో కాలు ఉబ్బిపోవడంతో పాటు.. బొటనవేలు ఫ్రాక్చర్ అయింది.ఈ క్రమంలో 37 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రిటైర్డ్ హర్ట్గా వెనుదిరిగిన పంత్.. జట్టు అవసరాల దృష్ట్యా తిరిగి బ్యాటింగ్ దిగాడు. మరో 17 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. పంత్ పోరాట పటిమ కారణంగానే తొలి ఇన్నింగ్స్లో 358 పరుగులు చేయగలిగింది టీమిండియా.అనంతరం ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్లో 669 పరుగులు చేసి సవాలు విసరగా.. భారత్ ఐదో రోజు ఆఖరి సెషన్ వరకు అద్భుతంగా పోరాడి.. మ్యాచ్ను డ్రా చేసుకుంది. ఇక వేలి నొప్పి కారణంగా పంత్ ఐదో టెస్టుకు దూరమయ్యాడు. అతడి స్థానంలో నారాయణన్ జగదీశన్కు బీసీసీఐ పిలుపునిచ్చింది.ఇదిలా ఉంటే..

తన గాయం గురించి స్పందిస్తూ.. “నేను త్వరగా కోలుకోవాలంటూ నా శ్రేయోలాభిలాషుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. నిజానికి నేను దృఢంగా ఉండటానికి మీ ప్రేమాభిమానాలే కారణం.గాయం పూర్తిగా నయమైన తర్వాత నేను రిహాబిలిటేషన్ మొదలుపెడతాను. తిరిగి మైదానంలో అడుగుపెట్టే ప్రక్రియ ప్రారంభిస్తాను. ఓపికగా ఎదురుచూస్తూ.. నా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు సిద్ధమవుతాను.దేశం కోసం ఆడటమే నా జీవితంలోని అత్యంత ఉత్తమమైన, గర్వకారణమైన క్షణం. త్వరలోనే మళ్లీ మైదానంలో




దిగాలని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా” అని పంత్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నాడు. ఈ మేరకు అతడు చేసిన ట్వీట్ వైరల్గా మారింది.కాగా టెండుల్కర్– ఆండర్సన్ ట్రోఫీలో గిల్ సేన 1–2తో వెనుకబడి ఉంది. లండన్లోని ఓవల్ మైదానంలో చివరిదైన ఐదో టెస్టు గెలిస్తేనే టీమిండియా 2–2తో సిరీస్ సమం చేయగలుగుతుంది.

# గొప్పగా హాకీ ‘శత’ వసంతం




మహాబలిపురం: భారత హాకీ స్వర్ణోత్సవాన్ని (వందేళ్ల పండగను) గొప్పగా నిర్వహించేందుకు హాకీ ఇండియా (హెచ్ఐ) ఏర్పాట్లు చేస్తోంది. అలాగే శత వసంతం సందర్భంగా రాష్ట్ర హాకీ సంఘాలకు నిధుల వితరణను పెంచింది. సీనియర్, జూనియర్ అంతర్జాతీయ, జాతీయ, మహిళల టోర్నీల నిర్వహణ కోసం అందజేసే గ్రాంట్ల మొత్తాన్ని కూడా గణనీయంగా హెచ్చింపు చేసింది. క్షేత్రస్థాయిలో జరిగే ఈవెంట్ల నిర్వహణను ప్రోత్సహించేలా ఆర్థిక సాయాన్ని పెంచింది. ఏదేని రాష్ట్రంలో ఇకపై పురుషుల, మహిళల సీనియర్ జాతీయ చాంపియన్షిప్ జరిగితే రూ. 70 లక్షలు గ్రాంట్గా అందజేయనుంది. అదే జూనియర్, సబ్%–%జూనియర్ స్థాయి ఈవెంట్లను నిర్వహిస్తే రూ. 30 లక్షలు ఇవ్వనున్నట్లు హెచ్ఐ ప్రకటించింది. దీంతో పాటు రాష్ట్ర స్థాయి, జిల్లా టోర్నీల నిర్వహణ కోసం రూ. 25 లక్షలు ఇస్తామని ప్రకటించింది. నవంబర్ 7న దేశవ్యాప్తంగా హాకీ వందేళ్ల స్వర్ణోత్సవ సంబరాన్ని అంబరాన్నంటేలా నిర్వహిస్తారు. నిధుల పెంపుదలతో ఆయా రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాలు మరింత పెరిగేందుకు దోహదం చేస్తుంది. దీంతో పాటు ఈవెంట్ను ఘనంగా నిర్వహించే ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని హెచ్ఐ భావిస్తోంది. దీంతో టోర్నీ ఆకర్షణీయగా మారుతుంది. అదనపు హంగులతో నిర్వహించబడుతుంది. నిష్ణాతులైన రిఫరీలు, అధికారుల మార్గదర్శనంలో జరగడం వలన పోటీల నాణ్యత కూడా పెరుగుతుంది. ప్లేయర్లకు వసతులు పెరుగుతాయి. కొత్తగా మరెంతో మంది ఉత్సాహంగా హాకీ క్రీడను కెరీర్గా ఎంచుకుంటారు. ఇలా బహుముఖ ప్రయోజనాలు కలుగుతాయని హాకీ ఇండియా బలంగా నమ్ముతోంది. ఆటగాళ్లే కాదు హాకీ క్రీడ కోసం పనిచేసే అధికారులు, కోచ్లు, ఫిజియోలకు ఒనగూరే ప్రయోజనాలూ ఇందులో ఇమిడి ఉంటాయి. వీళ్లందరి భవిష్యత్తుకు భరోసా పెరుగుతుంది. శత వసంతాల హాకీ మైలురాయి ఘనతకు గుర్తుగా జాతీయ స్థాయి వేడుకలే కాదు... పోటీలు కూడా హాకీని మరింత శోభాయమానం చేయనుంది. ‘హాకీ%–%100’ను చిరస్మరణీయంగా మలిచేందుకు మహిళలు, పురుషుల విభాగాల్లో ఒకే సమయం దేశ వ్యాప్తంగా వెయ్యి చొప్పున మ్యాచ్లు నిర్వహించేందుకు హెచ్ఐ ఏర్పాట్లు చేస్తోంది.మహిళల్లో, పురుషుల్లో 18 వేల మంది చొప్పున ఏకంగా 36 వేలమంది క్రీడాకారులు ఈ పోటీల్లో ఒకేసారి పాల్గొనబోతున్నారు. మన హాకీ స్వర్ణ శకం వెయ్యేళ్లు గుర్తుండిపోయేలా, భవిష్యత్ తరాలకు మన హాకీ ప్రభ, శోభ తెలిసేలా వందేళ్ల వేడుక ఉంటుందని హెచ్ఐ అధ్యక్షుడు దిలిప్ టిర్కీ తెలిపారు.

# ప్రపంచ యూనివర్సిటీ క్రీడల్లో భారత అమ్మాయి అంకితకు రజతం







రినె–రుర్ ఎసెన్ (జర్మనీ): ప్రపంచ యూనివర్సిటీ క్రీడల్లో భారత స్టీపుల్ఛేజర్ అంకిత ధ్యాని రజత పతకంతో మెరిసింది. మహిళల 3000 మీటర్ల పోటీలో అంకిత 9 నిమిషాల 31.99 సెకన్లలో లక్ష్యాన్ని చేరి రెండో స్థానంలో నిలవగా... పురుషుల 4 100 మీటర్ల రిలేలో భారత జట్టుకు కాంస్య పతకం దక్కింది. ఆదివారంతో ఈ టోర్నీ ముగియగా... చివరి రోజు భారత్ ఖాతాలో రెండు పతకాలు చేరాయి. ఓవరాల్గా ఈ క్రీడల్లో భారత్ 12 పతకాలు (2 స్వర్ణాలు, 5 రజతాలు, 5 కాంస్యాలు) సాధించింది. మహిళల స్టీపుల్ఛేజ్లో 23 ఏళ్ల అంకిత తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో వెండి వెలుగులు విరజిమ్మింది. అంతకుముందు హీట్స్లో అగ్రస్థానంతో ఫైనల్కు చేరిన అంకిత... తుది రేసులోనూ జోరు కనబర్చి మిల్లీ సెకన్ల తేడాతో స్వర్ణానికి దూరమైంది. ఈ క్రమంలో తన గత వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కంటే 7 సెకన్ల టైమింగ్ను మెరుగు పరుచుకోవడం విశేషం. పురుషుల 4100 మీటర్ల రిలే టీమ్ రేసులో లాలు ప్రసాద్ భోయ్, అనిమేశ్, మణికంఠ, మృత్యుం జయరాంతో కూడిన భారత జట్టు 38.89 సెకన్లలో లక్ష్యాన్ని చేరి కాంస్య పతకం గెలుచుకుంది. దక్షిణ కొరియా (38.50 సెకన్లు), దక్షిణాఫ్రికా (38.80 సెకన్లు) జట్లు వరుసగా స్వర్ణ, రజతాలు నెగ్గాయి. మహిళల 4100 మీటర్ల రిలే టీమ్ విభాగంలో అనఖ బిజుకుమార్బీ దివ్యనిబ జాలా, రష్దీప్ కౌర్, రూపాల్తో కూడిన భారత జట్టు 2 నిమిషాల 35.8 సెకన్లలో లక్ష్యాన్ని చేరి ఐదో స్థానంలో నిలిచింది. పురుషుల 4100 మీటర్ల రిలేలో విశాల్, అశ్విన్, జెరోమ్, బాలకృష్ణతో కూడిన భారత జట్టు 3 నిమిషాల 6.5 సెకన్లతో ఐదో స్థానానికి పరిమితమైంది. రేస్ వాక్లో భారత పురుషుల, మహిళల అథ్లెట్లు టాప్–10లో చోటు దక్కించుకోలేకపోయారు. అంతకుముందు మహిళల 20 కిలోమీటర్ల రేస్వాక్ టీమ్ విభాగంలో సెజల్ సింగ్, మునిత ప్రజాపతి, మాన్సి నేగితో కూడిన .

# ఐదులో నాలుగు చైనాకే...





చాంగ్జౌ: బ్యాడ్మింటన్ సీజన్లోని చివరి వరల్డ్ టూర్ సూపర్–1000 టోర్నీ చైనా ఓపెన్లో చైనా క్రీడాకారులు తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. మొత్తం ఐదు విభాగాలకుగాను నాలుగు విభాగాల్లో టైటిల్స్ దక్కించుకున్నారు. పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్, డబుల్స్, మిక్స్డ్ డబుల్స్ విభాగాల్లో చైనా క్రీడాకారులే ఫైనల్ చేరుకున్నారు. ఫలితంగా విన్నర్స్, రన్నరప్గా చైనా ప్లేయర్లే నిలిచారు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ రెండో ర్యాంకర్ షి యు కి (చైనా) 64 నిమిషాల్లో 14–21, 21–14, 21–15తో ప్రపంచ 23వ ర్యాంకర్ వాంగ్ జెంగ్ జింగ్ (చైనా)పై గెలిచాడు. మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ రెండో ర్యాంకర్ వాంగ్ జి యి (చైనా) 39 నిమిషాల్లో 21–8, 21–13తో ప్రపంచ మూడో ర్యాంకర్ హాన్ యువె (చైనా)పై విజయం సాధించింది. మహిళల డబుల్స్ ఫైనల్లో ప్రపంచ నంబర్వన్ జోడీ లియు షెంగ్ షు–టాన్ నింగ్ (చైనా) 69 నిమిషాల్లో 24–22, 17–21, 21–14తో ప్రపంచ ఏడో ర్యాంక్ జాంగ్ షు జియాన్–జియా యి ఫాన్ (చైనా) ద్వయంపై నెగ్గింది. మిక్స్డ్ డబుల్స్ ఫైనల్లో ప్రపంచ నంబర్వన్ జంట ఫెంగ్ యాన్ జె%–%హువాంగ్ డాంగ్ పింగ్ 47 నిమిషాల్లో 23–21, 21–17తో ప్రపంచ రెండో ర్యాంక్ జోడీ జియాంగ్ జెన్ బాంగ్–వె యా జిన్ (చైనా)పై గెలుపొందింది. పురుషుల డబుల్స్ విభాగంలో ప్రపంచ 210వ ర్యాంక్ జోడీ ఫజర్ అల్ఫియాన్–మొహమ్మద్ షోహిబుల్ ఫిక్రీ (ఇండోనేసియా) ద్వయం 21–15, 21–14తో ప్రపంచ రెండో ర్యాంక్ జోడీ ఆరోన్ చియా%–%సో వుయ్ యిక్ (మలేసియా)పై సంచలన విజయం సాధించి టైటిల్ను దక్కించుకుంది. పురుషుల, మహిళల సింగిల్స్ విజేతలకు 1,40,000 డాలర్ల చొప్పున (రూ. 1 కోటీ 21 లక్షలు) ప్రైజ్మనీతోపాటు 12,000 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్, మిక్స్డ్ డబుల్స్ విజేత జోడీలకు 1,48,000 డాలర్ల చొప్పున పాయింట్లు దక్కాయి.

# ఆగస్టు 1న భారత ఫుట్బాల్ జట్టు ప్రధాన కోచ్ను నియమించనుంది

భారత పురుషుల ఫుట్బాల్ జట్టు తదుపరి ప్రధాన కోచ్ను ఆగస్టు 1న ప్రకటించనున్నారు, జాతీయ సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ ఇక్కడ సమావేశమవుతుంది, ఖాళీగా ఉన్న పదవికి ఖలీద్ జమీల్ ముందంజలో ఉన్నాడు. ముగ్గురు సభ్యుల షార్ట్–లిస్టులో ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ టెక్నికల్ కమిటీకి జమీల్ ప్రాధాన్యత గల అభ్యర్థిగా కనిపిస్తున్నప్పటికీ, భారత మాజీ కోచ్ స్టీఫెన్ కాన్స్టాంటైన్ కూడా అత్యున్నత పదవికి పోటీలో ఉన్నాడు. అవును, పురుషుల సీనియర్ జాతీయ జట్టు ప్రధాన కోచ్పై నిర్ణయం తీసుకోవడానికి ఆగస్టు 1న ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశమవుతోంది” అని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.”షార్ట్–లిస్ట్ చేయబడిన ముగ్గురు అభ్యర్థుల సివిలు మరియు వారు వేతనంగా ఏమి కోరుకుంటున్నారో సభ్యులకు ఇవ్వబడింది” అని ఆయన జోడించారు.ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఒకే పాయింట్ ఎజెండా ఉంది – పురుషుల సీనియర్ జాతీయ జట్టు ప్రధాన కోచ్ నియామకం. యొక్క ప్రస్తుత ఆర్థిక పరిమితుల దృష్ట్యా, కొత్త ప్రధాన కోచ్గా మనోలో మార్క్వెజ్ స్థానంలో జమీల్ ఫేవరెట్ అవుతాడు. 48 ఏళ్ల జమీల్ ప్రస్తుతం ఇండియన్ సూపర్ లీగ్ జట్టు జంషెడ్పూర్ తో ఉన్నందున, అతను వెంటనే రోడ్డుపైకి వచ్చి జాతీయ జట్టు అసైన్మెంట్లకు సిద్ధంగా ఉండవచ్చు.సెప్టెంబర్లో అంతర్జాతీయ మ్యాచ్ విండో ఉంది మరియు భారతదేశం అక్టోబర్ 9న వారి ఆసియా కప్ క్వాలిఫైయింగ్ రౌండ్ ఆటలను ఆడుతుంది మరియు 14ు సింగపూర్తో హోమ్ అండ్ అవే మ్యాచ్.భారత మాజీ మిడ్ఫీల్డర్ మరియు ఇప్పుడు ప్రో లైసెన్స్ పొందిన కోచ్ అయిన జమీల్ 2023–24 మరియు 2024–25 సీజన్లకు కోచ్ ఆఫ్ ఇయర్గా ఎంపికయ్యాడు.ఈ నెల ప్రారంభంలో తో విడిపోయే ముందు మార్క్వెజ్ ద్వంద్వ పాత్రలో ఉన్నాడు. అతను జట్టు గోవాకు ఒకేసారి ప్రధాన కోచ్గా ఉన్నాడు.కానీ జమీల్కు భారత ఉద్యోగం వస్తే ద్వంద్వ పాత్ర కూడా చేస్తాడా లేదా జంషెడ్పూర్ లో తన పనిని వదిలివేస్తాడా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు.”ఇది ఎగ్జిక్యూటివ్ కమిటీ పిలుపు మరియు సభ్యులు వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు” అని మూలం జోడించింది.అవసరమైతే, ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రధాన కోచ్ పదవికి మరిన్ని పేర్లను కోరవచ్చుని కూడా చెప్పింది.”ఆసియా మరియు భారతీయ ఫుట్బాల్ పర్యావరణ వ్యవస్థపై లోతైన అవగాహన ఉన్న కోచ్ను నియమించడం జాతీయ జట్టు తక్షణ మరియు భవిష్యత్తు విజయానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందనే ఉమ్మడి అభిప్రాయం చర్చల నుండి కీలకమైనది” అని శనివారం తెలిపింది.పరంగా అంతర్జాతీయ అనుభవం పరంగా, కాన్స్టాంటైన్ జమిల్ కంటే చాలా ముందున్నాడు. ఆంగ్లో–సైప్రియట్ గతంలో రెండుసార్లు భారత జట్టుకు నాయకత్వం వహించాడు – 2002 నుండి 2005 వరకు మరియు 2015 నుండి 2019 ఆసియా కప్ వరకు.62 ఏళ్ల ప్రో లైసెన్స్ హోల్డర్ 2022–23లో ఇండియన్ సూపర్ లీగ్లో తూర్పు బెంగాల్కు కూడా కోచ్గా ఉన్నాడు మరియు ఇటీవల వరకు పాకిస్తాన్కు ప్రధాన కోచ్గా ఉన్నాడు.అతను గతంలో నేపాల్, మలావి మరియు రువాండా వంటి దేశాలకు ప్రధాన కోచ్గా పనిచేశాడు.మాజీ కెప్టెన్ %×వీ% విజయన్ నేతృత్వంలోని సాంకేతిక కమిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీకి పంపిన షార్ట్–లిస్టులోని మూడవ పేరు 52 ఏళ్ల స్టీఫన్ టార్కోవిక్, అతను గతంలో 2020 నుండి 2022 వరకు స్లోవేకియా జాతీయ జట్టుకు కోచ్గా పనిచేశాడు. అతను 2023–2024లో కిర్గిజ్స్తాన్ కోచ్గా ఉన్నాడు.



సూర్య
విజయవాడ
మంగళవారం
29 జూలై 2025



suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# ట్రెండింగ్‌లో దూసుకెళ్తున్న కింగ్‌డమ్




విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న “కింగ్‌డమ్” సినిమా టికెట్స్ హాట్ కేక్స్‌లా అమ్ముడవుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా టికెట్ బుకింగ్స్ ఓపెన్ కాగా...24 గంటల్లోనే 30 వేల టికెట్స్ సేల్ అయ్యాయి. దీంతో “కింగ్‌డమ్” సినిమా టికెట్ బుకింగ్ ప్లాట్ ఫామ్స్ లో ట్రెండ్ అవుతోంది. ఈ సినిమా మీద ఆడియెన్స్ ఎంత ఇంట్రెస్ట్ గా ఉన్నారో ఈ టికెట్ బుకింగ్స్ తో తెలుస్తోంది. మరోవైపు ఓవర్సీస్ లోనూ ప్రీ సేల్స్ లో “కింగ్‌డమ్” జోరు చూపిస్తోంది. ప్రేక్షకుల నుంచి వస్తున్న ఈ క్రేజ్ చూసిన మేకర్స్ కింగ్డమ్ కు పెద్ద ఎత్తున ప్రీమియర్స్ వేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ నెల 30న “కింగ్‌డమ్” ప్రీమియర్ షోస్ పడనున్నాయి. రీసెంట్ గా రిలీజ్ చేసిన “కింగ్‌డమ్” ట్రైలర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ కు బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ రావడంతో సినిమా మీద మరింత హైప్ క్రియేట్ అవుతోంది. అన్నాదమ్ముల అనుబంధం నేపథ్యంగా సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా మూవీగా “కింగ్‌డమ్” ప్రేక్షకుల్లో కావాల్సినంత బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాతో విజయ్‌కు బ్లాక్ బస్టర్ పక్కా అనే అంచనాలు ఏర్పడుతున్నాయి. “కింగ్‌డమ్” సక్సెస్ పై అటు నిర్మాణ సంస్థ సితార ఎంటర్ టైన్ మెంట్స్, డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి కూడా పూర్తి కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.

## ‘అర్జున్ చక్రవర్తి’ ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్

విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా ‘అర్జున్ చక్రవర్తి’. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఈ రోజు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హను రాఘవపూడి సినిమా టీజర్ ని లాంచ్ చేశారు. ఓ కబడ్డీ ఆటగాడి నిజజీవితాన్ని ఆధారంగా తీసుకొని రూపొందిన ఈ మూవీ టీజర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. సినిమాని బిగ్ స్క్రీన్‌పై చూడాలనే క్యూరియాసిటీని టీజర్ మరింతగా పెంచింది. టీజర్




లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర మాట్లాడుతూ..ఒక తల్లి బిడ్డకు జన్మనివ్వడానికి 9నెలలు మోస్తుంది. నేను కూడా ఈ సినిమాని మీకు చూపించడానికి తొమ్మిదేళ్లుగా మోశాను. నేను 12 ఏళ్ల పిల్లాడిగా ఉన్నప్పుడు ఒక పర్సన్ ని కలిసాను. ఆ పర్సన్ పేరు అర్జున్ చక్రవర్తి. ఆయన దగ్గర నేను కబడ్డీ ట్రైనింగ్ కోసం వెళ్ళినప్పుడు ఆయన ఒక కథ చెప్పారు. అది నా మనసులో అలాగా నాటుపోయింది. ఆ కథని ఎలాగైనా ప్రపంచానికి చెప్పాలి భావించను. అలా ఈ కథ నేను డైరెక్టర్ కావడానికి డ్రైవ్ చేసింది. నిర్మాత శ్రీని గారికి కథ చెప్పిన తర్వాత ఆయనకి నచ్చింది. వెంటనే ఓకే చెప్పారు. నాకు చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. నేను అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువైంది. అయినప్పటికీ ఆయన ఎక్కడ కూడా రాజీ పడకుండా ప్రాజెక్టుకు కావలసిన ప్రతిదీ అద్భుతంగా సమకూర్చారు. ఆయన సపోర్ట్ లేకుండా ఈ సినిమా నేను చేసే వాడినే కాదు. ఈ ఆరేళ్ల జర్నీలో ఆయన ప్రతి మూమెంట్ లో సపోర్ట్ చేశారు. ఈ సినిమాని 120 లొకేషన్స్ లో షూట్ చేశాం. మా హీరో విజయ్ గారు ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఎలాంటి ఫిజికల్ ట్రాన్స్ఫర్మేషన్ కావాలన్నా అది చేసి చూపించారు. మైనస్ డిగ్రీల్లో షూట్ చేసాం. డిఓపి జగదీష్ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేసాడు. మేము అనుకున్నది తీయడానికి ఎంతకైనా సాహసించారు. సినిమాలో మ్యూజిక్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్ లో ఉంటుంది. మా హీరోయిన్ సిజ్జా రోజ్ చాలా హార్డ్ వర్క్ చేసింది. సినిమా కోసం తెలుగు కూడా నేర్చుకుంది. ఈ సినిమా ప్రొడక్షన్ డిజైన్ అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. మా సినిమా టీజర్ లాంచ్ చేసిన డైరెక్టర్ హను గారికి ధన్యవాదాలు. ఈ సినిమా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో ఉంటుంది. అందరికీ నచ్చుతుంది.

## ఆగస్టు 8 న సత్య దేవ్ నటించిన అరేబియా కడలి

భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన ఎంటర్టైన్మెంట్ ప్లాట్‌ఫామ్ అయిన ప్రైమ్ వీడియో, తన తాజా తెలుగు ఒరిజినల్ సిరీస్ అరేబియా కడలిని ఆగస్టు 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. భావోద్వేగాలతో నిండిన ఈ సర్వైవల్ డ్రామాను ప్రముఖ దర్శకులు క్రిష్ జాగర్లమూడి మరియు చింతకింది శ్రీనివాసరావు రూపొందించగా, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై వై. రాజీవ్ రెడ్డి మరియు సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఈ అద్భుతమైన సిరీస్‌కు దర్శకత్వం వహించినది వి.వి. సూర్య కుమార్. అరేబియా కడలిలో ప్రముఖ నటులు సత్యదేవ్ మరియు ఆనంది ప్రధాన పాత్రల్లో నటించగా, నాజర్, రఘు బాబు, దలీప్ తాహిల్, పూనమ్ బజ్వా, ప్రభావతి, హర్ష్ రోషన్, ప్రత్యూష సాధు, కోట జయరాం, వంశీ కృష్ణ, భరత్ భాటియా, చంద్ర ప్రతాప్ ఠాకూర్, డానిష్ భట్, రవి వర్మ, అమిత్ తివారి, నిహార్ పాండ్యా, ఆలోక్ జైన్ వంటి ప్రతిభావంతులైన నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సిరీస్ ప్రైమ్ వీడియోలో భారతదేశంతో పాటు 240కి పైగా దేశాలు మరియు వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఆగస్టు 8న విడుదల కానుంది. ఈ కల్పిత కథాని కలో ప్రత్యర్థి గ్రామాల నుండి వచ్చిన మత్స్యకారులు అనుకోకుండా అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించి, ఓ విదేశీ ప్రాంతంలో బందీలుగా మారిన విషాదకర సంఘటనను హృదయానికి తాకేలా అరేబియా కడలి చిత్రీకరించారు. ఈ కథలో రెండు ప్రధాన ప్రయాణాలు ఉంటాయి బదిరి అతని సహచర మత్స్యకారుల సముద్రపు ప్రమాదాలు, బందీ జీవితంబీ అలాగే వ్యవస్థను ఎదిరించే ధైర్యవంతమైన మహిళగా గంగా ఎదుగుదల. ఈ ప్రయాణాల్లో వారు అనుకోని స్నేహాలు ఏర్పరచుకుంటారు, కొత్త సంబంధాలు నిర్మించుకుంటారు, శక్తివంతమైన శత్రువులను ఎదుర్కొంటారు. అరేబియా కడలి అనేది సహనానికి, విపత్తులో పుట్టిన సోదరతత్వానికి, స్వేచ్ఛ కోసం జరిగే పోరాటానికి అంకితమైన ఆకట్టుకునే కథ.





# బాక్సాఫీస్ షేక్

భారతీయ సినిమా ప్రస్తుతం వరల్డ్ సినిమాకు ధీటుగా మూవీస్ చేస్తుంది. కళ్లు చెదిరే అద్భుతాలు.. విజువల్ గ్రాండియర్ మన దగ్గర చేస్తున్నారు. ఇదివరకు హాలీవుడ్ సినిమాలు చూసి మనం సినిమాలు చేసే వాళ్లం. కానీ ఇప్పుడు అక్కడ వాళ్లు మన ఇండియన్ సినిమాలను.. కథలను రిఫరెన్స్‌గా తీసుకుని సినిమాలు చేసే రేంజ్‌కి ఎదిగాం. ఇప్పటికే హాలీవుడ్ సినిమాల రేంజ్ కి ఇండియన్ సినిమాలు ప్రభావం చూపిస్తున్నాయి. రాబోతున్న మరికొన్ని క్రేజీ కాంబినేషన్స్ కూడా వరల్డ్ వైడ్‌గా సినీ ప్రియులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. సంథింగ్ స్పెషల్‌గా ఉందే! ఈ సినిమాలతో కచ్చితంగా పాన్ ఇండియా కాదు పాన్ వరల్డ్ వైడ్‌గా బాక్సాఫీస్ షేక్ చేస్తారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. రాబోతున్న క్రేజీ కాంబినేషన్స్ వాటి మేనియా ఏంటన్నది ఒకసారి చూద్దాం. హాలీవుడ్‌కి ధీటుగా.. పాన్ ఇండియాగా వస్తున్న రామాయణ్ సినిమా.. ఈమధ్యనే టీజర్‌తో సర్ ప్రైజ్ చేసింది. విజువల్స్ పరంగా హాలీవుడ్‌కి ధీటుగా ఈ సినిమా ఉండబోతుందని శాంపిల్ చూస్తేనే అర్థమవుతుంది. నితీష్ తివారి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా సినీ ప్రియుల మనసులు గెలిచేలా ఉంది. ఇక నెక్స్ట్ రాజమౌళి మూవీ SSMB 29. ఈ సినిమాపై ఉన్న అంచనాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆల్రెడీ హాలీవుడ్ మేకర్స్ దృష్టిలో పడ్డ రాజమౌళి ఈ సినిమాను వేరే లెవెల్ లో ప్లాన్ చేస్తున్నాడు. మహేష్, రాజమౌళి కలిసి మొదటిసారి చేస్తున్న ఈ సినిమా సెన్సేషన్ అనిపించుకోవాలని చూస్తుంది. ఈ మూవీతో జక్కన్న వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ షేక్ చేయాలని చూస్తున్నాడు. పుష్పతో అదరగొట్టిన అల్లు అర్జున్ నెక్స్ట్ అట్లీతో ఒక అదిరిపోయే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా నిజంగానే హాలీవుడ్ సూపర్ హీరో మూవీస్ లో ఒకటిగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారట. అట్లీ మాత్రం ఈ సినిమా సినీ లవర్స్ కి మర్చిపోలేని విజువల్ ట్రీట్ ఇవ్వాలని ఫిక్స్ అయ్యాడు. ఎన్టీఆర్ తో త్రివిక్రం మైథాలజీ ఇక నెక్స్ట్ ఎన్టీఆర్ తో త్రివిక్రం చేస్తున్న మైథాలజీ సినిమా కూడా టాప్ రేంజ్ లో ఉండబోతుంది. ఈ సినిమా విషయంలో త్రివిక్రం ప్లానింగ్ వేరే లెవెల్ లో ఉందట. తన కెరీర్ లో గురూజీ తొలిసారి ఒక భారీ సినిమా చేయబోతున్నారు. ఈ సినిమా కాన్సెప్ట్ మిగతా అంతా కూడా ఎవరి ఊహలకు అందవని అంటున్నారు. సందీప్ వంగ యానిమల్ తర్వాత చేస్తున్న సినిమా స్పిరిట్. ప్రభాస్ లాంటి మాస్ కటౌట్ కి అదే రేంజ్ ఫోర్స్ ఉన్న డైరెక్టర్ దొరికితే ఎలా ఉంటుందో స్పిరిట్‌తో తెలుస్తుంది. ఈ సినిమాలో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తాడు. ఈ సినిమా గురించి కూడా వరల్డ్ వైడ్ ప్రభాస్ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. వీటితో పాటు బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ తో ఒక సూపర్ హీరో సినిమా అనుకుంటున్నారు. ఈ సినిమా కూడా హాలీవుడ్ రేంజ్ కి తగినట్టే ఉంటుందట. తప్పకుండా సినిమా విజువల్ గ్రాండియర్ గా ఆడియన్స్ కి ఒక నెవర్ బిఫోర్ ట్రీట్ ఇస్తుందని అంటున్నారు. సౌత్, నార్త్ అనే తేడా లేకుండా భారతీయ సినిమా వరల్డ్ సినీ లవర్స్ ని ఎట్రాక్ట్ చేసేందుకు వస్తున్నారు. ఈ సినిమాలతో పాటు మరికొన్ని సినిమాలు కూడా ఇంటర్నేషనల్ లెవెల్ లో తమ సత్తా చాటబోతున్నాయి.

## ‘యముడు’ పెద్ద విజయాన్ని సాధించాలి -బెక్కెం వేణుగోపాల్

మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్‌గా ‘యముడు’ అనే చిత్రాన్ని జగన్నాథ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు ‘ధర్మో రక్షతి రక్షితః’ అనేది ఉప శీర్షిక. ఈ చిత్రంలో శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటించారు. ఇది వరకే ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్



అన్నీ కూడా సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. తాజాగా యముడు ఆడియోలాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి పాటను ప్రియాంక, మల్లిక లాంచ్ చేశారు. రెండో పాటను బెక్కెం వేణుగోపాల్ రిలీజ్ చేశారు. మూడో పాటను కే మ్యూజిక్ సీఈవో ప్రియాంక, యముడు నాలుగో పాటను మల్లిక రిలీజ్ చేశారు. అనంతరం.. బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ .. ‘ప్రతీ ఏడాది వందల చిత్రాలు వస్తుంటాయి. అందులో కొంత మందికి మాత్రమే సక్సెస్ వస్తుంది. చిన్న చిత్రాలు ఈ మధ్య వండర్లు క్రియేట్ చేస్తున్నాయి. చిన్న ప్రయత్నాలే పెద్ద విజయాల్ని సాధిస్తున్నాయి. అలా ఈ ‘యముడు’ చిత్రం పెద్ద విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది. జగదీష్ ఎన్నో కష్టాల్ని ఎదుర్కొని హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా మారి ‘యముడు’ సినిమాను తీశారు. మొదటి చిత్రాన్నే ఇంత ప్రయోగాత్మకంగా తీయడం గొప్ప విషయం. భవానీ ఇచ్చిన సంగీతం బాగుంది. ఈ మూవీతో చాలా మంది కొత్త ఆర్టిస్టులు, టెక్నీషియన్లు పరిచయం కాబోతోన్నారు. శ్రావణి శెట్టికి సరైన బ్రేక్ రావాలని కోరుకుంటున్నాను. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.

## ‘కాంత’ గ్రిప్పింగ్ టీజర్ రిలీజ్

దుల్కర్ సల్మాన్ మోస్ట్ అవైటెడ్ పీరియాడికల్ మూవీ కాంత ఆసక్తికరమైన ఫస్ట్ లుక్ పోస్టర్లతో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసింది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ తమిళ-తెలుగు ద్విభాషా చిత్రంలో ప్రముఖ నటుడు సముద్రఖని కీలక పాత్ర పోషిస్తుండగా, దుల్కర్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. దుల్కర్ సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకుని, నిర్మాతలు ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు, ఈ టీజర్ ప్రాజెక్ట్ పై అంచనాలను మరింత పెంచింది

వెర్సటైల్ యాక్టర్ చంద్రన్, వెటరన్ రైటర్-డైరెక్టర్ అయ్య కెరీర్ ఆరంభంలో ఇద్దరి మధ్య ఉన్న ఆత్మీయత, క్రమంగా పేరు, ప్రఖ్యాతి వచ్చేకొద్దీ చీలిపోయింది. అయ్య తన మొదటి హర్రర్ చిత్రం శాంతను శక్తివంతమైన కథానాయిక చుట్టూ రూపొందిస్తారు. స్టార్ అయిన చంద్రన్ క్రమంగా ఆ ప్రాజెక్ట్‌ను తన చేతుల్లోకి తీసుకుంటాడు. అతను తన ఇమేజ్‌కు అనుగుణంగా స్క్రిప్ట్‌ను మార్చి.. అలాగే టైటిల్‌ను కూడా కాంతగా మార్చేస్తాడు.

1950ల మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ థ్రిల్లర్ ఎమోషనల్ ఇంటెన్సిటీతో కట్టిపడేసింది. సెట్స్, కాస్ట్యూమ్స్ అన్నీ అప్పటి కాలంను గుర్తు తెస్తాయి. డైరెక్టర్ సెల్వమణి సెల్వరాజ్ కథను అద్భుతంగా డిజైన్ చేశాడు. దుల్కర్ సల్మాన్ తన కమాండింగ్ స్క్రీన్ ప్రజెన్స్ తో ఆకట్టుకున్నారు. సముద్రఖని ఒక వెటరన్ ఫిల్మ్ మేకర్ గా ఒదిగిపోయారు. భాగ్యశ్రీ బోర్సే తనదైన ముద్ర వేసింది. డాని సాంచెజ్ లోపెజ్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, 1950ల వాతావరణాన్ని అందంగా రిక్రియేట్ చేస్తే.. తా. రామలింగం ఆర్ట్ డైరెక్షన్ విజువల్ గ్రాండియర్‌ని మరింత పెంచింది. ఝాను చంథర్ సంగీతం ఇంటెన్సిటీని ఎలివేట్ చేసింది. తమిళ్ ప్రభ అదనపు స్క్రీన్‌ప్లే అందించారు. లెవెలిన్ ఆంథోనీ గోన్సాల్వ్స్ ఎడిటింగ్ ఎంగేజింగ్‌గా వుంది. టీజర్ హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 12న థియేటర్లలోకి రాబోతున్న కాంతపై అంచనాలను పెంచింది.



## కిల్లర్ లుక్స్‌లో దేవయాని

లేటెస్ట్ గా సోషల్ మీడియాలో యంగ్ యాక్ట్రెస్ దేవియాని శర్మ పోస్ట్ చేసిన ఫోటోషూట్ పిక్స్ నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. బాత్‌టబ్‌లో హై లెవెల్ లో గ్లామర్ ను హైలెట్ చేస్తూ ఇచ్చిన ఫోజులు అభిమానుల మతి పోగొడుతున్నాయి. సిల్వర్ శైనీ డ్రెస్‌లో మెరిసిపోతూ కెమెరా ముందు ఇచ్చిన లుక్స్ నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్నాయి. ‘సాఫ్ట్ కర్వ్స్, షార్ప్ మైండ్.. బుల్‌షిట్‌కి టాలరెన్స్ లేదు’ అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్‌కి యువత రిప్లైలు మీద రిప్లైలు ఇస్తున్నారు. ఈ ఫోటోషూట్‌లో దేవియాని శర్మ ధరించిన మినీ డ్రెస్సు, ఆమె మేకప్, హెయిర్ స్టైల్ అన్నీ కలిపి లుక్‌ను అసాధారణంగా మార్చేశాయి. టబ్‌లో కూర్చొని ఇచ్చిన ప్రొఫైల్ షాట్లు, క్లోజప్ పిక్స్ లో ఆమె ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే ఆమె స్టైల్ అనుభవాన్ని ఫీలవుతుంది. సింపుల్ డ్రెస్‌లోనే గ్లామర్ ను హై లైట్ చేసి ట్రెండింగ్ అవ్వడం ద్వారా దేవియాని తన ఫ్యాషన్ సెన్స్‌ను మరోసారి ప్రూవ్ చేసింది. బ్యాక్‌టుబ్యాక్ ఫోటోషూట్‌లతో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే దివ్యాని, ఇటీవలి కాలంలో సౌత్ ఇండియన్ వెబ్ సిరీస్‌లలో, తక్కువ బడ్జెట్ సినిమాల్లో కనిపించింది. రొమాంటిక్ అనే సినిమాతో పాటు షైతాన్, సేవ్ ది టైగర్స్ వంటి వెబ్ సీరీస్ లు చేసింది. అయితే ఇప్పటి వరకు ఆమెకు మంచి కమర్షియల్ బ్రేక్ రావడం లేదు. కానీ తన గ్లామర్ ప్రెజెన్స్, సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ చూస్తే.. త్వరలో టాలీవుడ్‌లో ఒక బిగ్ ఛాన్స్ రావడం ఖాయమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దేవియాని కెరీర్‌ను చూస్తే, మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఈ భామకు ఫిట్‌నెస్, స్టైలింగ్, ఫోటో ఏంగిల్స్‌లో మంచి అవగాహన ఉంది. అలానే ఆమె గ్లామర్‌కు తగ్గట్టే బోల్డ్ క్యాప్షన్లు పెట్టడం ద్వారా సోషల్ మీడియాలో తానేంటో చూపిస్తోంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044